

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – గురువారం – 15-5-1986 – సంపుటం: 73 – సంచిక: 42 – పుటలు: 8 – వెల: 70 పైసలు – ★ HYDERABAD EDITION

5 గురు కొత్త మంత్రులు; ఇద్దరు సీనియర్ల శాఖలు కుదింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అయిదుగురు సహాయ మంత్రులను తన మంత్రివర్గంలోకి చేర్చుకోవడంతో మంత్రుల సంఖ్య 29 పెరిగింది.

గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి బుధవారం రాజ్‌భవన్‌లో శ్రీమతి ప్రత్తిపాటి మణెమ్మ, సర్వశ్రీ హెచ్. బి. నర్సిగౌడ్, ఎం. నరసింహులు, ముక్కు కాశిరెడ్డి తుమ్మల నాగేశ్వరరావులచే సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శ్రీ రావణ్‌కుమార్ మంత్రులుగా ప్రమాణం చేయవలసిన వారి పేర్లను పిలిచారు. గవర్నర్ శ్రీమతి జోషి ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారపాఠాన్ని చదవగా, అయిదుగురు సహాయ మంత్రులు తెలుగులో దైవసాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం చేసిన అనంతరం కొత్త మంత్రులు గవర్నర్‌కు, అమె ప్రక్కన ఆసీనులైన ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు వందనాలు చేశారు. మంత్రులు శ్రీ నరసింహులు, శ్రీ నాగేశ్వరరావు ముఖ్యమంత్రికి పాదాభివందనం చేశారు.

ప్రమాణస్వీకారోత్సవానికి హైదరాబాదు నగర మేయర్ శ్రీ ప్రకాశ్‌రావు, మంత్రులు, శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. జాగారెడ్డి, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, అనేకమంది అధికారులు, అనధికారులు, హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ఇంతకు కొత్తగా విధుల్లోకి వచ్చిన అయిదుగురు సహాయ మంత్రుల్లో ముగ్గురికి ప్రధానమైనశాఖలు కేటాయించారు. మంత్రి వర్గం నుండి ఉద్వాసన పొందగలరన్న వారినుంచి కొన్నిశాఖలు తీసివేసి కొత్తవారికి కేటాయించడం విశేషంగా పరిగణించవచ్చునన్నది.

శ్రీమతి ప్రత్తిపాటి మణెమ్మకు స్త్రీ, శిశు సంక్షేమం, టూరిజం స్టుయింగ్ క్లబ్‌లశాఖను కేటాయించారు. ఇందులోని మొదటి మూడుశాఖలు ఇంతకు ముందు శ్రీమతి ప్రతిభారతి వద్ద వుండేవి.

శ్రీ ఎన్.బి.నర్సిగౌడ్‌కు న్యాయశాఖ కోర్టులు రిజిస్ట్రేషన్ చట్టం గనులు భూగర్భ పరిశోధకశాఖలు కేటాయించారు.

వీటిలో న్యాయశాఖ, కోర్టులు ఇదివరకు శ్రీ రాజేశం గౌడ్ వద్ద వుండేవి. కాగా గనులు, భూగర్భ శాస్త్రశాఖలు శ్రీ డి. సత్యనారాయణ వద్ద వుండేవి.

శ్రీ ముత్తకపల్లి నరసింహులుకు విద్యుచ్ఛక్తి శాఖ కేటాయించబడింది. ఇంతవరకు ఆర్థిక మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ వద్దనే విద్యుచ్ఛక్తి శాఖ కూడా వుండేది.

శ్రీ ఎం. కాశిరెడ్డికి చేనేత, జౌళి పరిశ్రమ, పట్టు పరిశ్రమలశాఖలు కేటాయించారు. ఈ శాఖలన్నీ ఇంతకుముందు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిర్వహించేవారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకు చిన్న నీటి పనులు, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు, డ్రయినేజీ బోర్డు కేటాయించారు.

ఇంతకు ముందు సహాయ మంత్రిగా గనుల శాఖను నిర్వహించిన శ్రీ డి. సత్యనారాయణకు రవాణాశాఖ కేటాయించబడింది. ఈ మార్పునకు రాజకీయ వర్గాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. మంత్రి శ్రీ జానారెడ్డి నుంచి రవాణా శాఖను తొలగించడం విశేషంగా చెప్పుకుంటున్నారు. శ్రీ జానారెడ్డికి ఇక రోడ్లు భవనాల శాఖ మిగిలాయి. కొంతకాలంగా రెండు పరీక్షలకు ఒకేసారి హాజరైనారని ఆరోపణలకు గురిఅయిన శ్రీ పి. రాజేశం గౌడ్‌కు న్యాయశాఖ తొలగించారు. ఆయనకు గృహనిర్మాణం, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్‌తో సహా బలహీనవర్గాల గృహ నిర్మాణం శాఖలను

(6వ పేజీ చూడుడు)

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీమతి మణిమ్మ నర్సిగౌడ్, నరసింహులు, కాశిరెడ్డి నాగేశ్వరరావు.

అఫ్గన్-రష్యా ఒప్పందం

మాస్కో, మే 14

దళల వారీగా అఫ్గనిస్తాన్ మండిరవ్యన్ సైన్యాలను ఉపసంహరించడానికి రష్యా అఫ్గనిస్తాన్‌ల మధ్య ఒప్పందం జరిగింది. జెనీవాలో అఫ్గనిస్తాన్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రులు జరుపుతున్న చర్చలలో రాజకీయ పరిష్కారం కుదిరినవెంటనే సేనల ఉపసంహరణ పారంభమౌతుంది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శికి శ్రీ అనటోలీ డోబ్రినిన్ ఇక్కడ ఆఫ్రికా, ఆసియా ప్రజల సంఘీభావ సంస్థ సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

కాబూల్ పాలకుల కోర్కెపై అఫ్గనిస్తాన్‌లో ఉంచబడిన తమ సైన్యాలు త్వరలో తిరిగి స్వదేశం చేరుకోవడం తమకు సంతోషం కలిగిస్తుందని శ్రీ డొబ్రినిన్ ప్రకటించారు.

జెనీవాలో సమితి ప్రధాన కార్యదర్శి ప్రతినిధిద్వారా జరిగుతున్న అఫ్గన్-పాకిస్తాన్ చర్చలు వలసపడం కొనసాగిన్నట్లు కోడుకుంటున్నారని ఆయన తెల్పాడు.

చర్చలు ఇప్పుడు క్లిష్టమైన దశకు చేరుకున్నాయని, అఫ్గనిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో బైటివారి సాయుధజోక్యానికి కాని ఇతరమైనజోక్యానికి కాని, స్వస్తి పలికే రాజకీ పరిష్కారాన్ని దాని రక్షణకు కోడుకుంటున్నారని ఆయన చెప్పాడు.

న్యూఢిల్లీ, మే 14

రెండవ ప్రెస్ కమిషన్ చేసిన 278 సిఫారసులలో 91 సిఫారసులను ప్రభుత్వం పూర్తిగా కాని పాక్షికంగా కాని సూత్రప్రాయంగా కాని ఆమోదించినట్లు రాజ్యసభలో సమాచార, ప్రసారశాఖల సహాయమంత్రి శ్రీ వి. ఎన్. గాడ్గిల్ ప్రకటించారు.

మహేశ్వరం వద్ద రోడ్డు ప్రమాదం : ఇద్దరి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14 :

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో యిద్దరు యువకులు దుర్మరణం పాలు కాగా మరో వ్యక్తి తీవ్రమయిన గాయాలకు లోనయ్యాడు. ఇవాళ ఉదయం ఈదుర్ఘటన జరిగింది.

గూడూరు గ్రామానికి చెందిన మురళి, రామిరెడ్డి ప్రభాకరరెడ్డి అనే ముగ్గురు యువకులు మోటారు సైకిల్‌పై హైదరాబాదుకు వచ్చే సమయాన వెనుకనుంచి వచ్చిన మోటారువ్యాన్ గ్రుద్దినందని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గణేష్‌రావు తెలిపారు.

ఈ ముగ్గురు యువకులు నిర్లక్ష్యంగా మోటారు సైకిల్‌ను నడపటంవల్ల ఆ ఇరువురు రోడ్డులో ఈ ప్రమాదం జరిగిందనీ, ప్రభాకరరెడ్డి అక్కడి కక్కడే చనిపోగా రామిరెడ్డి తీవ్రంగా గాయపడినాడని ఆయన తెలిపారు.

ఈ ప్రమాదం జరగటానికి కారణమైన వ్యాన్‌ను ధ్వంసం చేయటానికి పరిసర గ్రామాల ప్రజలు ప్రయత్నించగా కాపు దానిని అడ్డగించామని శ్రీ రావు చెప్పారు.

తిరుగుబాటుదార్లకు కరుణాకరన్ హెచ్చరిక

త్రివేంద్రం, మే 14

కేరళ మంత్రివర్గంలో మంత్రుల శాఖలను తిరిగి కేటాయించడానికి తనకు కల అధికారాన్ని వ్యక్తిపరచడానికి ప్రయత్నించే కాంగ్రెస్ (ఐ) వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణాకరన్ హెచ్చరించారు.

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై ఎటువంటి చర్య తీసుకునేదీ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ అప్పుడే చేతలో చూపించారని శ్రీ కరుణాకరన్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

హోంమంత్రి శ్రీ వయలార్ రవి తనకు హోంశాఖ తొలగిస్తే మంత్రివర్గం నుండి రాజీనామా చేయాలను కుంటున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యాన ముఖ్యమంత్రి ఇటువంటి హెచ్చరిక చేశారు.

రేపులాను గుడు వాయూరు నుండి తిరిగి రాగానే శాఖల పునః వంపిణీని జరాడు చేయగలమని ఆశిస్తున్నట్లు శ్రీ కరుణాకరన్ చెప్పాడు.

అయితే తాను ఎప్పుడు వాటిని ప్రకటించేది ఆయన చెప్పలేదు.

శాఖల పునః వంపిణీ విషయమై తనను తర్కలోకి లాగరం తనకు ఇష్టం లేదని శ్రీ రవి చెప్పినప్పటికీ కాంగ్రెస్ (ఐ) లోని పూర్వపు అంతోని వర్గం శాఖను శ్రీ రవినుండి తప్పించే ప్రతిపాదన తనకు సత్య లేదని స్పష్టం చేసింది.

ఈ వర్గానికి చెందిన కొందరు ఎం.ఎల్.ఏ.లు బుధవారం ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమై శాఖా పరిణామాలను చర్చించారు. ఈ పరిణామాలు తమకు బాధకలిగిస్తున్నాయని కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గానికి తెలియజేయడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని ఢిల్లీకి పంపాలనుకుంటున్నారు.

అయితే పార్టీలో తనకు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం ఏదీలేదని ముఖ్యమంత్రి దాటిస్తున్నాడు. రవి సమస్య కాంగ్రెస్ (ఐ) అంతరంగిక వ్యవహారమని. ఇంతవరకు పార్టీ నభ్యులెవరూ తనకు ఎటువంటి సమస్యా చేయలేదని ఆయన చెప్పాడు.

వ్యవస్థాపదంగా మంత్రివర్గం నుండి రాజీనామా ఇవ్వడం కూడా కొట్టి వరిస్థితులలో క్రమశిక్షణారాహిత్యంగా పరిగణింపబడగలదని ముఖ్యమంత్రి చెప్పాడు. అయితే కాంగ్రెస్‌వారు పార్టీ అధిష్టాన వర్గానికి విన్నవించుకోవడంలో తప్పేమీ లేదన్నారు.

ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి మంగళవారం అలయెన్స్ పార్టీలు నిర్ణయించినట్లుగా శాఖలను తిరిగి కేటాయించే పనిని ప్రారంభించారు.

లుసాకా లో ప్రధానికి మనస్వాగతం

లుసాకా, మే 14 :

భారత ప్రధాని రాజీవ్‌గాంధీ ఇక్కడ విమానాశ్రయంలో ఉదయం దిగగానే ఆయనకు ఎర్రతివాసీస్వాగతంలభించింది. వాతావరణం వల్లగా ఉంది ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెంటిగ్రేడ్ వందలకొద్దీ జాంబియనులు కొద్దిమంది భారతీయులు విమానాశ్రయానికి వచ్చారు. భారతీయులు త్రివర్ణపతాకం ఊపుతూ స్వాగతం చెప్పారు.

ఈ రోజు తెల్లవారు జామున ఢిల్లీ నుండి బయలుదేరిన రాజీవ్ దంపతులు ఇక్కడికిరావడానికి 9.30 గంటలు పట్టింది.

అధికార మర్యాదలను పక్కకునెట్టి జాంబియా ప్రెసిడెంట్, వృద్ధ రాజకీయ నాయకుడు డా. కెన్నెత్ కౌండా విమానం నుండి దిగిన శ్రీ రాజీవ్‌ను గుచ్చి కౌగిలించుకున్నాడు. కౌండా సతి శ్రీమతి బెట్టీ, యు.ఎన్.ఐ.పి పార్టీ సెక్రటరీ జనరల్ డా. గ్రిజలూ, ప్రధాని కెన్నీ ముసొకోట్టమె, ఆయన భార్య స్వాగతం ఇవ్వడానికి వచ్చిన ప్రముఖులలో వున్నారు.

పుష్పగుచ్ఛాలప్రదానంతరం శ్రీ కౌండా తన మంత్రివర్గ సభ్యులను పరిచయం చేశాడు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సైనిక గౌరవాలివందనం స్వీకరించినప్పుడు 19 పిరంగులు పేల్చారు.

సరిహద్దుజిల్లాలలో భద్రతాచర్యలు: బర్నాలా

చండీఘర్, మే 14

పంజాబ్‌లోని సరిహద్దు జిల్లాలైన అమృత్‌సర్, గుర్దాస్‌పూర్‌లలో తీవ్రవాదుల కార్యకలాపాలు పెచ్చుమీరుతుంటం భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా విలేఖరులకు తెలిపాడు.

సాయంత్రమైన అయిదుగురు వ్యక్తుల బృందాలు గస్తీ తిరుగుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులు పరిరక్షించే పరిస్థితి కన్పిస్తున్నదని ఆయన అన్నాడు. ఆయుధాల లైసెన్సులు లేని మాజీ సైనికులకు లైసెన్సులు యివ్వనున్నామని ఆయన చెప్పాడు. బ్లాక్‌స్థాయినుండి యీ పథకం అమలుచేయాలని అమృతసర్, గుర్దాస్‌పూర్ జిల్లాల డివ్యూటీ కమిషనర్లను ఆదేశించినట్లు శ్రీ బర్నాలా తెలిపాడు.

రాష్ట్ర పోలీసుల నైతికబలం హెచ్చిందని, "నిజమైన ఏదుదారులలో తీవ్రవాదులు మరణించారని ఆయన అన్నాడు. ఏప్రిల్, మే నెలలలో తీవ్రవాదులను. నేరస్థులను బంధించడంలో భద్రతాదళాలు ఘనవిజయం సాధించాయని ఆయన ప్రకటించాడు. 120 మంది తీవ్రవాదులు అరెస్టు కాగా, 9 మంది బిజెపి ఎన్.కౌంటర్లలో మరణించారని ఆయన అన్నాడు. ఇదే కాలంలో జలంధర్ వ్యాయస్థాన ఆవరణలో ఆదుగురితో సహా 18 మంది పోలీసులు తీవ్రవాదుల చేతిలో హతులైనారని శ్రీ బర్నాలా చెప్పాడు.

అమృత్‌సర్ జిల్లానుండి హర్యానాలోని కర్నాల్‌కు వలసపోయిన 15 కుటుంబాలకు పూర్తి రక్షణకల్పిస్తామని తెలుపుతూ వాటి త్వరలో తిరిగి రాగలరనే ఆశాభావాన్ని శ్రీ బర్నాలా వ్యక్తం చేశాడు.

ఈ 15 కుటుంబాలలోని రెండు కుటుంబాలలో ఒకరు చొప్పున తీవ్రవాదులకు బలయ్యారని ఆయన చెప్పాడు. ఈ కుటుంబాలు వజీరాబాద్ గ్రామానికి చెందినవి. వారు కోరితే వారికి ఆయుధ లైసెన్సులు యివ్వగలమని శ్రీ బర్నాలా హామీ యిచ్చాడు.

వారిని వియోజక వర్గానికి చెందిన మంత్రి శ్రీ తారాసింగ్ ల్యాల్ పురి అమృత్‌సర్ డి.సి, శ్రీ రమేష్ ఇందర్ సింగు తదితరులను వారివద్దకు పంపామని వారిలో కొన్ని కుటుంబాలు తిరిగి రావటానికి యిష్టపడుతున్నట్లు ఆ బృందం తెలిపిందని శ్రీ బర్నాలా అన్నాడు. వజీరాబాద్ గ్రామ జనాభా 7 వేలు, వారిలో అధికులు హిందువులు.

పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ రెబిరో ఆ గ్రామాన్ని సందర్శించారని భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్ట పరిచారని శ్రీ బర్నాలా తెలిపాడు. ఈ కుటుంబాల వలస గూర్చి అమృత్‌సర్ డి.సి: తనకు తెలుపు లేదని ఆయన అంగీకరించాడు.

వజీరాబాద్. తదితర ప్రాంతాలలో బెదిరింపు పోస్టర్లను గూర్చి వర్ణించగా వాటిని అతికించినవారు తయారు చేసిన వారిని కనుగొనటం కష్టం కనుక ఏ చర్య తీసుకోవటానికి సాధ్యంకాదు" అని శ్రీ బర్నాలా అన్నాడు.

ఇదిలా ఉండగా భారత్‌లోనికి అక్రమంగా ప్రవేశించటానికి ప్రయత్నించిన అటుగురిలో నలుగురు వ్యక్తులను అమృతసర్ రంగలో సరిహద్దు భద్రతాదళాలు కాల్చి చంపాయి. ఇద్దరు తప్పించుకు పోయారు. జేమ్‌కరన్ వద్ద పోలీసులు కాల్పులనుండి ముగ్గురు తీవ్రవాదులు తప్పించుకు పోయారు. ఆ ప్రాంతం నుండి రు. 6 లక్షల భారత కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు ప్రభుత్వం హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14

ప్రభుత్వ పనులకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసే సమయంలో ఇకముందు జాగ్రత్త వహించాలని నీటిపారుదల విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను ప్రభుత్వం హెచ్చరించింది.

అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ పై విషయాన్ని తెలిపారు.

ఇది ఇలా ఉండగా ఆక్రమ ఆస్తులు కలిగివున్న, లంచాలను పెచ్చుకొంటున్న ఎస్.బి.పురం పంచాయితీ సమితి (శ్రీకాకుళం జిల్లా) మాజీ ఇంజనీరింగ్ సూపర్వైజర్ సత్తిరాజుకు మూడు ఇంక్రిమెంట్లను ప్రభుత్వం నిలుపుదల చేసిందని కూడా శ్రీ సుశీల్‌కుమార్ తెలిపాడు.

భారత్‌కు జాంబియా బృందం

లుసాకా, మే 14

భారత, జాంబియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేయటానికి జాంబియా ప్రధాని శ్రీ ముసొకోట్టాన్నే అధ్యక్షతన ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం త్వరలో భారతదేశం రానున్నది.

జాంబియా అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కౌండా. భారత ప్రధాని శ్రీ రాజీవ్‌ల మధ్య జరిగిన 90 నిమిషాల సమావేశంలో యీ నిర్ణయం తీసుకున్నారు. జాంబియా ప్రధానితోపాటు ఆ దేశానికి చెందిన అర్థిక, వాణిజ్య, వ్యవసాయ మంత్రులు వస్తారు.

శ్రీ కౌండా, శ్రీ రాజీవ్ ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలను చర్చించారు.

అణ్వస్త్రపరీక్షలపై రష్యామారిటోరియం పొడిగింపు

మాస్కో, మే 14

రష్యా అణ్వస్త్ర పరీక్షలపై ఏకపక్షంగా విధించుకున్న మారిటోరియంను ఆగస్టు 6వ తేదీ వరకూ పొడిగించినట్లు రష్యా నాయకుడు శ్రీ గోర్బచేవ్ ప్రకటించాడు.

కిర్లోస్కర్‌లు నిర్దోషులే

పూనా, మే 14

విదేశీ ద్రవ్య నిబంధనల చట్టాన్ని (ఫెరా) ఉల్లంఘించారని కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్ లిమిటెడ్‌పై దాఖలు చేసిన కేసులో నిందితులు నిర్దోషులని చీఫ్‌జ్యూడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ డి. ఎస్. జగ్వత్ తీర్పు చెప్పారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, మే 14

రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడటంతో పార్లమెంట్ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. లోక్‌సభ యీ నెల 8వతేదీనే వాయిదాపడింది.

వాతావరణం

హైదరాబాద్, మే 14

గరిష్టఉష్ణోగ్రత	107.6 డిగ్రీలు
కనిష్టఉష్ణోగ్రత	80.6 డిగ్రీలు
గాలిలో తేమ	15 శాతం
విజయవాడ	105.8 డిగ్రీలు
గుంటూరు	108 డిగ్రీలు

విద్యుత్ చోరీకి జైలుశిక్ష, జరిమానా

న్యూఢిల్లీ మే 14

వన్యప్రాణులు, పరిపరాలు, అడవులు వన్నువు, పారిశ్రామిక ఆర్థికానికి గురైన స్వదేశీ కాటన్‌మిల్సు కంపెనీలోని ఐదు యూనిట్ల స్వాధీనం బిల్లులను రాజ్యసభ ఆమోదించింది.

వాతావరణ కాలుష్య నివారణకు మానవపరిపరాలకు ఆరోగ్యానికి, భద్రతకు ప్రమాదం కలిగించేవారిని శిక్షించటానికి వివిధ రంగాలలో అధికారులను నియమించి, నూత్రాలను రచయితచేసే అధికారాన్ని వాతావరణ పరిరక్షణ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి యిస్తుంది. ఆయా పరిరక్షణ చర్యలను అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వాలకు ముఖ్యపాత్ర వుంటుందని మంత్రి శ్రీ అన్సారీ తెలిపాడు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో సభ్యులు జాతీయ పరిరక్షణవిధానాన్ని రూపొందించాలనీ, జాతీయస్థాయిలో సామాజికఅడవుల పెంపకంకార్యక్రమాన్ని అమలు చేయాలనీ సూచించారు.

స్వదేశీ కాటన్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ (ఎక్విజిషన్ అండ్ ట్రాన్స్ఫర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) బిల్లును కూడా రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లును జవుళి మంత్రి శ్రీ షరీఫ్ ఆలం ఖాన్ ప్రవేశపెట్టాడు. దీని వలన ఆ సంస్థకు చెందిన ఆరు యూనిట్లను స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లభించింది.

కొన్ని వన్య ప్రాణులు, వాటి సంతతులతో వ్యాపారం చేయటాన్ని నిరోధిస్తూ వన్య ప్రాణ (పరిరక్షణ) బిల్లును కూడా సభఆమోదించింది: ఏనుగు దంతాలవ్యాపారాన్ని కూడా పూర్తిగా నిషేధించారు. అయితే దంతాలతో తయారయ్యే వస్తువుల ఉత్పత్తి వాణిజ్యాలకు కొన్ని విధివిధానాలు విధించారు.

విద్యుత్తును దొంగిలించటం, మీటర్లను మార్చడంవంటి నేరాలకు రతినిశిక్షలు ప్రతిపాదిస్తూ 1910 భారత విద్యుత్శక్తి చట్టానికి సవరణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఇందనమంత్రి శ్రీ పాటిల్ తరపున దీనిని విద్యాసహాయ మంత్రి శ్రీమతి సుశీలా రోహట్గి ప్రవేశపెట్టారు.

ఈ సవరణను అనుసరించి విద్యుత్తును దొంగిలించటం శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ మూడేళ్ళవరకు జైలు శిక్ష, 1000 జరిమానా విధించవచ్చు. విద్యుత్సరఫరా నిలిపివేసినప్పుడు అనధికారికంగా మీటరు తనిఖీలు చేస్తే రు. 500 జరిమానా, మూడేళ్ళవరకు కారాగార శిక్షవిధించవచ్చు.

వచ్చేఏడాదినుంచి టీచర్స్ అకాడమీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14

నూతన పాఠ్యప్రణాళికను అర్థం చేసుకునే విషయంలో ఉపాధ్యాయుల కొంత కష్టానికి లోనవుతున్న దృష్ట్యా 87-88 సంవత్సరం నుంచి రాష్ట్రంలో టీచర్స్ అకాడమిని ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు తెలిపాడు.

నేటి ఉదయం స్థానిక జూబ్లీహాల్‌లో శ్రీ కృష్ణమనాయుడు "ఆంధ్రప్రదేశ్ కాలేజ్ సర్వీస్ కమిషన్"ను లాంఛనంగా ప్రారంభిస్తూ పైవిషయాన్ని ప్రకటించాడు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు కొన్ని అనివార్యకారణాలవల్ల హాజరు కాకపోవటంవల్ల విద్యాశాఖమంత్రి దీనిని ప్రారంభించాడు. బోధనా పద్ధతిగూర్చి ఉపాధ్యాయులకు టీచర్స్ అకాడమీలో శిక్షణ ఇస్తారని ఆయన పేర్కొన్నాడు.

"లంచాలు తీసికొని కళాశాలల్లో లెక్చరర్లుగా ఉద్యోగాలిచ్చే దౌర్భాగ్యం కొన్నాళ్ళనుంచి కొనసాగుతూ వచ్చింది. దీనిని అరికట్టి విద్యాశాఖలో ప్రతిభావంతులకే ఉద్యోగాలు కల్పించే ఉద్దేశ్యంతోనే కాలేజీ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేశాం" అని ఆయన అన్నాడు.

ఈకమిషన్‌నుఏర్పాటుచేయవలసిందని శ్రీ పింగళి జానోహాన్‌రెడ్డి కమిటీ 1976లో ప్రభుత్వానికి సిఫారసు చేసిందనీ, అయితే ఎందువల్లనో గత ప్రభుత్వాలు ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయలేదని. ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ ఎంతో సాహసోపేతంగా ఈకమిషన్‌ను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నాడు. ప్రభుత్వానికి సిఫారసు చేసిన వదేళ్ళకుఏర్పాటైన ఈ కమిషన్‌కు నియమ నిబంధనలను వ్యయంగా రూపొందించు కోవలసిందని కమిషన్ చైర్మన్ శ్రీ పి. రామచంద్రన్‌కు ఇతర సభ్యులకు మంత్రి సలహా ఇచ్చారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల నియామకాల గూర్చి ఇకముందు కమిషన్ చూస్తుందనీ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్న రిజర్వేషన్ల నిబంధనలను కూడా కమిషనే చూస్తుందని శ్రీ నాయుడు పేర్కొంటూ ఉద్యోగాలను క్రమబద్ధం చేసేందుకు ఈ కమిషన్ ఉద్యమిస్తుందని తెలిపాడు.

అయితే ఈ కమిషన్ పరిధి నుంచి మైనారిటీ విద్యా సంస్థలను మినహాయించామనీ ప్రతిభావంతులైన వారికి సంస్థాయాజమాన్యమే ఉద్యోగాలు ఇవ్వవచ్చునని మంత్రి తెలిపాడు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కాశీ పాండన్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కమిషన్ చైర్మన్ శ్రీ రామచంద్రన్ స్వాగతం పలుకగా కమిషన్ సభ్యుడు శ్రీ ఆదినారాయణ వందనసమర్పణ చేశారు.

తమిళనాడుకౌన్సిల్ రద్దుతీర్మానంఆమోదం

మద్రాసు, మే 14

తమిళనాడు శాసనమండలి రద్దు చేయాలని కోరే ఒక ప్రభుత్వ తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ బుధవారంనాడు ఆమోదించింది.

అధికార పార్టీ అన్నాడిఎంకె. సి.పి.ఐ.(యం) ఆర్.పి.ఐ. ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు తీర్మానానికి అనుకూలంగా డి.యం.కె. వి.పి.ఐ, జనతా, ఇండియన్ ముస్లీంలీగ్ వ్యతిరేకంగా ఓటు చేశాయి. 62 మంది సభ్యులున్న కాంగ్రెస్(ఐ) పక్షం ఓటింగులో పాల్గొనలేదు. శాసనమండలి రద్దుకు తాము అనుకూలమేనని, అయితే ప్రస్తుతపరిస్థితిలో ఇది పరికాదని కాంగ్రెస్ (ఐ) నాయకులు అన్నాడు. కాంగ్రెస్ (ఐ) గైడుహౌజు వల్ల తీర్మానం ఆమోదానికి కావలసిన మూడింట రెండువంతుల మెజారిటీ లభించింది.

తమిళనాడు శాసన మండలి ఏర్పడి 65 ఏళ్ళయింది. దేశంలో మిగిలిన అన్ని శాసన మండలులకంటే ఇది పాతది.

శాసనమండలి రద్దువిషయంలో ఎలాంటి వైఖరి అనుసరించాలో పార్టీ అధిష్టాన వర్గం నులని వర్తమానం అందనందున గైడుహౌజులోనట్లు కాంగ్రెస్ (ఐ)వర్గాలు తెలిపాయి.

తీర్మానం ప్రతిపాదించిన మంత్రి శ్రీ నెడుంజెళియన్. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన డి. యం. కె. శాసనమండలిలో హెచ్చు ప్రాతినిధ్యం పొందబోతున్నందున అన్నా డి.యం.కె ఈ చర్యకు పూనుకున్నదనే విమర్శను ఖండించాడు. దీనికి ఎక్కువ నష్టపోయేది అన్నా డి.యం.కె.యే నని ఆయన అన్నాడు.

అసలు ఈ ప్రతిపాదన ఏడెనిమిది నెలలుగా ఆలోచనలో వుందని శ్రీ నెడుంజెళియన్ చెప్పాడు.

దేశంలో తమిళనాడుతోసహా కేవలం ఆరు రాష్ట్రాలలోనే శాసనమండలులు వున్నాయని. శాసనమండలి అవసరం లేదని అంటూ పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలుల రద్దు పార్లమెంటుపరిశీలనకు వచ్చినపుడు డి.ఎం.కె. సమర్థించిన విషయం గుర్తు చేశాడు.

తమిళనాడు శాసనమండలిలో డి.ఎం.కె. అధ్యక్షుడు శ్రీ కరుణానిధితోపాటు కొందరు అన్నా డి. ఎం. కె. ప్రముఖులు కూడా వున్నారు.

మావారి ఆలోచన్లు అధునాతనమా, సనాతనమా అన్న సంగతి వదిలేయ్. కానీ యాతనమాత్రం వుంటుంది!

హైదరాబాద్‌జిల్లా కలక్టర్ వారి ప్రొసీడింగ్స్
భూముల సేకరణ

మెమో నం. D/3/6947/85 తేదీ: 7.5.1986

భూసేకరణ చట్టంలోని 6 వ సెక్షన్ క్రిందగల ముసాయిదా డిక్లరేషన్ యొక్క సవరణకు సవరణ.

హైదరాబాద్ జిల్లా కలక్టర్ వారిచే మెమో నం. D3/239/82 తేది 11-11-82 ద్వారా అంగీకరించబడి, హైదరాబాద్ జిల్లా గజిట్ అసాధారణ నం. 40 తేది 23-11-1982 నందలి 1 మరియు 2 వ పేజీలందు ప్రచురించబడిన సవరణకు యీ క్రింది సవరణ జారీచేయడమైనది.

ప్రచురించబడినది	ఈ క్రింది విధంగా చదువుకొనవలెను
1) టి.ఎస్. నం. 1/2/3 వార్డు-155 బ్లాకు "D" రెవెన్యూ సర్వే నం. 2, 3, మరియు 4 (ముషీరాబాద్ గ్రామం)	రెవెన్యూ సర్వేనం 3పార్టు మరియు ముషీరాబాద్ (గ్రామం) యొక్క 4 భాగం.
2) టి.ఎస్. నం. 17/2 వార్డు-155 బ్లాకు "ఎఫ్" రెవెన్యూ సర్వే నం. 2, 3 మరియు 4 (ముషీరాబాదు గ్రామం)	ముషీరాబాద్ (గ్రామం) యొక్క 2 భాగం

(సం) కలెక్టరు,
హైదరాబాద్ జిల్లా

హైదరాబాద్ జిల్లా కలక్టర్ వారి ప్రొసీడింగ్స్
భూముల సేకరణ

మెమో నం. D 3/6947/85

భూసేకరణచట్టం యొక్క సెక్షన్ 4(1)క్రిందగల ముసాయిదా నోటిఫికేషన్‌కు సవరణ

హైదరాబాద్ జిల్లా కలెక్టరుచే మెమో నం. D 3/241/82 తేది 21-1-1982 ద్వారా అంగీకరించబడి, హైదరాబాద్ జిల్లా గజిట్ అసాధారణ నం. 3 తేది. 6-2-1982 లోని పేజి 2 మరియు 3 నందు ప్రచురించబడిన భూసేకరణ చట్టంలోని సెక్షన్ 4(1) క్రింద ముసాయిదా ప్రకటనలోని "అంబర్ టాంక్ నుండి నాగమయ్యకుంట లీక్‌లు II & III వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం" నకు సంబంధించింది.

ప్రచురించబడినది	ఈ క్రింది విధంగా చదువుకోవలెను
1) టి. ఎస్. నం. 7/2/3 వార్డ్ నం. 155 బ్లాకు నం. "D" (ముషీరాబాద్ (గ్రా) యొక్క రెవెన్యూ సర్వే నం. 2. 3 మరియు 4 లో)	రెవెన్యూ సర్వే నం. 3 భాగం మరియుముషీరాబాద్ (గ్రా) యొక్క 4 భాగం
2) టి. ఎస్. నం. 17/2.వార్డు నం. 155 బ్లాకు నం. F (ముషీరాబాద్ (గ్రామం) యొక్క రెవెన్యూ సర్వే నం. 2. 3. మరియు 4 నందు)	ముషీరాబాద్ (గ్రా)యొక్క 2 భాగం

(సం) కలెక్టర్,
హైదరాబాదు జిల్లా

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ చట్టం-సెక్షన్ 6
క్రింద ముసాయిదా డిక్లరేషన్

ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన 0-33 గుంటల విస్తీర్ణంగాని లేదా అంతకు కొంచెం ఎక్కువ తక్కువగాగాని గల భూమి ప్రజోపయోగము నిమిత్తం అవగా ఆర్.ఎస్.టి.పి.పి. ఎన్.టి.పి.పి. రామగుండంనకు ఎం.టి.ఆర్ ట్రాక్‌లైను నిర్మించుటకు అవసరమై వున్నదని భూసేకరణ చట్టంలోని సెక్షన్ 6 క్రింద అంధ్రప్రదేశ్ గవర్నరు ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. మరియు చట్టంలోని 3.7 సెక్షన్‌ల క్రింద చట్టం క్రింద కలెక్టర్ విధులను నిర్వర్తించుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ యూనిట్ ఎన్‌టిపిసి పెద్దపల్లిగార్లిని నియమించినది, భూసేకరణ చట్టంలోని సెక్షన్ 9(1)లో తెలియజేసివున్న నోటీసు ప్రచురించబడిన తేది నుండి 15 రోజుల గడువు మీరిన మీదట సదరు భూములకు స్వాధీన పరచుకోవచ్చునునదికూడా అంధ్రప్రదేశ్ గవర్నరు చట్టంలోని సెక్షన్ 17లో గల సబ్-సెక్షన్ 1 క్రింద తెలియజేస్తున్నాడు. సదరు భూముల జాబితా ప్లాను భూసేకరణ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎన్.టి.పి.సి. కార్యాలయం, పెద్దపల్లి నందు వుంచబడినది. దీనిని ఆఫీసు వేళలలో ఏవ్యక్తయినా తనిఖీచేసుకోవచ్చును.

భూమి వివరణ	పట్టాదారునిపేరు	విస్తీర్ణము	కట్టడాలు	ఈతచెట్లు
మెట్ట లేదామాగాణి సర్వేనం.				కల్లు గీచేవి / కల్లు గీయరి
124	పట్టాదారు	0-33	పెద్దని మధ్య చిన్నవి 793 రకం	605 673
	ఎం. అగయ్య. డి. జగదీశ్వర్ ఎం. అంజయ్య ఎం. రాజేశ్వరి జి. వెంకటయ్య. టి. రామచంద్ర రావు. కావాటి అంజయ్య. టి. వేణుగోపాల్‌రావు. టి. సత్యనారాయణ రావు			
	అనుభవ దార్లు			
	బి. మాధవరెడ్డి. కె. వెంకటరెడ్డి; కె. లక్ష్మయ్య. ఎం. అగయ్య. డి. జగదీశ్వర్. ఎస్. ఎస. రాజగోపాల్. ఎం. రాజేశ్వరి. జి. వెంకటయ్య. టి. రామచంద్రరావు కె. అంజయ్య. టి. వేణుగోపాలరావు టి. సత్యనారాయణ రావు.			

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పెద్దపల్లి — జాయింట్ కలక్టర్ కరీంనగర్ — సెక్రటరీ టు గవర్నమెంట్. ఏ.పి., హైదరాబాద్

కర్నాటక జర్నలిస్టుల సమావేశం

బెంగుళూరు, మే 14: కర్నాటక రాష్ట్ర స్థాయిలో మే 24 నుండి చిక్‌మగళూరులో రెండు రోజుల పాటు జర్నలిస్టుల సమావేశం జరుగుతుంది. సమావేశంలో వార్తాపత్రికలలో సాంకేతిక విషయాలకు సంబంధించిన వరిణామాలు, వార్తా సంస్థల భూమిక, గ్రామీణాభివృద్ధి రిపోర్టింగు తదితర విషయాలపై చర్చలు జరుపుతారు.

600 మందికి పైగా ఈ సమావేశానికి హాజరౌతారు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ పి. ఎ. సంగ్మా సమావేశాన్ని ప్రారంభిస్తారని కర్నాటక వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. కె. సత్య విలేఖరులకు తెల్పారు.

సెప్టెంబరులో బెంగుళూరులో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవాలకు చెందిన జర్నలిస్టులకు ప్రాంతీయ వర్క్‌షాపు ఏర్పాటు చేయబడుతుంది. భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య దీనిని స్పాన్సరు చేస్తుంది.

ఇంఫాల్ వైద్య కళాశాల మూసివేత

ఇంఫాల్, మే 14

ఏప్రిల్ 23వ తేది నుండి వైద్య విద్యార్థులు నిరవధిక సమ్మెను ప్రారంభించడంవల్ల మామూలు పరిస్థితులు నెలకొనేంతవరకు రీజనల్ మెడికల్‌కాలేజిని హాస్టల్స్‌ను మూసివేయాలని అధికారులు ఉత్తరువు చేశారు.

మంచినీటికై యూత్ కాంగ్రెస్ పికెటింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 14

ఇంటసగరాలలో సమృద్ధిగా మంచినీటిని సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హైదరాబాదు నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం పబ్లిక్ గార్డెన్స్ వద్ద పికెటింగ్ జరిపారు.

"మాకు నీరు కావాలి" అంటూ నినాదాలుచేస్తూ పబ్లిక్ గార్డెన్స్ ప్రధాన ద్వారం వద్ద పికెటింగ్ చేసిన 141 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

కాంగ్రెసు కార్యకర్తల పికెటింగ్‌వల్ల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆ రోడ్‌పై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

పికెటింగ్ జరిపిన వారిని పోలీసులు బలవంతంగా ఎత్తుకుపోయి వాహనాలలోకి ఎక్కించారు.

హైదరాబాదునగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు, నగర పాలక సంఘంలో కాంగ్రెస్‌పక్ష నాయకుడు శ్రీ ఎస్.గోపాలరావు, కార్పొరేటర్లు సర్వశ్రీ ఎస్.ఆర్.మల్లేష్, నితిన్‌రెడ్డి, వద్యాలయ గేట్లను బంద్ చేశారు.

రావు, ఈశ్వరయ్య, ముకేశ్, గోపాల్, కె.సి. కె. రామారావు, అమరనాథ్ యాదయ్య శివసింగ్, కృష్ణ పి. మోహన్‌లతో పాటు పలువురు యువజన కాంగ్రెసు కార్యకర్తలు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

పికెటింగ్ చేసిన వారు "ఎన్.టి.ఆర్. డౌన్-డౌన్" "పోలీసు దాడి బంద్ కరో" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పికెటింగ్ జరిగినంతసేపు సచివాలయ గేట్లను బంద్ చేశారు.

సామూహిక అక్షరాస్య కార్యక్రమం ప్రారంభం

కరీంనగర్, మే 14: జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. కె. పరమహంస కొండన్నపల్లి గ్రామంలో సామూహిక అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొండన్నపల్లి, వేలకొండపల్లి గ్రామాలలోని 14-45 ఏళ్ళ వయసులోవున్న 300 మంది స్త్రీ పురుషులకు చదువు నేర్పడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ గ్రామాలలోని విద్యావంతులయిన యువకులే వీరికి మూడు నెలలుగా చదువునేర్పుతారు. అతికక్కువ కాలంలో చదువు చెప్పడం ఈ కార్యక్రమం లక్ష్యం.

గ్రామస్థుల విజ్ఞప్తిమేరకు పాడిపశువులను పరపరాచేసే పాలపేకరణ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తానని కలెక్టరు చెప్పారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సాయిరెడ్డి, అర్డీవో శ్రీ పి. లక్ష్మీనారాయణ, యువజన సంక్షేమాధికారి వి. రామారావు, వయోజన విద్యాప్రాజెక్టు అధికారి శ్రీ మద్దారావు, యితరులు మాట్లాడారు.

చదువు నేర్చుకొనేవారికి పలకలు, బలపాలు యిచ్చారు. జిల్లా నెహ్రూయువక కేంద్రం, కొండన్నపల్లి నెహ్రూ యువజన సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

క్రీడల కోచింగ్ క్యాంపు

కలెక్టరు శ్రీ పరమహంస కరీంనగర్ పట్టణంలో వేసవి సెలవులలో బాల బాలికలకు ఉద్దేశించిన బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, బాడ్మింటన్, అథ్లెటిక్స్ కోచింగు క్యాంపును ప్రారంభించారు. క్రీడలకు తగిన వసతులను ప్రభుత్వం సమకూడ్చుతుందని సీనియర్ కోచ్ శ్రీ నాయర్ చెప్పారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. సాయిరెడ్డి అధ్యక్షత వహించారు. కరీంనగర్, మంథని శాసన సభ్యులు శ్రీ సి. ఆనందరావు, శ్రీ శ్రీపాదరావులు మాట్లాడారు. అర్డీవో శ్రీ లక్ష్మీనారాయణ స్వాగతంచెప్పగా. నెహ్రూ యువక కేంద్రం యూత్‌వాడు అర్డినేటరు శ్రీ రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్‌కు పాతిక కిలోమీటర్ల దూరంలోని శేషవనట్నంలోని జాతీయ మత్స్య విత్తన కేంద్రానికి 50 ఎకరాల స్థలం యిచ్చామని కలెక్టరు శ్రీ పరమహంస చెప్పారు. జిల్లామత్స్య కృషీవలుల అభివృద్ధి పథకం మత్స్యకారులకు పలు రకాలుగా కోర్చుతుంది. చేపల పెంపకాన్ని పెంచుతోందన్నారు. చేపల పెంపకం, మత్స్యకారుల జీవనోపాధిని పెంపొందించడానికి దిగువ మానేరు జలాశయంలో రు. 60 లక్షల ఖర్చుతో అభివృద్ధి పథకం రూపు దిద్దుకుందన్నారు. మత్స్యకారుల సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా చేపల సేకరణ, వాటిని అధునిక పద్ధతులలో భద్రపరచే ఏర్పాట్లు చేయగలమన్నారు. (కం)

ఎన్జీవోల ధర్నా

వంద్యాల, మే 14

రాయలసీమ సంయుక్త కార్యాచరణ సమితి ఎన్జీవో నాయకుడు శ్రీ లంబోదరం పిలుపుమేరకు ఎన్. ఆర్. బి. పి రెండో సర్కిల్ ఒకటో సర్కిల్ టి. జి. పి. సర్కిల్‌లవద్ద ఈ నెల 12, 13 తేదీలలో మధ్యాహ్న విరామ సమయాల్లో ఉద్యోగులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

వారి డిమాండ్లు యివి:

రాయలసీమకు చెందని ఉద్యోగులు వెంటనే వారి ప్రాంతాలకు వెళ్ళిపోవాలి. నియామకాలను ఆరునూరాల పద్ధతిలో చేర్చాలి. దొంగ సర్టిఫికెట్లతో స్థానిక ఉద్యోగాలలో చేరినవారిని తొలగించాలి. ఎన్. ఆర్. బి. పి. తెలుగుగంగ కార్యాలయాలలో ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీచేయాలి.

మన ఈ డిమాండ్లను అమోదించాలని ఎన్జీవో నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. (కం)

కొత్తమంత్రులు
(1 వ పేజీ తరువాయి)

ఆలేరు నియోజకవర్గం నుండి కానన పరుకు ఎన్నికయ్యారు. 1984లో రాష్ట్ర పెద్యూలకులాల సహకార సంస్థ అధ్యక్షులుగా నియమింపబడ్డారు. గతంలో కొంతకాలం గనుల శాఖామంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం ఈయన తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు.

శ్రీ కాశిరెడ్డి 1952 జూలై 1న జన్మించారు. ఈయన స్టాటిస్టిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందారు. 1981లో కనిగిరి గ్రామ సర్పంచుగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నాటినుండి ఆయన ఆ పార్టీలో ఉండి. 1983,1985 ఎన్నికల్లో కనిగిరి నియోజక వర్గంనుండి శాసనసభకు ఎన్నికయ్యారు.

శ్రీ నాగేశ్వరరావు 1953 నవంబర్ 5వ జన్మించారు. పత్తిపల్లి నియోజకవర్గం నుండి శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన కామర్స్ గ్రాడ్యుయేట్. మొదటినుండి ఆ ప్రాంతంలో శ్రీ రావు కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యతిరేకించారు. మొదటినుండి తెలుగుదేశం పార్టీలో ఉన్న ఈయన 1983శాసనసభ ఎన్నికల్లో కొంచి ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే 1985 ఎన్నికల్లో పత్తిపల్లి నియోజకవర్గం నుండి గెలుపొందారు.

రాష్ట్రప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శిగా ఎన్నికయిన సయ్యద్ హుసేన్.

లా కోర్సులలో ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్

హైదరాబాద్, మే 14

1986-87 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయ కళాశాలలు, అన్ని విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల్లో లా కోర్సులు ఎల్.ఎల్.బి., బి.ఎల్‌లలో ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ ఆరోపణ

ఇస్లామాబాదు, మే 14

జెనీవాలో అఫ్గన్ సమస్యపై జరుగుతున్న చర్చలలో పురోగతిలేనట్టు తెలుస్తుండంతో అఫ్గన్ శరణార్థుల శిబిరాలపై కాల్పులు జరిపించిన ఈ కాల్పులలో 14మంది మరణించారు. 20మందికిపైగా గాయపడ్డారని పాకిస్తాన్ ఆరోపించింది.

"తెలుగు రైతు మహాసభ"

ఏలూరు, మే 13

రైతుల సమస్యలు తక్షణ పరిష్కారం కొరకు "తెలుగురైతు మండలి" రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించిందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు అన్నారు.

శ్రీ నాయుడు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు రైతుల సమస్యలు ప్రస్తావిస్తూ రైతులకు ప్రధాన సమస్యలైన సేద్యపు నీరు, విద్యుత్ లో వోల్టేజ్, డ్రైనేజి, విత్తనాలు, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటుధర వగైరా పరిష్కరించడానికి సంబంధిత ప్రభుత్వ అధికారులతో యీ మండలి ఏర్పాటు జరగాలన్నారు. అప్పుడు రైతుల సమస్యలు త్వరితగతిని పరిష్కరించడానికి వీలౌతుందన్నారు.

శ్రీ బాబు తెలుగు మహిళల సమస్యలు ప్రస్తావిస్తూ రామన్న మండల ఎన్నికలలో స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు శ్రీ పెద్దారెడ్డి అధ్యక్షత వహించారు.

ఎం. ఎల్. ఎ.లు శ్రీయుతులు సాంబశివరావు, రంగారావు, సత్యనారాయణ మాట్లాడారు. రంగారావు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ చంద్రబాబు నాయుడు విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనని మండల అధ్యక్షులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనడానికి జిల్లా కార్యదర్శులకు అదేశించామన్నారు.

రాష్ట్రంలోనూ, పార్టీలోనూ మార్పు తేవడానికి తమ పార్టీ యంత్రాంగం కృషి చేస్తున్నదని తెలిపారు.

శ్రీ నాయుడు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన 14 మాట్రాలకు విన్న ఉదయం నుండే మండలాల వారీగా సమీక్షించారు.

శ్రీ బాబు తొలిసారిగా ఏలూరు వచ్చిన సందర్భంగా పార్టీ కార్యకర్తలు కానసభ్యులు అత్యంతఉత్సాహంతో స్వాగతంపలికారు.

టెన్సింగ్ నార్గే అంత్యక్రియలు

దార్జిలింగ్, మే 14

యీ నెల 9న మరణించిన ఎవరెస్టు విజేత టెన్సింగ్ నార్గే అంత్యక్రియలు బుధవారంనాడు, హిమాలయన్ పర్వతారోహణ సంస్థ ఆవరణలో బౌద్ధ సంప్రదాయంలో జరిపారు.

నార్గే స్వగృహం నుండి మిలిటరీ లాంచనాలతో శవపేటికను రాజభవన్‌కు ఊరేగింపుగా తీసుకొని వచ్చి మధ్యాహ్నం గం॥ 12 వరకు అభిమానుల దర్శనార్థం వుంచారు.

మాజీ ఎస్.జి.పి.సి. అధికారిపై కాల్పులు

అమృత్‌సర్, మే 14

మాజీ ఎస్.జి.పి.సి. అధికారి శ్రీ హరదయాల్‌సింగ్‌పై ముగ్గురు ఉగ్రవాదులు కాల్పులు జరిపి పారిపోయారు. ఈ సంఘటన స్వర్ణదేవాలయం సమీపంలోని హరదయాల్ ఇంటి సమీపంలో జరిగింది.

తుడిదాక్షిలో తుపాకి గాయంతో ఆస్పత్రిలో చేర్చిన హరదయాల్‌సింగ్ పరిస్థితి ప్రమాదకరంగా వుందని ప్రకటించారు.

రేపటి రేడియో కార్యక్రమాలు

మ. 12.45 పా 4.00 యు. పి. కార్యక్రమం సా. 6.30 బుర్రకథ 5.45 లలితసంగీతం 6.56 పిల్లల కార్యక్రమం 7.03 నృత్యనాటిక 7.30 వార్తలు 7.45నాట్యం 8.10చిత్రాలకూర్పు

జాతీయ కార్యక్రమాలు

8.40సమాచార్ 9.00సత్యజిత్‌రాయ్ టి. వి.చిత్రం 9.30 అంగ్లంలో వార్తలు 9.50 క్రికెట్‌పై స్పోర్ట్స్ క్విజ్ 10.20 జాతీయ సంగీత కార్యక్రమం 11.40 ముఖ్యవార్తలు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

న్యావల్‌బేస్, విశాఖపట్నంవద్ద కొన్ని అదనపు ఎలక్ట్రిఫికేషన్ పనులు కల్పించుటకు గాను కొంచెం ఊరేయుటకై తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు గ్యారిసన్ ఇంజనీర్ (న్యావల్‌బేస్) గాంధిగం (పోస్టు) విశాఖపట్నం-530005చే ది 26-5-86 వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 4-30 లక్షలు ధరావత్తు సొమ్ము రూ. 7,500. ఇతర వివరాలకు 21-5-86 తేదీ గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (294)86

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

మైలారంలోని ఫ్యాక్టరీ మరియు ఎస్టేటు ప్రాంతానికి ప్రహారీ గోడ, సెక్యూరిటీ ఫెన్సింగ్ వేయుటకై చీఫ్ ఇంజనీర్ (సి) ఫ్యాక్టరీ, వరేడ్ గ్రౌండ్స్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003వారిచే 15-6-86 నాటికి దరఖాస్తులు కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 72 లక్షలు, ధరావత్తు రు.70,000 ఇతర వివరాలకు 14-5-86 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్లో చూడండి.

davp 683 (267) 86

టెలికాం సివిల్ డివిజన్

సవరణ

1-5-86 తేదిన వార్తాపత్రికలలో ప్రచురించబడిన "గోల్కొండవద్ద ఆర్. ఎల్.యు భవనమును పర్యేమలలో నిర్మించుటకు సంబంధించిపైనకి పెండర్లు జారీచేయు మరియు అందుకొను తేదీలను క్రమంగా 19-5-86 మరియు 21-5-86 నాటికి వాయిదా వేయబడినవి. మిగిలిన యితర వివరాలలో మార్పులు లేవు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
టెలికామ్ సివిల్ డివిజన్,
హైదరాబాద్-500027

కావలెను

హైదరాబాదు - సికిందరాబాదు జంటనగరాలలో ముఖ్యమైన సెంటర్ల వద్ద ఆంధ్రపత్రిక ప్రచురణలు అమ్మకము చేయుటకు సేల్సు బాయిస్ (Sales Boys) కావలెను. ఆసక్తి గలవారు మేనేజరును స్వయముగా సంప్రదించగలరు.

మేనేజరు
ఆంధ్రపత్రిక

సేల్స్ ప్రమోటర్లు కావాలి

ప్రముఖ దినపత్రిక, తదితర ప్రచురణలకు విరివిగా చందాదారులని చేర్పించటానికి ఈ క్రింది జిల్లా కేంద్రాలను కార్యస్థానాలుగా వుంచుకొని జిల్లా అంతటా పనిచేసేందుకు అనుభవము, ఉత్సాహము, విస్తృతంగా పర్యటించేందుకు ఓపిక వున్నవారు సేల్సు ప్రమోటర్లుగా కావాలి.

కర్నూలు, ★ కడప, ★ అనంతపురం, కరీంనగరు, ★ వరంగల్లు, ★ నల్గొండ

అకర్షణీయమైన జీతంతోపాటు ప్రోత్సాహక వేతనం (ఇన్‌సెంటివ్) కూడా వుంటుంది.

అభ్యర్థి తన పూర్తి బయోడేటాను పాస్‌పోర్టు సైజు ఫోటో జతపర్చి బాక్సు నెం. 899 ఆంధ్రపత్రిక హైదరాబాదుకు 10 రోజుల లోగా పంపవచ్చును.

రైళ్ల రాకపోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

		పోక		రాక
మద్రాస్ దార్శినార్ ఎక్స్‌ప్రెస్	పా.	6-30	ఉ.	10-20
ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	రా.	8-35
బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్	పా.	3-00	ఉ.	8-15
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	4-15	ఉ.	8-45
కాకతీయ ఫాస్ట్ పాసింజర్	పా.	5.45	ఉ.	9-45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	పా.	6.00	ఉ.	8-35
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	7-45
విశాఖపట్నం (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	8-40	ఉ.	6-35
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా.	8-45	ఉ.	6-15
కాజీపేట పాసింజర్	ఉ.	7-50	రా.	11-30
రాయచూర్ పాసింజర్	ఉ.	7-00	ఉ.	9-10
పూనె పాసింజర్	పా.	2-15	రా.	11-00
నర్సింగ్‌పల్లి పాసింజర్	రా.	9-30	ఉ.	1100.

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

మద్రాస్ దార్శినార్ ఎక్స్‌ప్రెస్	పా.	7-05	ఉ.	9-35
ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-50	రా.	7-45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	మ.	8-00
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	6-15	రా.	9-20
కొయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్	మ.	12.45	పా.	8-10
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2-30	మ.	1-35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	పా.	4-50	ఉ.	7.50
మినార్ ఎక్స్‌ప్రెస్	పా.	8-45	ఉ.	12-05
కాకతీయ ఫాస్ట్ పాసింజర్	పా.	6-15	ఉ.	9-00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-35	ఉ.	6-50
పరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	8-30	ఉ.	6-25
విశాఖపట్నం (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	9-20	ఉ.	6-40
నర్సింగ్‌పల్లి పాసింజర్	ఉ.	8-30	రా.	6-40
లింగంపల్లి షటిల్	ఉ.	6-20	సా.	5-10
కాజీపేట పాసింజర్	ఉ.	9-20	రా.	9-50
నల్గొండ పాసింజర్	పా.	3-50	ఉ.	11-15

గమనిక:

1. అంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు నాలుగుసార్లు సికిందరాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి వచ్చు ఎక్స్‌ప్రెస్‌లు సికిందరాబాద్‌నకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికిందరాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగుళూరు నుండి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 6.40 గంటలకు చేరి ఉ. 7.15 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగుళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి సోమ, గురువారములలో రా. 11.45 నకు చేరి, రా. 11.55 గం.లకు బయలుదేరును.

3. మద్రాస్ దార్శినార్ ఎక్స్‌ప్రెస్ వారమునకు మూడుసార్లు హైదరాబాద్‌నుండి సోమ, బుధ, శుక్రవారములలో బయలుదేరును. మద్రాస్‌నుండి సోమ, బుధ, శుక్రవారములలో వచ్చును.

సికిందరాబాద్ (మీటర్ గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9.00	ఉ.	6-10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	పా.	4.00	ఉ.	9-50
అజంతా ఎక్స్‌ప్రెస్	పా.	6-40	ఉ.	10-30
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-40	ఉ	7-30
మన్మాడ్ పాసింజర్	ఉ.	5-50	రా.	10-40
నిజామాబాద్ పాసింజర్	మ.	12-40	ఉ.	9-45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	4-35	మ.	1-10
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	10-05	ఉ.	5-35
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	పా.	6-00	ఉ.	10-55

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	4-23	ఉ.	9-25
అజంతా ఎక్స్‌ప్రెస్	పా.	6.00	ఉ.	11-10
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	8-10
ద్రోణాచలం పాసింజర్	ఉ.	6-10	రా.	9-00
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ.	9-15	సా.	6-45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	3-50	మ.	1-55
కర్నూల్‌టౌన్ పాసింజర్	పా.	5-30	మ.	1-10
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	9-25	ఉ.	6-20
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	పా.	6.16	ఉ.	10-32
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-25	ఉ.	5-35

గమనిక:- (1) కాచిగూడ - అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ వారమునకు అయిదు సార్లు ప్రతి సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ నుండి బయలుదేరును. ప్రతి సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ చేరును.

...లో ఆశ్చర్యకరమైన ముందడుగు

బొంబాయి, మే 14

ఆసియా, పసిఫిక్ దేశాలలో భారత్, చైనా దేశాలు ఉత్పాదన శక్తితో, సాంకేతిక సమర్థతతో ఎలక్ట్రానిక్స్ రంగంలో అగ్రగామి దేశాలుగా ఉన్నాయని ఒక సమీక్షలో వ్యక్తమైంది. భారతదేశంలో పెట్టుబడుల వస్తువుకంటె, మూడినడుకుల ఉత్పత్తి వేగంగా సాగుతోందని. 1985లో పారిశ్రామికాభివృద్ధి బాగా జరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో భారతదేశం ఆశ్చర్యకరమైన అభివృద్ధి జరిగిందని సర్వే తెలిపింది.

భారతదేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తి ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు ఉంటుందని అంచనా.

భారత–చైనా దేశాలలో ఇటువంటి అభివృద్ధి జరగటం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయని సర్వే పేర్కొంది

చిట్టగాంగ్ గిరిజనులు త్రిపురకు రాక

అగర్తల, మే 14:

బంగ్లాదేశ్ చిట్టగాంగ్ పర్వతప్రదేశాలనుంది 7వేలమంది శరణార్థులు త్రిపుర దక్షిణ ప్రాంతాలకు వచ్చి తిరిగి వెళ్ళనున్నారు. భారతీయ పరిశీలకులు వచ్చి అన్ని సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఇలోగా బంగ్లాదేశ్ కొన్ని వరతులులను జారీ, మైనారిటీవర్గాలకు పడిలించింది.

ప్రధాని రాజీవ్ గాంధీకి 7గురు గిరిజన నాయకులు మెమోరాండా సమర్పిస్తూ బంగ్లాదేశ్ భద్రతాదళాలు ఎంతో మందిని హతమార్చాయని, అక్కడి మ్యూనింపుసర్ వాసులు గిరిజనులను వారా హింసలు పెడుతున్నారని తెలియజేశారు.

వారివారి ప్రాంతాలలో సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు తాము వెళ్ళాలని మరి భారతీయ పరిశీలకులను బంగ్లాదేశ్ ఒప్పుకోవాలని వారు అన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వారు కొన్ని వరతులను వినిపించారు. అవి కూడా ఒప్పందంలోకి రావాలని అన్నారు.

జంటనగరాల సర్క్యులర్ రైల్వేలైనుకై విజ్ఞప్తి

హైదరాబాద్, మే 14

జంటనగరాలకు సర్క్యులర్ రైల్వేలైను, లేలాపూర్–పటాన్‌చెరువు రైల్వేలైనుల నిర్మాణాన్ని వెంటనే చేపట్టి, బీబీనగర్–నడికుడి రైల్వేలైను నిర్మాణం సత్వరం పూర్తి చేయవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌పై వత్తిడి తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎం. పి. లకు, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ నగర సర్వీస్ ప్రయాణీకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. యోగానంద్ విజ్ఞప్తి చేశారు.

నాసిక్, నాందేడ్‌లలో కర్ఫ్యూ ఎత్తివేత

బొంబాయి, మే 14:

నాసిక్, నాందేడ్‌లలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడటంతో కర్ఫ్యూ ఎత్తివేశారు.

పాన్వెల్‌లో కర్ఫ్యూ నడలింపు తరువాత కొందరు దుండగులు మిల్లు దగ్ధం చేయటానికి ప్రయత్నించినందున కర్ఫ్యూ తిరిగి విధించారు. నాందేడ్‌లో ఒకగారేజి శిథిలాలలో గుర్తు తెలియని మృతదేహం దొరికింది.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దిగంబర జైన్ సమాజం నిర్వహిస్తున్న శ్రీ పంచకళ్యాణక్ ప్రతిష్ఠాన్ గుజరాత్ మహోత్సవాన్ని మంగళవారంనాడు గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్‌జోషి ప్రారంభిస్తున్న దృశ్యం. మహావీర్ విగ్రహానికి స్పీకర్ శ్రీ జీన్నారాయణరావు పూలమాల వేశారు. కింది చిత్రం–ధార్మినార్ నుంచి జరిగిన ఊరేగింపు.

కృష్ణదేవరాయ యూనివర్సిటీకి 57 అనుబంధ కళాశాలలు

అనంతపురం, మే 14

ఒకే యూనిట్‌గా పనిచేస్తున్న స్థానిక శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీకి సమాన్య ప్రతిపత్తి కల్పించి అనుబంధ యూనివర్సిటీగా మార్చనున్నట్టు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏబెల్ చెప్పారు.

1816 ఎకరాల భూమి పంపిణీ

విజయవాడ, మే 14

ముసునూరుమండలంలోనిగోవవరంలో 3632 భూమిలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు 1816 ఎకరాల భూమి పంపిణీ చేశారు.

1020 ఇళ్ళస్థలాలు 145 వ్యవసాయ పింఛన్లు కూడా ఆయన పంపిణీ చేశారు. గన్నవరం సమితిలోని తేలప్రోలులో ఆయన ఆంధ్ర మహిళా పునరావాస కేంద్రాన్ని ప్రారంభించారు. దీనిలో 70మంది ఆశ్రయం, వికలాంగులు ఆయిన మహిళలకు ఆశ్రయం కల్పిస్తారు. ఈ కేంద్రంలో రు 5.13 లక్షల వ్యయంతో చేపట్టిన కేంద్రం కూడా వుంది. దీనిలో పట్టుబట్టల తయారీ అంబర్ చరఖాపై నూలు ఉత్పత్తి దుస్తుల తయారీ వైండింగ్‌లాంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఈ యూనివర్సిటీకి ఫెడరల్ స్వరూపం ఇవ్వడంవల్ల యూనివర్సిటీ కాలేజీకి ఆర్ట్స్, సైన్స్ లా సబ్జెక్టులతో మూడు భాగాలు కింద పునర్వ్యవస్థీకరిస్తారు. వివిధ కోర్సుల అకాడమిక్ ఏర్పాటు వికేంద్రీకరణతో ఈ పునర్వ్యవస్థీకరణ దోహదం చేస్తుంది. విద్యార్థులు అఖిలభారత పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ మార్పు తోడ్పడుతుందని వైస్‌ఛాన్సలర్ తెలిపారు.

హేనేజిమెంటు, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులను ఈ యూనివర్సిటీలో త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రొఫెసర్ ఏబెల్ చెప్పారు. ప్రత్యేక బడ్జెటు కేటాయింపులు, అవసరమైన హంగులేవీ లేకుండానే యూనివర్సిటీ పాలకవర్గం ఎం. బి. ఏ. కోర్సును నిర్వహిస్తున్న తీరు తెన్నులను యు జి సి యూనివర్సిటీని సందర్శించిన అఖిలభారత సాంకేతిక విద్యా కౌన్సిల్ సభ్యులు ప్రశంసించారని ఆయన తెలిపారు. యూనివర్సిటీ నిర్వహణా సామర్థ్యానికి ముగ్ధులయిన ఈ నిపుణుల బృందం కొత్త కోర్సుల నిర్వహణకు కేంద్ర సహాయం అందించాలని యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్‌కు సిఫారసు చేసిందన్నారు.

స్థలాలకోసం వినతి

రక్షణకు ఇండస్ట్రియల్ కేటాయింపులకు జిల్లా రెవెన్యూ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కాలూకా రక్షణ సేవాసంఘ పర్యవేక్షణ సమావేశంలో కోరారు.

ప్రభుత్వం 1983లో 126 నర్సేస్ నెంబర్ భూమిని రక్షణ ఇండస్ట్రియల్ కోసం స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా గెజిట్‌లో ప్రకటించారు. ఈ విషయంలో కొందరు హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టు రక్షణకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అందువల్ల అధికారులు ఇక ఈ విషయంలో జాప్యం చేయగూడదని సమావేశంలో ఆమోదించిన తీర్మానం ద్వారా వంటంచిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీలంక విమానంలో బాంబు పెట్టింది కస్టమ్స్ ఉద్యోగే

కొలంబో (శ్రీలంక), మే 14

ఈ నెల 3వ తేదీన కొలంబో విమానాశ్రయంలో "ఎయిర్ లంక"కు చెందిన ప్రయాణీకుల విమానం పేలిపోయి 16 మంది మరణించారు. విమానంలోనే బాంబు పెట్టినట్టు, తమిళ పెర్రిస్టులు తన కుటుంబ సభ్యులను బందువుగా మని బెదిరించడంవల్ల ఈ పని చేశానని శ్రీలంక కస్టమ్స్ ఉద్యోగి ఒకడు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు.

విమానంలో లేయాకు, ఇతర పదుకులు వుంచిన విభాగంలో ఒక పార్సిల్‌లో బాంబు వుంచబడింది. ఆ పార్సిల్‌పై హాల్డివుంలో ఒక కంపెనీ అడ్రసు వ్రాశాడు. అలాంటి కంపెనీ లేదని తర్వాత దర్యాప్తులో తెలిసింది. ఎవరో అందించిన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడైన కస్టమ్స్ ఉద్యోగిని అరెస్టుచేసి వర్నించారు.

రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సంస్థ పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్, మే 14

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థికసంస్థ యాజమాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ కమిటీ, అధ్యక్షుడు పదవి స్వీకరించిన తేదీనుండి ఆరుమాసాలు, లేదా మండలికి ఎన్నికలు జరిగేవరకు (ఏది ముందు జరిగితే ఆ తేదీవరకు) అధికారంలో వుంటుంది.

నూతన సంస్థకు అధ్యక్షుడుగా శ్రీ గుమ్మడి పుల్లయ్య (ఖమ్మంజిల్లా)ను నియమించారు. సభ్యులుగా విమ్మాక గోపాలరావు (శ్రీకాళం), పొన్నం మరకీదర్ (ఆదిలాబాదు) శెట్టిలక్ష్మణ (విశాఖపట్నం) వడిగాల పెంబయ్య (విజయనగరం), కారం బాబూరావు (తూర్పు గోదావరి) వుంటారు. గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు, మేనేజింగ్ డైరెక్టరుగా వుంటారు.

బైంసాలో రోజుకు రెండు గంటలే కుళాయిలకు నీరు విడుదల

నిర్మల్, మే 14:

మండల కేంద్రం బైంసాలో మంచి నీటి సమస్య తీవ్రరూపందాల్చింది. పట్టణంలో 1980లో రు. 15 లక్షల వ్యయంతో రెండులక్షల గ్యాలన్లుపట్టే రిజర్వాయరు పని మొదలుపెట్టి మధ్యలో ఆపివేశారు. ఆ రిజర్వాయరు పూర్తయ్యుంటే మంచినీటికొరత ఏర్పడివుండేది కాదు. ఇక్కడికి సమీపంలోని ముదనదిలో బావితవ్వి అక్కడినుంచి పట్టణానికి నీరుసరఫరా చేస్తున్నారు. కుళాయిలకు ఉదయం, సాయంత్రం గంట చొప్పున నీరువదులుతున్నారు. ఈ మధ్య వర్షాలు సరిగా కురవకపోతే ఆ బావినుంచి పదిరోజులకు మించి నీరు సరఫరాకాదని భావిస్తున్నారు.

పట్టణంలో 40బోరింగులున్నాయి. వాటిలో ఎక్కువ భాగం పనిచేయడంలేదు. అధికారులు వాటిని బాగుచేయించడం లేదు. భూగర్భ జలమట్టం మరీతగ్గుతుపోవడంతో కొన్ని బోరింగులనుంచి నీరు రావడంలేదు. బావులు బాగా లోతుకుతవ్వితే కాని నీళ్ళు పడవు. అందుకని ఇళ్ళల్లో ఎవరూ చేదుడు బావులు తవ్వుకోలేదు. బైంసామండలంలోని అనేక గ్రామాల లోనూ మంచినీటికి కటకటగావుంది.

డార్జిలింగ్ బంద్: పోలీసు కాల్పులలో ఒకరి మృతి

డార్జిలింగ్, మే 14:

మూడు రోజుల డార్జిలింగ్ బంద్ మొదటి రోజు సంఘటనలలో ఒక వ్యక్తి పోలీసు కాల్పులలో మరణించగా పోలీసులతో సహా అనేకులు గాయపడ్డారు.

గోర్ఖా జాతీయ విముక్తి మోర్చా కార్యకర్తలు ప్రత్యేక "గోర్ఖాలాండ్" కోరుతూ ఈ బంద్‌ను పిలుపునిచ్చారు. వారు పెద్దపూర్ రేంజ్ ఆఫీసు, ఉత్తర బెంగాల్ రాష్ట్ర రవాణా బస్సులపై నాలుగుబాంబులు విసిరారు. ఒకపోలీసు అవుట్‌పోస్టుపై దాడిచేశారు.

పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం, కాల్పులు జరిపారు. తరువాత డార్జిలింగ్‌కు పర్యాటకుల ఆదాయంనష్టమవుతుందని, నేపాలీ ప్రజలు నేపాలీలుకాని వారి ప్రయోజనాల దృష్టిలో వుంచుకొని, యీ ఉద్యమంవల్ల రాజకీయ, పాలనాపరంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు తెలిపారు.

పవ పనితా పక పత్రిక కలువబాల తప్పక చదవండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్ సర్కిల్

1986 - ఖాతాదార్ల సంవత్సరంలో

మనం మరింత చేరువవుదాం

ఈ రోజు మా ఖాతాదారుల దినోత్సవం

మా ఖాతాదారులు మరియు మా సేవలు వినియోగించుకొంటున్న ప్రజలు హైదరాబాదు లోని చీఫ్ జనరల్ మేనేజరును, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం మరియు తిరుపతిలోని చీఫ్ రీజినల్ మేనేజర్లను మరియు ఆంధ్ర ప్రదేశ్ లోని 698 బ్రాంచీల బ్రాంచ్ మేనేజర్లను అయా హెడ్ క్వార్టర్లలో మ. 3 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య కలుసుకోవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

పి. జి. కాకోడ్కర్

చీఫ్ జనరల్ మానేజర్,

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయము, (పంచాయతిరాజ్) కర్నూలు

చిట్ టెండర్ నోటీసు No. 3/86-87 తేదీ: 2-5-1986

కర్నూలు పంచాయతి రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము నందు 30-5-86 సాయంకాలము 3 గంటల వరకు ఈ దిగువ నుదహరించిన పనులు చేపట్టుటకు రిజిస్టరు కాంట్రాక్టరుల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అదే దినము సాయంకాలము 3 గంటల 30 నిమిషములకు టెండరు సూపరింటెండింగ్ ఇంజనీర్ లేక వారి అనుమతి పొందిన వారిచే కాని కాంట్రాక్టర్లు లేక వారి ప్రతినిధుల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు పై కార్యాలయము నుండి 26-5-86 నుండి 27-5-86 వ తేదీలలో కార్యాలయము పనిచేయు వేళలయందు ఇవ్వబడును. టెండరు షెడ్యూలు ఫారములు పొందుటకు తగిన దస్తుము తులనాత్మకపత్రము దరఖాస్తులు పై కార్యాలయమునకు 22-5-86 వ తేదీ లోగా చేరవలెను. టెండరు దాఖలు చేయు నిమిత్తము దరావత్తు సొమ్ము అయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర డ్రాఫ్టు రూపములో చెల్లించి ఫారమునకు జతచేయవలెను.

(అ) సేల్స్‌టాక్స్‌నకు హెడ్ ఆఫ్ అకౌంట్ : 040 జనరల్ సేల్స్‌టాక్స్

(ఆ) టెండరు షెడ్యూలు కొరకు హెడ్ ఆఫ్ అకౌంట్: 003 జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ విభాగ

(ఇ) ఇ.యం.డి. కొరకు హెడ్ ఆఫ్ అకౌంట్: 003 అయాజిల్లా పరిషత్ ఇంజనీరింగ్ పీడి.

టెండర్లు తీసుకొనుటకు తేదీ ఆసారణ తెలపు దినముగా ప్రకటించబడిన ఏదల టెండర్లు మరుసటి దినము అదే సమయములో తెరువబడును.

బిడ్డరు రేట్లను అంకెలలోను, అక్షరములోను వివరించి, స్పష్టముగా వ్రాయవలెను. జనరల్ టాక్స్ మరియు సేల్స్ టాక్స్ మరియు సేల్స్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్లు టెండరు వెంట జతపరచవలెను. టెండరు షెడ్యూలు తీసుకొనునపుడు అయా తరగతుల సమయము అయిన రిజిస్ట్రేషన్ కాపీ జతపరచవలెను.

ప్రదేశ దరావత్తు టెండరుతోపాటు తులనాత్మక రూపములో కాని డ్రాఫ్టుకాని జతపరచవలయును. సగదుకాని చెక్కులు కాని అంగీకరించబడవు. ప్రదేశ దరావతులేని టెండర్లు అంగీకరించబడవు. ఏ కారణము లేకనే ఒక టెండరు కాని లేక అన్ని టెండర్లు కాని తిరస్కరించుటకు మేనేజింగ్ ఇంజనీరు గారికి అధికారములు అవసరముగా వర్తించు అప్లికేషన్లు పరిశీలించబడవు మరియు టెండరు షెడ్యూలు పోస్టుద్వారా పంపబడవు.

టెండరుదారు టెండరు పెట్టేటపుడు ఏ.సి.డి.యస్.యస్. మరియు ఇతర పరిమాణములు పరిశీలించి రేట్లు వేయవలెను.

Sl. No.	Description	Estimate cost	No. of Calls	Cost of Tender schedules	Cost of Sales Tax	EMD	Nature of contract	Time fixed for completion	Class of contract
	KURNOOL DIVISION								
1)	PWS scheme to Cherukulapadu, Dhone.	3.85	I	140/-	6-30	2300/-	L. S.	6 Months	IV
2)	MPWS scheme to Togarchedu, Dhone.	2.50	I	140/-	6-30	1500/-	"	"	IV
3)	PWS scheme to Mallampalli, Dhone.	1.65	I	140/-	6-30	1000/-	"	"	IV
4)	MPWS scheme to Venkatapuram, Dhone.	0.98	I	140/-	6-30	600/-	"	"	V
5)	PWS scheme Anugunda, Kodumur.	3.05	I	140/-	6-30	1800/-	"	"	IV
6)	PWS scheme to Uppalapadu, Kurnool.	2.52	I	140/-	6-30	1500/-	"	"	IV
7)	MPWS scheme to Bollavaram, Nandikotkur.	2.84	I	140/-	6-30	1700/-	"	"	IV
8)	MPWS scheme to Bhanumukkala, Atmakur	2.72	I	140/-	6-30	1650/-	"	"	IV
	NANDYAL DIVISION								
9)	MPWS scheme to Tirupadu, Nandyal.	2.00	I	140/-	6-30	1200/-	"	"	IV
10)	MPWS scheme to Tellapuri. M.V. Nagar.	1.95	I	140/-	6-30	1150/-	"	"	IV
11)	MPWS scheme to Peddakonerla and Chinnakonerla, Koilkuntla.	5.50	I	140/-	6-30	3300/-	"	"	III
12.	MPWS scheme to Kingala, Koilkuntla.	3.00	I	140/-	6-30	1800/-	"	"	IV
13)	I. PWS scheme to Padigapadu, Koilkuutla.	4.75	I	140/-	6-30	2800/-	"	"	IV
14)	MPWS scheme to Kakarawada	5.53	I	140/-	6-30	3300/-	"	"	III
15)	MPWS scheme to Narsepalli, Koilkuntla.	1.35	I	140/-	6-30	800/-	"	"	IV
16)	PWS scheme to Parnapalli, Nandyal.	2.50	I	140/-	6-30	1500/-	"	"	IV
17)	PWS scheme Belum. Koilkuntla.	3.25	I	140/-	6-30	2000/-	"	"	IV
18)	PWS scheme to Palukur, Banaganipalli.	4.90	I	140/-	6-30	3000/-	"	"	IV
19)	PWS scheme to Yallur, M.V. Nagar.	8.15	I	140/-	6-30	4800/-	"	"	III
	ADONI DIVISION		I	140/-	6-30	2200/-	"	"	IV
20)	MPWS scheme to Ballur, Alur.	3.65							
21)	MPWS scheme to Thovi, Adoni.	1.70	I	140/-	6-30	1000/-	"	"	IV
22)	MPWS scheme to Naganathanahalli, Alur.	2.50	I	140/-	6-30	1500/-	"	"	IV
23)	MPWS scheme to Pendekal, Pattikonda.	3.05	I	140/-	6-30	1800/-	"	"	IV
	GADWAL DIVISION								
24)	PWS scheme to Pabbair, Waneparty.	4.411	I	140/-	6-30	2600/-	"	"	VI
25)	PWS scheme to Damreddypally Wanaparthy	1.879	I	140/-	6-30	1000/-	"	"	VI
26)	PWS scheme to Majerla, Gadwal.	1,704	I	140/-	6-30	1000/-	"	"	IV
27)	PWS scheme to Uppali, Gadwal.	2.441	I	140/-	6-30	1400/-	"	"	IV
28)	PWS scheme to Kondapur, Gadwal.	2.039	I	140/-	6-30	1200/-	"	"	IV
29)	PWS scheme to Vemula, Monapad.	2.594	I	140/-	6-30	150 /-	"	"	IV
30)	PWS scheme to BonKur, Monapad.	1.850	I	140/-	6-30	1100/-	"	"	IV
31)	PWS scheme to Kondair, Monapad.	1.694	I	140/-	6-30	1000/-	"	"	IV
32)	PWS scheme to Korivipad Monapad.	1.818	I	140/-	6-30	1000/-	"	"	IV
	NARAYANPET DIVISION								
33)	PWS scheme to Kallampally, Makthal.	4.878	I	140/-	6-30	2900/-	"	"	IV
	NAGARKURNOOL DIVISION								
34)	PWS scheme to Yethang, (Collapur.(	4.800	I	140/-	6-30	2800/-	"	"	IV
35)	PWS scheme to Chintapalli, (Kollapur.)	2.000	I	140/-	6-30	1200/-	"	"	IV
36)	PWS scheme to Pasupula, (Kollapur.)	2.300	I	140/-	6-30	1300/-	"	"	IV

[సం] ఎస్. ఎ. కలామ్,

సూపరింటెండింగు ఇంజనీర్, పంచాయతి రాజ్, కర్నూలు

తెలుగు సమాచారం, CIPR No. 1553/Ad I/C4/86

కళలు

మెలుకచేసిన మేలు
దివానకి.యుక్తి
బుద్ధుడు మిత్రులు
గుంటెలోనుకిట్టిన తప్పదు
సుబ్బారాయుడి తెలివి
చెల్లమగు–సల్ల పనిషి
తనువిచ్చు
తిరుగలి
పాపం కృష్ణశాస్త్రి
సమ్మకం
భరతుని భ్రాతృభక్తి
ఎవరు గొప్ప
మాయా నాటకం

సీరియల్స్

మూడు రాజ్యాలు
దాసీపుని పాపానం
మాయాలోకం

విజ్ఞానం

గొడుగు
దాహాన్నితీర్చే ఎడారి మొక్కలు
వెన్ను
జెడ్ రికార్డరు
పోస్టుకార్డులు

జ్ఞానరథము

మే 1986 సంచిక వెలువడినది

ముఖచిత్రం : బుద్ధ భగవానుడు

మెలుచేసే మొక్కలు
మొక్కలు–వింతలు
అయస్కాంతము
చిన్నారి ఇంటి లోకం

వ్యాసాలు

శాంతిస్వరూప్ భట్నాగర్

బుద్ధ భగవానుడు

వినోదం

మంత్రి తెలివి
ధ్వనించే పదాలు
ప్రేమ కానుకలు

ఆంధ్రపత్రిక

శివ వెంక శంభు ప్రసాద్
సంపాదకుడు : 1938_1972.

ఒరులెయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయనామ సం. వైశాఖ మాస శు. షష్ఠి : గురువారం

1986వ సం. మే 15 : గురువారం. శు. షష్ఠి : సా 5-11. పుష్యమి : రా. 12-54. వర్జ్యం : ఉ. 7-31 మొ॥ 9-15 వరకు.

1986 వ సం. మే 16 : శుక్రవారం. శు. సప్తమి : వ. 6-13. ఆశ్లేష : రా. 2-23, వర్జ్యం : వ. 2-29 మొదలు 4-11 వరకు.

శ్రీ క్షయనామ సం. వైశాఖమాస శు. షష్ఠి : 15-5-1986 గురువారం

అకాలీ నాయకుల కర్తవ్యం

—*—

అకాలీదళ్ యొక్క కార్యవర్గం సోమవారం నాడు సమావేశంఅయి పంజాబు ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రకటించింది. సర్బత్ ఖల్సా ఆదేశం ప్రకారం స్వర్ణాలయాన్ని దౌర్జన్యవాదుల నుండి విడిపించగలిగినందుకు సంతృప్తిని ప్రకటించింది. ఆ దేవాలయం అందరు మానవులకీ అందుబాటులో ఉన్నదని కార్యవర్గంవారు అన్నారు. రాజీవ్ గాంధీ-హర్చంద్‌సింగ్ లోంగోవాల్ ఒప్పందం అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని అకాలీదళ్ కార్యవర్గం ఆరోపించింది. పంజాబులోని రాజ వంశాలకి చెందిన వారు, పెద్ద భూస్వాములు చేస్తున్న అన్యాయాలని అరికట్టాలని కార్యవర్గం ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాని కోరింది. ఈవిధంగా పంజాబులో హిందూ, సిక్కు అయికమత్యం పెంపొందగలదని కార్యవర్గం అన్నది. ఈ రెండు మతాలకి చెందినవారూ శాంతియుత సహజీవనం చెయ్యాలని కీ॥ శే॥ హర్చంద్‌సింగ్ లోంగోవాల్ కోరుకున్నట్లు కార్యవర్గం ప్రకటించింది.

పోయినవారమే అకాలీదళ్ చిలిపోయింది. శ్రీ బర్నాలా బలం బాగా తగ్గిపోయింది. మిగిలినవారు కొందరు ఆయనపట్ల విశ్వాసం ప్రకటించినంత మాత్రాన చాలదు. అకాలీదళ్ నాయకులు హిందూ-సిక్కు అయికమత్యం కోసం కృషిచేశారంటే నమ్మటం కష్టం. ఈ మధ్యనే శ్రీ బర్నాలా ఒకసారి రాజీవ్ గాంధీ-హర్చంద్ సింగ్ లోంగోవాల్ ఒప్పందంతో తమకి సంబంధంలేదన్నారు. రాజీ అన్నది కేవలం అకాలీదళ్ వర్గాల మధ్య జరిగేది మాత్రమే కాదు. పంజాబులో ఇతర రాజకీయ పార్టీలకి చెందిన వారూ, ఇతర మతాలకి చెందినవారూ కూడా ఉన్నారు. అకాలీ నాయకులు వీరందరినీ గురించి కూడా ఆలోచించాలి.

వాజపేయీకి విజయం?

—★—

కొత్త ఢిల్లీలో జరిగిన భారతీయ జనతాపార్టీ సర్వసభ్య సమావేశంలో "గాంధేయసామ్యవాదం"(గాంధేయ-సోషలిజం) పట్ల విశ్వాసం ప్రకటించబడింది. కొంతకాలంగా భా.జ.పా.లో గాంధేయ సామ్యవాదం అనే మాటలపట్ల అసంతృప్తి చెలరేగినట్లు చెప్పబడుతోంది. కాంగ్రెసుపార్టీని దేనిని అనుకరించినా మంచిది కాదని భా. జ. పా. నాయకులు కొందరు అనుకుంటున్నట్లు, అన్నట్లు తెలిసింది. ఎవరు ఎన్ని నిర్వచనాలు చెప్పినప్పటికీ సోషలిజం అంటే వ్యత్యాసాలు తగ్గటమే అన్న నిర్వచనానికే ఎక్కువ ప్రాముఖ్యం లభిస్తోంది. భారతదేశం విరుపేద దేశాలలో ఒకటి కనుక ఇక్కడ కమ్యూనిస్టుపార్టీల ప్రచారానికే ఎక్కువ ప్రాముఖ్యం ఉండాలని అనుకోవటం సహేతుకంగా తోస్తుంది. అయితే దేశంలోని ఒక కమ్యూనిస్టు పార్టీ (భా. క. పా) అసలే బలహీనంగా ఉంటే భారత మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సయితం కాంగ్రెసు-ఐ. కి వ్యతిరేకంగా ఉండే ఇతర రాజకీయ పక్షాలని ఆశ్రయిస్తోంది.

కమ్యూనిస్టు పార్టీలకే లేని బలం వామపక్షపు నినాదాల ద్వారా భా. జ. పా. కి వస్తుందా ? బలహీన వర్గాలుగా వర్ణించబడేవారూ, మహమ్మదీయులూ ఈ రాజకీయ పక్షానికి దగ్గిర కాగలరా ? ప్రస్తుతం భా. జ. పా. వివిధ ప్రాంతీయ, మత తత్వ రాజకీయ పక్షాల మద్దతుతో వివిధ శాసన సభలలో కొన్ని స్థానాలు గెలుచుకుంటోంది. గాంధేయసామ్యవాదం, సమగ్ర మానవతా వాదం మొదలైన నినాదాలచర్చ వెనుక కొందరు వ్యక్తుల మధ్య పోటీలు దాగి ఉండవచ్చు. శ్రీ వాజపేయీ తరువాత పార్టీ అధ్యక్షుడయిన శ్రీ అద్వానీ 'జన సంఘం విలువల' కే ప్రాముఖ్యం ఇస్తారని కొందరు అన్నారు. పార్టీవారు మళ్లీ గాంధేయ సామ్యవాదాన్నే బలపరచటం శ్రీ వాజపేయీకి ఒక విజయం అనుకోవాలా ?

ఆత్మనింద - పరనింద

హాస్య రసాన్ని మన రాజకీయ నాయకులు పండించినంతగా ప్రపంచంలో ఏ హాస్యనటుడూ, ఏ హాస్య రచయితా పండించలేరన్న ఒక ప్రముఖ రాజకీయ వ్యాఖ్యాత చెప్పిన మాటలు, ఈ మధ్యన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు, భా. జ. పా. నాయకులు వెంకయ్య నాయుడుల ప్రసంగాలు పత్రికలలో చదివిన తర్వాత అక్షరసత్యాలని పిస్తున్నాయి. ప్రజలలో కాంగ్రెసువట్ల వున్న వ్యతిరేకతను ఆధారంగా చేసుకుని, రాజకీయవాదాలతో పెట్టుబడిగా మనుగడ సాగిస్తున్న నాయకులు తమ ఉపన్యాసవిన్యాసాలద్వారా హాస్యరసాన్ని అద్భుతంగా పోషిస్తున్నారు.

ఏప్రియల్ 18వ తేదీన హైదరాబాద్‌లో "ఆంధ్రప్రదేశ్ న్యాయ పరిషత్"కు ప్రారంభంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ యన్.టి.రామారావు చేసిన ప్రసంగంలో ఆత్మనింద ఎక్కువగా సాగింది. తన మూడు సంవత్సరాల పరిపాలనలో ఆయనను అంతరాత్మ చాలాసార్లు నిలదీసిందట. "ఎందుకు ఈ కుర్చీలో కూర్చుంటావు? మంచి చేయలేని అసమర్థుడివి. కుర్చీలోంచి లేచిపోరాదా?" అని ప్రశ్నించిందట. "నాలో ఏదో స్వతంత్ర దాహోద్దీపన ఉంది కాబట్టే ప్రజాపాలన క్రమబద్ధం చేయటానికి ఇంకా క్రమిస్తున్నాను;" అని శ్రీ రామారావు తాను సమాధానపడుతూ మనలను సమాధానపరిచారు. కాబట్టి ప్రస్తుతం ఆయన కుర్చీ వదలరు. హమ్మయ్య! తమ్ముళ్ళు (ఆయన అల్లుళ్ళనుకూడా పార్టీ సమావేశాలలో బ్రదర్ అని, అల్లుళ్ళు ఆయనను అన్నగారనిఅనటం కద్దు) కుర్చీకోసం తగవుపడవలసిన పని ప్రస్తుతం లేదు.

అదేసభలో శ్రీ రామారావుచేసిన ప్రసంగం యావత్తూ పరేంగిత జ్ఞానులకు గిలిగింతలు పెట్టింది. "నేనేం చేస్తినా నా మాటకాదు, అడుకోట్ల ప్రజలు నా గుండెల్లో వున్నారు. ఆ ప్రజల హక్కులకు నేను దర్మకర్తను. అధికారిని కాను. నాకు తెలిసిన పరిధిలో అక్రమం జరిగితే-నేను సహిస్తే- ఇక నేనెందుకు?" అంటూ "యు ఆర్ ఫైర్ డ్" అవతారమెత్తారు అన్నగారాసభలో,

ఇవన్నీ సరే! ప్రతివజ్రలకు చెందిన ఎవరో ఒక కాసనపద్యుడు తన "శిలాజిహ్వ" శంకించారని చెడుపుమీద అలిగి ఏదో మానివేసిన చందాన నైతులకు, కార్మికులకు తీవ్రవస్త్రం వాటిల్లే విధంగా చల్లవల్లి చక్కెర కర్మాగారం దిల్లును ఉపసంహరించటం. ప్రధానమంత్రి గిరీజన ప్రాంతాల పర్యటనలో పిలవని పేరంటంగా వెళ్ళటం. కాంగ్రెసువారి సభలో ప్రేక్షకుడిగా కూర్చోవటం, తన కళ్ళ ముందే పరిశ్రమ విమానాశ్రయంలో తన పార్లమెంటుసభ్యుడు. కాసనపద్యుడు అవమానించబడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం. రాజీవుకి ప్రత్యేకంగా తెప్పించిన అన్నముక్త తినిపించటం మొదలగు సంఘటనలు ద్వారా శ్రీ రామారావు హాస్య రస పోషణలో శిఖరాగ్రాల నందుకున్నారని చెప్పక తప్పదు.

శ్రీ రామారావు పాడిస్తున్న ఈ ఆత్మనిందా ప్రహసనం చూస్తుంటే ఏదో ఒకరోజు కాసులుని, రాజ్యరమను, యశోధరను వదలి కానలకేగిన గౌతమునిలా హిమాలయ సానువులలోని ఏ కొత్త కుటీరానికో వెళ్ళిపోతాడేమోనన్న భయం కలుగుతున్నది. (రాజ్యసభ ఎన్నికలలో తె.దే.పా, కాసనపద్యుడు క్రాస్ ఓటింగ్‌కి పాల్పడితే, కాసనసభ రద్దు చేస్తానని అన్నగారు హెచ్చరించినట్లు వినిపిస్తే).

శ్రీ రామారావు ఆత్మనిందలో హాస్యాన్ని సృష్టిస్తుంటే భా.జ.పా. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు తన సహజ ధోరణిలో పరనిందతో తెలుగు ప్రజలపై హాస్యపుజల్లులు కురిపిస్తున్నారు. కృష్ణాజిల్లా పెనమలూరులో బి.జె.పి.శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ శ్రీ వెంకయ్యనాయుడు చేసిన ప్రసంగం ఈ తరహా వ్యవహారానికి పచ్చుతునకగా భావించవచ్చు. ఆయన తన ప్రసంగంలో ప్రాంతీయ పార్టీలు శాశ్వతంకాదనీ, కేవలం జాత్యాలిక ఉద్రేకాలతోనే-ఈ ప్రాంతీయపార్టీలు వస్తాయనిఅన్నారు. ప్రాంతీయపార్టీలు, ఆ పార్టీ నాయకులు ఆ పార్టీవారికంటె ఎక్కువగా మోసిన విషయం ప్రస్తావిస్తే "ప్రజాస్వామ్య పరిరక్షణ"అనే పెద్ద పద ప్రయోగం చేస్తారాయన పార్టీవారు. అంతేకాదు ప్రాంతీయపార్టీకే కాకుండా కేవలం దనబలంతో రాజకీయాలలో ప్రవేశించి తమ వ్యాపారాలను కాపాడుకునే నిరంతర ప్రయత్నంలోవుండే ఇండిపెండెంట్లకు కాసనసభలోని, రాజ్యసభ ఎన్నికలలో పుట్టలుచేసే దరిద్ర కలిగినవీడు భా.జ.పా.ను తృతీయ శక్తిగాఅయినా పొందిస్తామనే అవహాస్యపు ప్రకటనలలో ప్రజలకు హాస్యాన్ని పంచుతున్నామన్న వాస్తవాన్ని విస్మరిస్తుంటారు.

"తెలుగుదేశం" పార్టీ పోకడ సత్ఫల. కాంగ్రెసు సంస్కృతిని అనుసరిస్తుంటే ప్రజల అసంతృప్తి మూసి తెలుగుదేశం ప్రతిజ్ఞాన్ని వ్యతిరేకిస్తున్నామని శ్రీ వెంకయ్యనాయుడు అదేసభలో అన్నారు. రామాయంపేటలో మాజీముఖ్యమంత్రి అంజయ్యపై వీరిపార్టీ అభ్యర్థి పలయనం చిత్తగించటం, విశాఖపట్నంలో వీరి పార్టీమేయర్ బంధుమిత్ర సపరివార సమేతంగా కాంగ్రెసులో జత కట్టటంవంటి సంగతులు, ఇంట నగరాలలో వీరి పార్టీ నాయకులు "వార్ లార్డ్స్"గా వ్యవహరించటం వంటి విషయాలు ఏ సంస్కృతిలోనికి వస్తాయో నాయుడుగారు ఆలోచించుకుంటే మంచిది. ఈ దేశ రాజకీయాలలో "లేబుల్స్" మాత్రమే వేరాలని అంతా అధికార సంస్కృతేనన్న విషయం ప్రజలకు పూర్తిగా తెలుసు నన్న సత్యం వెంకయ్యనాయుడు గారికి తెలియకపోతే ప్రజలు నమ్మరు.

శ్రీ ఎన్.టి.రామారావు ప్రభుత్వానికి ఒక విధానమంటూ లేదని శ్రీ రాజీవ్‌గాంధీని పొగిడినంత కాలం పొగిడి, ఆ పొగడ్తలకు శ్రీ రాజీవ్ లొంగక పోవటంతో మళ్ళీ విమర్శించటం మొదలు పెట్టిందని వెంకయ్యనాయుడుగారు ఆ సమావేశంలో అన్నారు. అయితే శ్రీ రాజీవ్‌గాంధీతో శ్రీ ఎన్.టి.ఆర్. ఆయనపార్టీ ఏ విధంగా వ్యవహరిస్తున్నదో, భా.జ.పా. ఆ పార్టీ నాయకులు శ్రీ ఎన్.టి.రామారావుతో ఆయన పార్టీతో అదే విధంగా వ్యవహరిస్తున్నారన్న స్త్రీజాతి ప్రాయం. వెంకయ్యనాయుడుగారు ఆయన పార్టీవారు తెలుగు కుంటే మంచిది. (వారికి తెలుగు, అయినా అంగీకరించరు).

తన ఆత్మనింద, పరనిందలతో ప్రజలకు చెవుల్లో పూలు పెడదామని వీరిద్దరూ అనుకుంటే, అది మరింత హాస్యాన్ని పుట్టిస్తుంది. హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలలో వీరిద్దరికీ చెవుల్లో పూలుపెట్టి ప్రజలుకూడా తమవంతు హాస్యాన్ని అందించారు. కాబట్టి ఈ నాయకులు మిగతా కాంగ్రెసేతర పక్షాల నాయకులు వాస్తవాలను గుర్తిస్తే రాబోయే విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్‌ఎన్నికలలో పరిణామం వుంటుంది లేకుంటే అంతర్గత కలహాలతో జనసమ్మతులుడిగి శిక్షా పక్షిస్థానాలున్న కాంగ్రెసుకు జీవం పోసిన వారవుతారు. 1980 లోక్‌సభ ఎన్నికలనాటి పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత వీరి మీద వున్నది.

-పయ్యల్పి

చలపతి-గణపతి — కళ్యాణి



స్మరణ అత్యవసరం

అయ్యా, తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి చరిత్రాత్మకమైనది, పూర్వం నుండి కళలకు పుట్టిల్లు. ఆదికవి నన్నయభట్టు మనకి ఆంధ్రమహాభారతము, రాజరాజనరేంద్రుని ప్రోత్సాహమున ప్రాని ప్రసాదించినారు. రాజమండ్రి పౌరులు అట్టి మహర్షి విగ్రహము కూడ ఆవిష్కరించుకొని, ధన్యులయ్యారు. విజయనగరం, విశాఖ, కాకినాడ ప్రజల ఆదరణ చూపి ధన్యులయ్యారు.

పెద్దాపురం ఒకప్పుడు సంగీత సాహిత్యాలకు పాటుచేసుకొన్న ఊరు, ఏనుగు లక్ష్మణకవి పెద్దాపురం ఆస్థానంవారే! వారి పేరుమైనా ఈ ఊరిలో జ్ఞాపకచిహ్నం లేదు. నన్నయపేరిటగాని ప్రముఖ రాజకీయనాయకులు, ప్రముఖ సంస్కర్తలు, ప్రముఖ కవులు, ప్రముఖ కళాపోషకులు పేరిట ఏమైన సంస్థల పెట్లగాని వీధులపేర్లుగాని పెట్టి విరాజిల్లునట్లు, వారివల్ల మన గౌరవము ఇక్కడియ కొనుట అవసరం. చరిత్రాత్మకమైన ఈ సత్కార్యము పురపాలక సంఘమువారు, అత్యవసరంగా ప్రయత్నింతురు గాక! గత మహాత్ములను మరువరాదు.

దొంగాడ సత్యనారాయణమూర్తి, దేశపల్లి గోపాలరావు, విజ్ఞానసమితి, పెద్దాపురం (తూ.గో.)

లేఖలు

ఉద్యోగాలు ఎవరికి?

అయ్యా, ఈనాడు చాలామంది యువతులు చదువుకుంటున్నారు. ఆ తర్వాత ఉద్యోగాలకి వెళ్తున్నారు. జనాభాలో సుమారు సగంమంది స్త్రీలు గాబట్టి, ఆ విభజనలో మాకు ఉద్యోగాలు కేటాయించాలని అని కూడ కొందరు ఎనలో అంటున్నారు.

ప్రస్తుతం మనం ఒక సంధియుగంలో ప్రయాణం చేస్తున్నాం. ఉద్యోగం పురుష లక్షణం- అన్న సామెత ఇంకా బలంగా బ్రతికే వుంది. అది క్రమేపీ మాసిపోవాలి. అదొక పురుషాధిక్యత తప్పదు. స్త్రీ లందరూ ఉద్యోగాలకు ఎగబడితే, దేశంలో యింకా నిరుద్యోగ సమస్య భీకర రూపం దాలుస్తుంది అన్నది పురుషవాదం. దానిలోను కొంత విజ్ఞం లేకపోలేదు. పురుషులు కూడ దేశంలో ప్రజలే. వారి కష్టాలు కూడా మనవే.

అందుచేత అవసరమైన సందర్భాలలో మాత్రం అర్హులైన స్త్రీలు ఉద్యోగాలకి వెళ్తే దాపుంటుంది. అంటే భర్త ఒక పెద్ద అవసరమైనా, లేదా అర్హురాలైన యువతి బాగా స్థితిమంతురాలైనా ఉద్యోగానికి వెళ్ళడం దేశ ఆరోగ్యానికి భంగకరం, నా చదువుకి ఒక సార్థకత వుండాలి కదా అని ఆమె అంటే. అటువంటి సార్థకత పొందడానికి అనేక మార్గాలున్నాయి. అవసరం లేనివారు ఉద్యోగాలకి ఎగబడితే, అత్యంత అవసరంగా కాచిస్తున్న పోదర పోదరీమణులు ఇంకా యిబ్బందులు పాలౌతారు.

ఖచ్చితంగా ఉద్యోగం చేస్తేగాని తప్పదు, యిల్లు మరి వెళ్ళదు అన్నటువంటివారు మాత్రమే ఉద్యోగం చేస్తే శ్రేయస్కరం.

గాదె లక్ష్మమ్మ, కేర్ జి.వి.ఎస్.ఎల్. స్వామి, ప్రేమ్‌నగర్, బరంపురం.

బస్‌స్టాండ్ లేదు

అయ్యా. అవనిగడ్డకు 12 కిలోమీటర్ల దూరముగల కోడూరుమండలము నకు బస్ స్టాండ్ సౌకర్యము లేదు.

ఎస్.ఎమ్. ఇనాయతుల్లా, అవనిగడ్డ 521 121.

చిత్తరకాండ

-యమిశెల పద్మనాభస్వామి

15వ సర్గ

—: అన్నదమ్ములు :—

తతస్తౌరామః విష్ణుంతే తదాన్యోన్యం మహాద్యుతీ
న విహ్వలే న చక్రాంతౌ బభూవతు రమర్షణౌ 28

ఇంకేముంది. అన్నదమ్ములిద్దరూ ఒకరిపై ఒకరు బలప్రదర్శనలోకి దిగారు. కోపానికి రూపాలై మహాఘోరంగా యుద్ధం చేశారు. కదల్లేదు, మెదల్లేదు. అలుపూ సొలుపూ లేదు.

ఆగ్నేయ మస్త్రం తస్యైవ సుముచే ధనదస్తదా
రాక్షసేంద్రో వాయుణేన తదస్త్రం ప్రత్యవారయత్ 29

ఆ దారుణ యుద్ధములో ధనపతి రావణునిపై ఆగ్నేయాస్త్రం ప్రయోగించగా రావణుడు వాయుణాస్త్రముతో దానిని నివారించాడు.

తతో మాయాం ప్రవిష్టోఽసౌ రాక్షసీ రాక్షసేశ్వరః
రూపాణాం శత పాహస్రం వినాశాయ చకార వ 30

తదుపరి రాక్షసరాజు రాక్షస మాయను కల్పించి వందల లెక్క మీద వికారాకారాలు సృష్టించాడు నైశ్రవణ వినాశం కోరి.

(సశేషం)

నగరాలలో....

అయ్యా, పట్టణాలలో విద్వంసకారిగా తిరిగే పశువులు, మేకలు, పందులు సేరంపంక్తులో వున్నాయి. రోడ్లలోనే దుకాణాలు, వీటి రోజుకింత అని మామూళ్లు వెళ్లిస్తున్నారట. పైగా వీరిపైకి ఎవరైనా తిరగబడి న్యాయమడిగితే వీరికి అండగా రవిడీలు వున్నారని బెదిరిస్తారు. పైగా రాజకీయ నాయకుల అండకూడా వీరికి అండగా వుందని వాపోతున్నారు.

వికలాంగులను అరికట్టాలని ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి వీరి సంఖ్య పట్టణాలలో వేలసంఖ్యలో వుంది. వీరిలో ఎక్కువమంది పొరుగురాష్ట్రాల నుండి వచ్చినవారే. వీరికి తెలుగురాదు. కొందరికి వచ్చినా మాట్లాడరు. వీరిలో బాలామందికి వారి స్వగ్రామంలో (వారి రాష్ట్రంలో) ఇళ్లు, భూములు వున్నాయి. వీరిలో అధికశాతం బూతుమాటలు, చెప్పులు కలవారే. వ్యాపారస్తులు, జీవకారుణ్య సంఘములు వీరికి వెనుకబలం. "ధర్మం" క్రింద లెక్కచూపే వ్యాపారులందరికి ధర్మంచేసే డబ్బుపై రెండురెట్లు అదాయపు పన్ను విధించి జీవకారుణ్య సంఘములు ప్రభుత్వమే చేపడితే ఈ బెడదల్ని అరికట్టవచ్చు. పైగా కొందరి అక్రమ అదాయాలు అరికట్టవచ్చు. ప్రశ్నోపయోగమైన హితవాక్యాలు ప్రభుత్వ దృష్టికి పెద్దలు తేవాలి. ప్రజాశాంతి కలిగించాలి.

యస్. గోవిందరెడ్డి, స్టెనోగ్రాఫర్, 18.9-42, బర్సీ వీధి, చిత్తూరు-517001.

దినఫలం

15-5-1986 గురువారం శక॥ సం॥ 1908 వైశాఖం 25

మేషం — సమానంతో ఘర్షణ రావచ్చు ఒక రాశికి ఒకటి పంపరిందం లేకుండా సంభాషణ సాగిపోవచ్చు మనస్తాపాలకు వారి తీయగల దినం. అదాయం సామాన్యం.

వృషభం — ఒకానొక వ్యవహారం మీకు అనుకూలంగా నెరవేరటంతో యిక పరవాలేదనుకుంటారు. వృత్తియందు పెంపు కన్పించ టంతో పొంగి పోతారు. వ్యాపారరీత్యా కూడా మేలైన దినం.

మిథునం — మీ విద్యా వినయ సంపన్నత్వం రాణిస్తుంది. వృత్తియందు మీకు ఆశించిన విధంగా ప్రగతి సాధింపగలుగుతారు కుటుంబ కార్య ప్రస్తావనలుంటాయి. స్వల్పాదాయం లేకపోలేదు.

కర్కాటకం — రాజకీయంగా మేలున్నది. బాగా శ్రమిస్తారు. వ్యాపారపరంగా యిరుకు బిబ్బందులుంటాయి. వారిచే వీరిచే మాటలు పడవలసిన అగత్య మేర్పడుతుంది.

సింహం — సూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. "ఏదోసాధిస్తామని" మనకార్యం చేద్దామనుకున్నరీతిగానే జరుగుతుంది. అయినా మీ మాటకు అడ్డుదాగలవారున్నారు. గ్రహించాలి.

కన్య — బంధువులకో మిత్రులకో తప్పనిసరిగా సహాయం చేయవలసి రావచ్చు వ్యాపార విస్తరణకు చేసేయత్నాలు సాగిరాగలవు, యత్నిస్తే అవ్వటం వసూలవుతాయి.

తుల — నల్లనివస్తు విక్రేతలకు లాభదాయక దినం. కొందరికు ప్రయాణంలో ప్రమాదం చెప్పదగిన దినం. లేనిపోని గొడవులలో చిక్కుకుంటారేమో జాగ్రత్త ;

వృశ్చికం — ఇలాగే జరుగుతుందా ? అని అనుకోవద్దు. లేనిపోని వ్యవహారాలలో తలదూర్చక తప్పదు. వివుత్సాహ పడక తప్పదు. బాధ పడక తప్పదు. గ్రహబల రహిత దినం.

ధనుస్సు — మీకు ఎవరో సహాయపడతారు. ఏదో చేయగలం అని అనుకొనటం పొరబాటు. సహాయం పొందిన వారే తిరిగి చూడరు. అందుచేత వివేకంతో పనులు జరుపుకోవాలి. స్నేహం చేయాలి

మకరం — అధికాదరణ గల దినం. బాలామందికి ఆరోగ్య రీత్యా మేలైన దినం. ఈ దినాన్నుండి కొవరం నూనివేయాలని నిస్తుంది. పక్షన స్నేహం లభ్యమవుతుంది. అదాయమందు అభివృద్ధి

కుంభం — వృత్తి రీత్యా రేకెత్తిన సందేహాలు సమసి పోతాయి. వ్యాపారంలో కొంత ప్రగతి కన్పిస్తుంది. మీదు సేకరించిన వస్తువులకు గిరాకి హెచ్చుతుంది. ఆర్థికంగా మేలైన దినమే.

మీనం — మీ వృత్తిని గూర్చిన వివరాలు అసికారులకు తెలుస్తాయి, అధికారుల క్రోధావేశాలకు గురికాగలరు. కొందరు మరీ చిక్కులలో పడతారు దినమంతా అప్రమత్తత అవసరం.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

అమలంచిలిలో శ్రీరామ చంద్రమ్మ మెరుపు ఉత్సవం

[illegible] యలమంచిలి కొన్ని లక్షల [illegible] కనువిందైన, రమణీయమైన [illegible] శ్రీరామచంద్రమ్మ మహో [illegible]

[illegible] ఉత్సవం 3 సంవత్సరములకో [illegible] గరదం అమావాస్య వెళ్లిన మొదటి [illegible] వస్తుంది.

[illegible] కోడుమిల్లి. కొకాడు. పూడివాడ [illegible] రుండిపేడ్లగల మూడు [illegible] బయలుదేరాడు కలని. ఈ వందుగను పర్వ [illegible] నాడు.

పండుగరోజు ఉదయం అమ్మవారి [illegible] పూజచేసి అమ్మవారికి నైవే [illegible] ద్యాన్ని. యలమంచిలి పాతపూరునుండి [illegible] ఊరేగింపుగా గుడికి తీసుకువెళతారు.

రాత్రి 12 గంటల సమయంలో [illegible] మూడు 2 గంటలపాటు పాయకరావు పేట, కాకినాడ, తుంపాల గ్రామవాసులు తయారుచేసిన బాణాసంచాలు కాల్చు [illegible] డారు. లక్షలాది ప్రజలు ఆ వైభవాన్ని [illegible] లకించిన తర్వాత ఆ ప్రదేశాన్ని చీకటి చేస్తారు. చీకటి చేయక పూర్వం అధి [illegible] కారులను, దేవాలయ సంబంధిత అధి [illegible] కారులను, ఆ ప్రదేశమంతా పర్యవేక్షించ [illegible] స్తారు.

తదుపరి అమ్మవారి దండకం చదివి, [illegible] ప్రత్యక్షదేవతాదర్శనం మెరుపురూపంలో [illegible] చూపించవలసిందిగా గ్రామస్థులారి దోలు [illegible] మోగిస్తూ ప్రార్థిస్తారు. బదునిముషాలు [illegible] ప్రదేశమంతా నిశ్శబ్దం చోటుచేసు [illegible] కుంటుంది. అమ్మవారు తన రూపాన్ని [illegible] అలయం కొండమీద, అలయం ప్రాంగ [illegible] ణంలో, అలయం లోపల బంతిపూవు [illegible] రంగుతో మెరుస్తూ ప్రజలకు కనువిం [illegible] చేస్తుంది. ఆ దేవతా దర్శనంతో పుట్టుక [illegible] మహోత్సవం పూర్తవుతుంది.

మరుసటిరోజు అమ్మవారికి విశ్రాంతి [illegible] నిచ్చి, ఆ మరుసటిరోజునుండి అమ్మ [illegible] వారికి, పూడివారి కుటుంబం పూజచేసి [illegible] యిచ్చిన మటము గ్రామమంతటా రోజు [illegible] కొక వీధిదొప్పున నెలదినములు దోలు- [illegible] దప్పు- తూరనాలు వాయిద్యాలతో తిప్పు ఒక జాటిచెట్టును చీల్చి, తయారుచేసిన [illegible] కారు. చివరిరోజున జాగరణ చేస్తారు. ఈయలపై ఈయల లాగించి, అమ్మవారి అమ్మవారి పండగరోజున ఘటమును, గుడికి ఇద్రులు తీసుకొని వెళతారు. ఈ విధంగా ఈ పండగ మెరుపు అనంతరం చేస్తారు.



శ్రీ శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారు. విగ్రహానికి ఎడమవైపు దొరికిన విగ్రహం చిత్రంలో చూడవచ్చు.

300 సంవత్సరాలక్రితం అర్వేల విమోగులైన కోడుమిల్లి వారి వంశములో ఒక బీద బ్రాహ్మణునికి ఇద్దరు కవల పిల్లలు. వారి పేర్లు "రామమ్మ-చంద్రమ్మ". 9 సంవత్సరాల వయసులో ఒకరోజు ప్రమాదవశాత్తు ఆ ఇద్దరుపు యలమంచిలి పీరన్నకొండ నెనుకభాగాన ఉన్న పొలాల్లో, బరినుయ్యిలో వారి పడి పోయినారు. ఆ పిల్లలు ఎంతకూ యింటికి తిరిగి రాకపోవడం చూచి, తండ్రి బాధ పడి, తిరిగి తిరిగి చివరకు అలసి నిద్ర పోయిన సమయంలో, ఆరాత్రి స్వప్నంలో వారిద్దరూ కన్నడి, తామిద్దరం ఆ నూతితో పడిపోయి, దేవతా స్వరూపం పొందినామని చెప్పిరి. తమపేరు "రామ చంద్రమ్మ" అని, తమను ఆరాధించు కోమని చెప్పారు. కాని, ఆ బ్రాహ్మణుడు బీదవాడగుటచే తనమాట నమ్మరని, ఆ విధంగా గ్రామస్తులకు-పెద్దలకు చెప్పమని కోరగా, ఆ ప్రకారం ఆ దేవతలు చెప్పారు. గ్రామపెద్దలు, కలలో చెప్పిన ప్రకారం, పీరన్నకొండ వెనుక పూరి పాకవేసి, ఆ నూతిలో దొరికిన రాతి విగ్రహాలకు పూజచేశారు.

ఈ అమ్మవారి ప్రస్తుత గుడిని 80 సం॥ క్రిందట కాకినాడ వ్యాపారస్తులు శ్రీ దేవరపల్లి సూర్యనారాయణ కట్టించారు. అమ్మవారికి యలమంచిలి గ్రామములో పెంజరువు ఆయకట్టువద్ద 3 ఎకరముల పల్లపుభూమి ఉన్నది. దీనివలన సంవత్సరమునకు 1710 రూపాయలు ఆదాయం వస్తున్నది. ఈ ఆలయమునకు శ్రీయుతులు ఆదారి అప్పలనాయ్డు, కోడుమిల్లి సుబ్బారావు, రావి సూరరాజు కాళ్ళం ట్రస్టీలుగా ఉన్నారు.

ఇప్పుడు ఈ మహోత్సవం మే నెల 15వతేదీన వైభవోపేతంగా జరుగు తుంది.

—టి. ఎస్. ఆనంద్

అందరికీ న్యాయం

హిందూ వివాహ వ్యవస్థ

హిందూ వివాహ వ్యవస్థ చిరకాలం నుంచి చాలా పవిత్రంగా భావించ బడుతోంది. ఒకసారి వివాహం అయ్యాక భార్యాభర్తలు అన్యోన్యంగా కలకాలం కాపురం చేయాలని హిందూ ధర్మ సిద్ధాంతం - అయితే హిందువులలో పెండ్లిండ్లు చేసుకొనేటప్పుడు బంధు త్వాలు కొన్ని నిషేధించబడినవి. పూర్వ కాలం చాలావరకు పెద్దలు నిర్ణయించిన వధువులో నే వివాహాలు జరుగుతూండేవి. బంధుత్వాలు కూడా పెద్దలే నిర్ణయించే వారు. అడపిల్లను వరుడుకు ఇచ్చే టప్పుడు పిల్లైనంత దగ్గర బంధువు, ఎరిగున్న కుటుంబం, అంటే పెళ్ళి పెద్దలు జ్ఞప్తివద్దేవారు. తద్వారా అప్పా యతలు పెరగడమేకాక, ఒకరికొకరు ఆర్థం చేసుకుని సమన్వయంగా దంప తులు ప్రవర్తగలరని హిందూ ధర్మం ఆశించింది. అయితే మరీ దగ్గర బంధు వులను కొన్ని రకాల వివాహాలకి నిషే ధించబడినాయి. 1955 హిందూవివాహ చట్టం ప్రకారం సోదరుల సంతానం పెళ్ళి చేసుకోరాదు. అలాగే అక్క చెల్లెండ్ర బిడ్డలు పెళ్ళి చేసుకోరాదు. కొన్ని విధాల అక్క కూతురు నిషేధ మైనా కొన్ని కుటుంబాలలో యీ వివా హాలు జరుగుతూనే వున్నాయి. చిట్టాన శాస్త్ర ప్రకారం బంధుత్వంకాని, వధూ వరులు కాని ఎంత దూరసంబంధం కలిగివుంటే అంత బలమైన సంతానం కలుగుతుందనితెలుస్తోంది. ఈ కాలంలో పెద్దల నిర్ణయ వివాహాలు యింకా జరుగుతున్నా, అదే స్థాయిలో ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు కూడా జరుగు తున్నాయి. పూర్వకాలపు పట్టాలు మతానుసారం ఏర్పడి యిప్పటికే ఆ మత ధర్మాలు వివాహాల విషయంలో పాటిస్తున్నారు.

హిందూ ధర్మం ప్రకారం వివా హానికి కొన్ని నిబంధనలున్నాయి. వివాహ సమయంతో ఎవరికీ మరొకరితో సంబంధం ఉండరాదు - మానసిక రోగంతో పిచ్చిరోగాని, లేదా మొద్దుగా గాని ఉండరాదు. వరుడు 18 సంవత్స రాలు, వధువు 15 సంవత్సరాలుతక్కువ ఉండరాదు- వారన వీండవర్గాలు కారాదు, బహిష్కృత సంబంధాలు కలిగి ఉండ రాదు- 18 సంవత్సరాలు నిండని వధువుకు పెద్దల అనుమతి ముఖ్యంగా తలిదండ్రులు, లేక పెద్దన్న, తండ్రి తరవు తాత, నాన్నమ్మ మొదలగువారి అనుమతి కావలెను. లేదా పెంచుతున్న తల్లిదండ్రుల అనుమతి కావాలి.

అయితే హిందూ వివాహం హిందూ ధర్మం ప్రకారం సాంప్రదాయాను సారంగా సప్తపది ప్రాతిపదికగా నిర్వ హించబడుతుంది. సప్తపది పూర్తికాగానే వధూవరులు న్యాయపరంగా భార్యా భర్తలు కాగలరు.

అయితే యీ వివాహాలు జరిగినవుడు రిజిస్ట్రేషను కూడా జరుపుకోవచ్చును. హిందూ వివాహ రిజిష్టరులో వధూ వరుల వివాహం ప్రకటించబడి వుండ గలదు. రాష్ట్ర ప్రభుత్వాలు అటువంటి రిజిస్ట్రేషను తప్పనిసరి అని కూడా శాసనం చేసే హక్కు కలిగి వున్నాయి. అయితే చాలా రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయంలో ధర్మబద్ధ, సాంప్రదాయబద్ధ వివాహాలను ఆమోదిస్తున్నాయి.

అలా రిజిస్ట్రేషను చేసుకున్న వధూ వరులు వివాహం కోర్టుల్లో సాక్ష్యంగా వాడుకోవచ్చును.

చిరకాలం నుంచి హిందువులకు పవిత్ర ప్రదేశాలు దేవాలయాలు, చాలా మంది బీదవాడు, మొక్కుబడి వున్న వాడు, భక్తి తత్పరులు తమ వివా హాలు దేవాలయాలలో జరుపుకుంటు న్నారు. ఆయా వివాహాల సందర్భాలలో పెండ్లి కుదిలేఖలు, పెండ్లిచేసిన పెద్దలు, పెండ్లికి వచ్చిన బంధువులు, తదుపరి భార్యా భర్తల మధ్య వివాదాలు ఏర్ప డితే, సాక్షులుగా కోర్టుకు హాజరయి తమ సాక్ష్యాలు యివ్వవచ్చును-

—పోతుకూచిసాంబశివరావు

1) రాక్షసుడు షూటింగ్ సమయంలో హీరో చిరంజీవితో నిర్మాత కె ఎస్. రామారావు, దర్శకుడు కోదండ రామిరెడ్డి.

2) "దేశోద్ధారకుడు" లో బాలకృష్ణ, విజయశాంతి

కాశ్మీర్‌లో షూటింగ్ జరుపుకోబోతున్న "రాక్షసుడు"

సుప్రీమ్‌హీరో చిరంజీవి కథానాయ కుడుగా హిట్ చిత్రాల నిర్మాత కె.యస్. రామారావు క్రియేటివ్ కమర్షియల్స్ పతా కంపై భారీ ఎత్తున నిర్మిస్తున్న సినిమా స్కోప్ చిత్రం "రాక్షసుడు" ఒక్క షెడ్యూల్ తప్ప మిగతా చిత్ర నిర్మాణం బాదాపు పూర్తి అయింది. ఈ చిత్రం కోసం యిటీవల తలకోనలో కైమాక్స్ దృశ్యాలు చిత్రీకరించారు.

"ఇప్పుడు పెనుకాడకుండా భారీ ఎత్తున ఎంతో థ్రిల్‌గా కైమాక్స్ దృశ్యాల్ని చిత్రీకరించాము. చిరంజీవి - తన్నుడ ప్రధాకర్ మధ్య ఓ ఫైట్‌ను రసవత్తరంగా తీసాము. జరిగిన ఈ షెడ్యూల్‌తో టాకీభాగం దాదాపు పూర్తి అయినట్లే, మే 15 నుంచి 30 వరకూ కాశ్మీర్‌లో పాటలను చిత్రీకరించ నున్నాము" అని అన్నాడు నిర్మాత కె. యస్. రామారావు.

చిరంజీవి సరసన మహాసిని, రాధ. సుమలత, జయమాల నటిస్తున్న యీ చిత్రంలో నాగేంద్ర, కన్నడ ప్రభాకర్, అన్నపూర్ణ యితర ముఖ్య భూమికల్ని పోషించారు.

యండమూరి "రాక్షసుడు"నవల ఆధా రంగా రూపుదిద్దుకుంటున్న యీ చిత్రా నికి ఎం.వి.ఎస్. హరనాథరావు సంభా షణలకర్త, వేటూరి, ఇళయరాజా, లోక్ సింగ్, శ్రీనివాసరాజు, వైద్యస్వామి, కె. అజయ్‌కుమార్, ప్రసాద్ ముఖ్యసాంకే తిక వర్గం. స్క్రీన్‌ప్లే... దర్శకత్వం- ఎ. కోదండరామిరెడ్డి.

"దేశోద్ధారకుడు"గా బాలకృష్ణ

నవయువ కథానాయకుడు బాలకృష్ణ భరతభిక్షవాజీనుండి అనేకానేక వేషాలు ధరించి నటిస్తున్న విజయదాస్కర పిలిం ప్రొడక్షన్స్‌వారి భారీ చిత్రం "దేశోద్ధా రకుడు" ఏప్రిల్‌లో జరిగిన షూటింగ్‌తో ముప్పాతిక భాగానికిపైగా చిత్ర నిర్మా ణం పూర్తి అయింది. మే 15 వరకూ జరగనున్న చివరి షెడ్యూలితో చిత్రం పూర్తి అవుతుంది.

బాలకృష్ణ సరసన అందాల నటి విజయశాంతి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలోసత్యనారాయణ,రావుగోపాలరావు నూతన్‌ప్రసాద్ గిరిబాబురాళ్ళపల్లి,మాడా వీరభద్రరావు, కాంతారావు. వంకాయల అరుణ, వై. విజయ, సంయుక్త ముఖ్య పాత్రలను పోషించారు.

శ్రీపతి చెదుకూరి లక్ష్మీభారతి సమ ర్పణలో ధనేకుల మురళీ మోహనరావు నిర్మిస్తున్న యీ చిత్రాన్ని యస్.యస్. రవిదండ్రంద దర్శకత్వం వహిస్తున్నారు. గొల్లపూడి సమకూర్చిన యీ చిత్రకథకు సత్యానంద్ సంభాషణల కర్తకాగా వేటూరి, చక్రవర్తి, కోటగిరి వెంకటే శ్వరరావు, శ్రీనివాసరాజు, శశంకర్, జాదోరత్నం ముఖ్య సాంకేతిక వర్గం.

విజయా ఫిలిం ప్స్ ద్వారా యీ చిత్రం జూన్‌లో విడుదల కానున్నది.

- జగన్

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* వందదాటి నాగేశ్వరరావు - తెనాలి

దశాశేషం వ్రాయలేదు. ప్రభుత్వో ద్యోగం కంటె ప్రయివేటు కంపెనీల లోనే ఉద్యోగ ప్రయత్నం లభిస్తుంది. ఏలినాటి శని దోషానికి శాంతి చేయండి.

* జి. వి. సత్యనారాయణ - నరసా రావుపేట.

ఇంతవరకు కాకపోతే 1986 దీశం బడులో నుండి 1987 దీశంబడు 18 వరకు గల రవి దశాక్రాంతరంలో వివాహ సూచన శని - రాహు - కేతు కుజులకు తగిన శాంతి చేయడం మంచిది.

* దాయోదర్ - అనంతపురం.

ఇతర గ్రహాలు - దశాశేషం వ్రాయ లేదు మీన రాశినుసరించి సెప్టెంబరు క్రమంగా కేవలం అనుకూలించి ఉద్యోగ ప్రయత్నం 1987లోగా వరించును.

* రాఘవ - సి. హెచ్. పేట

భాగస్వాములతో కంపెనీ విడిగా ఏదైనా చిన్న వ్యాపారము సాగించినచో రాణిం చవచ్చును, విడిగా వ్యాపారం చేయవ లయునని భావించ వద్దు.

* యు. దేవి - విశాఖపట్నం

ఎప్పుడో ఏదో జరుగుతుందని వివా హం అవద్దు. ఇంతవరకు కాకపోతే శని - కేతు - రాహువులకు తగిన గ్రహ శాంతి, సుబ్రహ్మణ్య జపం చేయిస్తే 1987 ఏప్రియల్ లోపుగా వివాహ సూచన.

* మేళ్ళ చెర్వు వెంకటప్పయ్య - కాకినాడ

1986 జనవరి 7తో ముగిసిన గుడు దశాంత్యం లోగా స్థాన చలనం జరుగక పోతే ఇప్పుడు శని మహా దశలో అట్టి అవకాశం రాదు.

* జి. సుబ్రహ్మణ్యం-శ్రీకాకుళం

పెద్దల సలహా పాటించండి ఇంత వరకు కాకపోతే కుజ - శని - రాహు కేతువులకు తగిన శాంతి చేస్తే 1988 మే 19 వరకు గల శుక్ర దశారాహ్యం తరంలోపుగా వివాహ ప్రాప్తి.

* కాకి గోపాలకృష్ణ - జగ్గంపేట

దశా శేషం వ్రాయలేదు. విద్యకు ఆటంకాలున్నాయి. గ్రహస్థితి ననుసరించి సాంకేతిక విద్య అభ్యసించడం మంచిది.

* కొమ్మాలోమ్యుల సీతారామశర్మ చీపురుపల్లి

ఏ విద్యకైనా ఆటంకాలు అధికంగా వున్నాయి. తండ్ర - రాహు కుజ - కేతు వులకు జపం చేయించడం మంచిది. హైపు-షార్ట్ హ్యాండు అయినా నేర్చడం మంచిది.

* ఎం. కనకవల్లి కాయాడు - విసు కొండ

శనిలో రాహువు 1986 మే8తోపోతే బుధ దశాక్రాంతరంలోనే వివాహ ప్రాప్తి.

* సత్యవతి ఎం. - కాకినాడ

శని - రాహు - కేతువులకు తగిన గ్రహశాంతి చేస్తే 1986 దీశంబడు 19 నుండి వచ్చు కుజ మహాదశలో విద్యాభ్యాసం బాగా సాగుతుంది. క్రీడా రంగం కాత్యాలికం

* ఎ. ప్రసాధరావు - కొమిరి

1987 జూలై 13 నుండి ఆరంభ మగు గురు మహాదశలో ఏదో ఒక ఉద్యోగం దొరుకుతుంది. లేక స్వతం త్రంగా విద్యాలయం నడుపవచ్చును.

దైవజ్ఞరత్న

తొయ్యేటి భానుమూర్తి

గమనిక :- తమకు తెలిసిన జాతకచక్రాలు తెల్ల కాగితం మీదవ్రాసి గ్రహాలు, నక్షత్రం,జననకాల వివరాలు గ్రహ దశాశేషం, మొదలయినవి వ్రాసి, పత్రిక కూపను జతచేసి 55 పైసల తపటులో పంపాలి. సమాధా నాలు వరుసక్రమంలో ప్రచు రించబడుతాయి.

టెక్కలిలో తాగూర్ జయంతి

టెక్కలి, మే 14 : సర్వసమానత్వం సమాజానికి చైతన్యం కల్పించి, జాతి సమైక్యతకు విశ్వశాంతికి దోహదపడిన మహనీయుడు విశ్వకవి రవీంద్రనాథ్ తాగూర్ అని టెక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజంవారు రవీంద్రనాథ్ టాగూర్ 125 జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన గోష్ఠిలో ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ఆదార్య రోనాంకి అప్పల స్వామి అభివర్ణించారు.

మానవుని మనుగడకు చక్కని సందేశమిచ్చి, మానవుని శ్రేయస్సుకై పాటుపడి, మానవ కళ్యాణానికి శ్రీ టాగూర్ దోహదపడ్డారని సమాజానికి అధ్యక్షత వహించిన సమాజ అధ్యక్షులు శ్రీ అర్. పద్మనాభరావు అభిలషించారు.

టెక్కలి డివిజనల్ ప్రజాసంబంధ అధికారి దా॥ డి. రంగారావుకూడా ప్రసం గించారు.

తొలుత కార్యదర్శి శ్రీ బి. ప్రభా కరరావు అహూతులకు స్వాగతం పలి కారు. రవీంద్రుని జీవితంపై విద్యార్థుల వ్యాసరచన పోటీని నిర్వహించుటకు సమాజంవారు నిర్ణయించారు. (క)

శ్రీకాకుళంజిల్లాలో ప్రధానోపాధ్యాయుల ఇష్టాగోష్ఠి

శ్రీకాకుళం మే 14 : ఇటీవల శ్రీకాకుళంజిల్లాలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సంస్థ ఇష్టాగోష్ఠిని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి విద్యాశాఖ డాయిల్ డైరక్టర్ శ్రీ జె. పి. రంగనాయకులు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాధికారి శ్రీ టి. సంజీవరావు, సంస్థ కార్యదర్శి శ్రీ ఎ. యస్. అర్ రామ మూర్తి కూడా పాల్గొన్నారు. ఈ సమా వేశంలో మందరాడ ప్రధానోపాధ్యాయుడు శ్రీ కామర వెంకటరావు ఆమోదించిన "యువదీక"అనేపుస్తకాన్ని చదివినారు.

అంపోలో గ్రామం వద్ద దేవంగ సంక్షేమ సంఘం ప్రారంభం

శ్రీకాకుళం. మే 14 :ఇటీవల శ్రీకా కుళానికి దగ్గరలో గల అంపోలో గ్రామం వద్ద దేవంగజీ సంక్షేమసంఘం ప్రారంభ మైనది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డి. మల్లయ్యశెట్టి అధ్య క్షత వహించారు.శ్రీ పంచు చంద్రయ్య శ్రీ కె. వీరభద్రస్వామి, శ్రీటి. పార్వతీ సంలు కూడా పాల్గొన్నారు. ఈ సభలో శ్రీ యు. సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ యొక్క ధ్యేయాలు, లక్ష్యాలను గూర్చి వివరించారు. సభకు శ్రీ యస్. కృష్ణా, అప్పల నరసయ్య వందనసమ ర్పణ చేశారు. తదుపరి ఇటీవల సంస్థ కార్యనిర్వాహకవర్గంసమావేశంజరిపింది.

మెలియాపుట్టి పాతపట్నం రోడ్డు బాగు

పెర్కలి, మే 14 : మెలియాపుట్టి నుండి పాతపట్నం వరకు గల మెయిన్ రోడ్డు ఒరిస్సా సరిహద్దులు గుండా అల్ ఆంధ్రా అనబడే 10 కిలోమీటరుల దూరం గల గిరిజన గ్రామాలతగిలేరోడ్డు అరు లక్షల రూపాయల ఖర్చుతో పిచా లంగా కాడు రోడ్డుగా మార్చబడుతోందని దాని వలన ఆ ప్రాంతం సరిహద్దులోని ఒరిస్సా అధికారుల చెక్‌పోస్టుల తనిఖీల వెడద తగ్గుటయే గాక, ఆ ప్రాంతంలో సుమారు70గిరిజన గ్రామాలకుదాకపోకలు బస్సు సౌకర్యాలు ఏర్పాటుకు అవకాశము కల్గుతోందని పాలకాండ డివిజన్ భవ నాలు, రోడ్లుశాఖ డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ పి. శ్రీధర్ తెలియచేశారు పాతపట్నం పరిధిలో గల బాగా పాడై పోయిన లింక్ రోడ్డుకూడా కోరసవాడ నుండి ఒరిస్సా బోర్డరు వరకు పదిలక్షల రూపాయల ఖర్చుతో గత ఏడాది దివనాల రోడ్డుశాఖ ఛీఫ్ యింజనీరు తనిఖీ చేసి మరమ్మతులు చేపట్ట వలసిందిగా అదే శాఖ చేయగా, పని అతి చురుకుగా కొన సాగుతున్నదని ఈరోడ్డువలన శ్రీకాకుళం కళింగపట్నం మండి పర్లాకిమిడికి ఇతర ప్రాంతాలకు బస్సులు నిరాటంకంగా ప్రయాణించుటకు అవకాశం కలదని ఈ రోడ్డు అతి త్వరలో పూర్తి కావడు గలదని ఆయన తెలియజేశారు.

ఇది కాక కిమిడి వారణాసి రోడ్డును మాతలవద్ద పది లక్షల రూపాయల ఖర్చుతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని దీనివలన ఆంధ్రా, ఒరిస్సా గ్రామాలకు ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు ప్రయాణ సౌకర్యాలు నిరాటంకముగా కొనసాగ గలవని, అంతేగాక ఆంధ్రా, ఒరిస్సా ప్రజల కాంతి సామరస్యాలకు కలిసి మెలసి తిరుగుటకు అవకాశం గలదని శ్రీధర్ చెప్పారు, తన పరిధిలో ఉన్న ఎఐపీ గ్రామాలకు సీతంపేట, మెలియాపుట్టి మున్నగు ప్రాంతాలలో ఉన్న ప్రాము ఖ్యం గల రోడ్లను వెడల్పు చేసి రహ దారులను మెరుగు పరచుటకు తగు చర్యలు తీసికొనబడుతున్నవని తెలియ జేస్తూ, కొన్ని జిల్లాపరిషద్‌రోడ్లు కూడా తమశాఖకు బదిలీకాబడినవని, వాటి మర మ్మతులు తమ శాఖాస్థాయిలో చేపట్టుటకు సకలచర్యలు తీసుకొన బడుతున్నవని ఆయన తెలియజేశారు. మోతల నుండి పాతాళంవరకు ఉన్న లోలెవెల్ రోడ్డు 5 నుండి 8 అడుగుల ఎత్తుచేసి నీటి ఒత్తిడి లేకుండా రు, 25 లంకలతో పనిని ఇస్తున్నదంటే దానికి కారణం నీతా రామరాజేనని అన్నారు. సమావేశ ప్రారం భంలో శ్రీ వి. బసవన్నయ్య స్వాగతం పలికారు.

సభలో, శ్రీ అల్లూరికి అనాడు పన్ని హింతగా వున్న కొందరు వృద్ధ దేశ భక్తులిని కలెక్టర్ శ్రీ రావు సత్కరిం చారు. సబ్‌కలెక్టర్ శ్రీ ఎస్. రమేష్ కుమార్ కూడా ప్రసంగించారు.

విశాఖలో ఎల్.ఐ.సి. వారి గ్రూప్ ఇన్‌స్యూరెన్సు

విశాఖపట్నంలో రైల్వే పోర్టర్లకి, మునిసిపల్ కార్పొరేషన్ స్వీపర్లకి జీవితబీమా సంస్థవారు గ్రూప్‌ఇన్‌స్యూ రెన్సు పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు డివిజనల్ మేనేజర్ శ్రీ ఎమ్. సీతా రామయ్య తెలియచేశారు. ఆయాకార్మి కుల యూనియన్ ద్వారా ఈ పథకం అమలుపరచబడుతుంది. యూనియన్‌లో కనీసం 25 మంది సభ్యులు వుండాలి, సంవత్సరానికి రూ. 48.75 ప్రీమియం వసూలుచేయబడుతుంది. ప్రతీసభ్యునికీ రూ. 5 వేలు బీమాకి అర్హత కలిగి వుంటారు. ఇదికాక, ప్రమాదంలో మర జీస్తే అదనంగా రూ. 5 వేలు చెల్లిం చబడుతుంది. రిజిస్టర్డు యూనియన్‌లు మాత్రమే ఈ పథకంక్రింద బీమాకోలడ కాయని శ్రీ సీతారామయ్య తెలియచేశారు

కృష్ణదేవిపేటలో అల్లూరి వర్ధంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మే 14 : అల్లూరి సీతారామరాజు 62వవర్ధంతి పందర్భంగా ఇక్కడికి 120 కి.మీ. దూరంలోగల అయన విప్లవ కార్యకలాపాలకి కేంద్రం అయిన కృష్ణదేవిపేటలో సభ చేసి, అయనకి ఘనంగా జోహార్లు సమ ర్పించారు. సభని విశాఖజిల్లా సాంస్కృ తిక మండలి, అల్లూరి సీతారామరాజు మెమోరియల్ సొసయిటీవారు సంయు క్తంగా ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె.వి. రావు సభకి అధ్యక్షత వహిం చగా, జిల్లా జడ్జి శ్రీ ఇయ్యపు పాండు రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. (గాలివాన కారణంగా మధ్యంతరంగా సభని రద్దుచేసి, మరొక ప్రదేశంలో తరువాత ఏర్పాటు చేయబడింది).

ముఖ్యఅతిథి శ్రీ పాండురంగారావు ప్రసంగిస్తూ, గిరిజనుల సంక్షేమానికి శ్రీ సీతారామరాజు పాటుపడ్డారని పేర్కొ న్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యులు ప్రొ॥ ప్రసాదరావు ప్రసం గిస్తూ, గిరిజనులు తమ ప్రాంతాలలో కల్లుగీతకి బ్రిటీషువారు పన్ను విధించా రని, దాన్ని ఎదిరించడానికి శ్రీ సీతా రామరాజు బ్రిటిషు వారిపై పోరాటం సాగించాడని అన్నాడు శ్రీ గణపతిరాజు. అయ్యంతరామరాజు ప్రసంగిస్తూ, గిరిజనుల నేటి ప్రభుత్వం ఇంత ప్రాధాన్యం కూడా చేపట్టటం జరిగిందని ఆయన తెలియజేసాడు (క)

నీటికై నిరాహారదీక్షలు

నరసాపురం, మే 14 : త్రాగేటం దుకు మంచి నీళ్ళయినా పురపాలక సంఘం సరఫరా చేయటంలేదని నరసా పురం 19వవార్డు జువదాలపేటలో సుమారు 100మంది పురపాలకసంఘ కార్యాలయం ఎదుట నిరాహారదీక్షలు చేస్తున్నారు.

వార్డువచ్చిన గ్రాంట్సుకూడా విడుదల చేయటంలేదని వార్డుప్రజలు అంటు న్నారు.

మంచినీటి కొరతగురించి తెలిసిన వెంటనే సోమవారంనుండి టాంకరుతో ప్రతిరోజూ సరఫరా చేస్తున్నామని, ప్రస్తుత ఆర్థికభావకారణంగా పురపాలక సంఘం విధులు కేటాయించే పరిస్థితిలో లేదని అందుకు నిరాహారదీక్షలుఅనవసర మని చైర్మన్ శ్రీ మండ సత్యనారాయణ మూర్తి అన్నాడు. (క)

నరసాపురం ఓటర్ల వివరాలు

నరసాపురం, మే 14 : నరసాపురం మున్సిపాలిటీలో 1986 ఓటర్లజాబితా ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 30 812కాగా, అందులో స్త్రీలు 15,745, పురుషులు15·067ఉన్నారు. ఇదే ఓటర్లసంఖ్య 1981లో మొత్తం 27,315 కాగా అందులో స్త్రీలు 14,125, పురుషులు 13,190 ఉన్నా రని మున్సిపల్ కమీషనర్ శ్రీ లక్ష్మీ కాంతం తెలియజేశారు.

మార్పులు, చేర్పులు పరిష్కారం అయినవిమ్మట యీ నెల 15న తుది ఓటర్లజాబితా ప్రకటించబడునని ఆయన అన్నాడు.

ప్రస్తు కౌన్సిల్‌లో సభ్యులు రిజర్వు స్థానాలతో 24కాగా మందిక్రొత్త ఓటర్ల జాబితా ప్రకారం 28 కౌన్సిలర్లు ఉండ గలరని కమీషనరు చెప్పారు.

రెడ్డి బదిలీ : శాస్త్రి విజ్ఞప్తి

కాకినాడ, మే 14 : తూర్పుగోదా వరి జిల్లాలో హింసాచారులు దాన వీరత్వం చేస్తూన్న సమయంలో కాకి నాడకు జిల్లా కలెక్టరు శ్రీ డి.వి.కె. మూర్తి, ఎస్.పి.గా శ్రీ దినేష్‌రెడ్డి పట్నారు. అప్పటినుండి ఉగ్రయులు జిల్లాను క్రమపద్ధతిలో నడిపిస్తూవున్నారు. ప్రస్తుతం దినేశ్ రెడ్డిని బదిలీ చేశారని ప్రజలలో అలజడి ఎక్కువగా వుంది అని స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ మర్ల అప్పయ్యశాస్త్రి తెలియజేశారు.

శ్రీ రెడ్డి బదిలీ విషయమై నేను విచారించిన ప్రజలలో సూటికి నూరు శాతం విమర్శించారు, అన్ని పార్టీలవారు బదిలీ నిలుపు చేయవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి లేఖలు వ్రాసినట్టు తెలి పారు. శాసన సభ్యులు కూడా బదిలీ అపు చేయించి జిల్లా క్షేమం చూస్తారని అనిస్తున్నాను అని ఆయన కోరు తున్నారు. (వి)

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా ప్రతి బుధవారం ప్రకటిస్తాము. సమాచారం పంపేవారు ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వధువు/వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా. అక్షరాలు 150 అక్షరాలకు మించనట్లుగా కాలంలోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వధువు/వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చేసమాచారము వాస్తవమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది.
* ఈ శీర్షికను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయో గించుకోవచ్చును.
* అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
* ప్రకటనకు ఏదైన అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా అపుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
* ఇతరి పేధములైన ఉత్తరి ప్రత్యుత్తరి ములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.
* సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడదు.
* కళ్యాణ వేదిక శీర్షిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ శేదీన ప్రకటన పడినది తెలియజేస్తు ఫ

స్వాతంత్ర్యంజాప్యం జరిగినంతకాలం రక్తపాతం తప్పదు

లుసాకా, మే 14:

జనీజా ప్రకారం సమానత్వం, స్వాతంత్ర్యం పొందటానికి కలగబెయ్యాలని, జాప్యం జరిగినంతకాలం రక్తపాతం తప్పదని ప్రధాని రాజీవ్ ప్రపంచ రాజ్యాలను హెచ్చరించారు.

జాంబియా ప్రెసిడెంట్ కెనెత్ డేవిడ్ కౌండా ప్రధాని గౌరవార్థ నేడు ఇచ్చిన విందులో శ్రీ రాజీవ్ మాట్లాడుతూ శాంతి విధానాల ద్వారా సమగ్రమైన ఆర్థిక పోషణకు నల్లజాతి ప్రజలకు కల్పించాలని అని అన్నారు.

స్వాతంత్ర్యం పొందిన రాజ్యాల పోరాటాన్ని ఇక్కడ ప్రకటించిన ప్రభుత్వం చేపట్టిన విధానాన్ని గూర్చి శ్రీ రాజీవ్ ప్రధానంగా మాట్లాడారు. ఇతర దేశాలు స్వాతంత్ర్య పోరాటాన్ని శాంతియుతంగా సాగించాయని సమానత, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వారిని జాతి వారిని అణచివేసే తర్వాత ప్రిటోరియా పాలకులు కొనసాగించడం వల్ల ఇతర స్వాతంత్ర్య రాజ్యాలపై తిరుగుబాటు జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆఫ్రికాలో స్వాతంత్ర్య సముపార్జనకు పోరాడే వారి వల్ల భారతదేశం మద్దతు ఉన్నదని ఆయన అన్నారు.

ఆర్థిక సంక్షోభాలకు పాలనకు సాంఘిక న్యాయానికి భారతదేశం, పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.

నెల్సన్, విన్నీ మండేలా అరెస్టు తంతో ఇంకా వేలకొద్దీ దక్షిణాఫ్రికా వాసులు జైళ్ళలో మగ్గుతున్నారు. తుపాకులకు గురి అయ్యారు. వారి త్యాగాలు సరిపూర్వమైన విజయాన్ని పొందుతాయని గట్టిగా చెప్పారు.

ఐక్యరాజ్య సమితి తీర్మానాలు అంతర్జాతీయ న్యాయస్థాన తీర్పు ఇవన్నీ నాజీయా స్వాతంత్ర్యాన్ని బలపరిచినా అమలుమాత్రం జరగడం లేదని, ఐక్యరాజ్య సమితి తీర్మానం వెంటనే జరగాలని ఆయన కోరారు.

కాస్త తెలివితేటలు ఉన్న ఏమరివలనూ ప్రపంచ తిరస్కార్ విషయమై ఏమరి పాటుగా ఉండదని, కూచుండలంచుట్టూ తంచెలా నిలిపిన అణ్వస్త్ర ఆయుధాలన్ప ప్రమాదం ఎప్పటికైనా రావచ్చునని, అణ్వస్త్ర ఆయుధాలు ఉన్న దేశాలు ఈ దుష్ప్రచారమైన మారణాయుధాలకై కోట్ల డబ్బు ఖర్చు పెడుతున్నాయని ఆయన

లిబియా నుండి దౌత్యవేత్తల బహిష్కరణ

లండన్, మే 14:

అమెరికా ఒత్తిడితో లిబియాపై ఆంక్షల తీర్మానం చేపట్టిన కొన్ని యూరోప్ దేశాలకు వారికి ప్రతీకారంగా లిబియా 36 మంది పాశ్చాత్య దౌత్యవేత్తలను బహిష్కరించినట్లు బిబిసి. తెలిపింది.

ఇక్కడి పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, హాలండ్, స్పెయిన్, బెల్జియం, డెన్మార్క్, లకు చెందిన దౌత్యవేత్తలను లిబియా బహిష్కరించింది.

ముస్లిం మహిళల బిల్లు ఓటింగు వివరాలు రహస్యం

న్యూఢిల్లీ, మే 14

ముస్లిం మహిళల బిల్లుపై ఎవరు ఎలా ఓటువేసారో ప్రభుత్వం వెల్లడించడంలేదు. సాధారణంగా ఓటింగు వివరాల పోటో కాపీలు పత్రికలకు అందిస్తారు. అయితే వివాదాస్పదమైన ఈ బిల్లుపై జరిగిన ఓటింగు వివరం పత్రికలకు ఇవ్వడంలేదని లోక్‌సభ అధికారి స్పష్టం చేశారు.

మంత్రుల జీవిత విశేషాలు

హైదరాబాదు, మే 14:

శ్రీ తిప్పమజెమ్మ 1931లో పశ్చిమ గోదావరిజిల్లా మధవరం గ్రామంలో జన్మించారు. కాడేపల్లిగూడెం సూపర్ బజార్‌కు రెండు వర్షాయాలు డైరెక్టర్‌గా ఉండి అనంతరం గాంధి మహిళామండలి అధ్యక్షురాలయ్యారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటినుండి ఆమె ఆ పార్టీలో ఉన్నారు. 1983, 1985 శాసనసభ ఎన్నికల్లో పెనుగొండ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. ఆమె ఐదు జిల్లాలకు ప్రాంతీయ మహిళా అధ్యక్షురాలిగా పనిచేశారు.

శ్రీ విశ్వవిద్యానర్సేగౌడ పైమాటు లయం నుండి కామర్స్ డిగ్రీ ఉస్మానియా, విశ్వవిద్యాలయం నుండి ఎల్, ఎల్, బి, పట్టా పొందారు. ఈయన వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు. 1967 లో ఉస్మానియా న్యాయకళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అదే సంవత్సరం మడకశిర సహకార మార్కెటింగ్ సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1968లో మడకశిర సంఘాయక సమితి ఉపాధ్యక్షులయ్యారు. 1980 లో డమకశిర సహకార మాపర్ బజార్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి నుండి ఆ పార్టీలో ఉండి. 1985 ఎన్నికల్లో మడకశిర నుండి శాసన సభకు ఎన్నికయ్యారు.

శ్రీ ఎం.నరసింహులు 1954లో జన్మించారు. ఈయన రాజకీయ రంగంలో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టం పొందారు.

విద్యార్థిదశ నుండి ఈయన హరిజన విద్యార్థుల సంక్షేమానికి తీవ్ర కృషి చేశారు. 1982లో తెలుగుదేశం పార్టీలో చేరారు. 1983, 1985 సంవత్సరాలలో

[2 వ పేజీ చూడుడు]

హేళ్చరించారు.

శాంతి పేరుతో ఈ విధమైన వివక్షతయాన్ని సృష్టించేవారు ఇందుకు జవాబు చెప్పవలసివస్తుందని అన్నారు.

"శాంతి అనేపేరుకి కుట్యాల్యలు చేయటానికి అంగీకరించలేం. నిరాయుధీకరణ మాటకాదాలి, మారణాయుధాలవల్ల ప్రజలకేకాక పోరాడే దేశాలకు కూడా ముప్పు తప్పదు. మాకు కావలసింది మానవుల మనుగడగాని అణ్వస్త్రాల అధిక్యంకాదని ప్రధాని రాజీవ్ గాంధి అలీనదేశాల తరపున చైర్మన్ హోదాలో అన్నారు.

భారత్, జాంబియా దేశాలు మొదటి నుండి అగ్రరాజ్య అణ్వస్త్రాల పోటీకి దూరంగా ఉంటున్నాయని. మాకు ఎవరిపట్ల ఇష్టం లేదని ఆయన చెప్పారు.

అలీనత్వం అంటే ఏరాజ్య కూటమికి చెందని దేశాలు అణ్వస్త్రయుద్ధానికి మింద బతకాలని మా కోరికని. అణ్వస్త్రయుద్ధం మానవత్వంపై ఘోరమైన అపరాధం అని ఆయన అన్నారు.

6 అలీనదేశాల సందేశాన్ని అన్ని దేశాలవారికి తెలియజెప్పడం జరిగిందని అన్నారు. ఆఫ్రికా అభివృద్ధికి పట్టమైన జాంబియా అవసరం. కొండా దేశ ప్రగతికి విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారు. భారతదేశం శ్రీ కౌండాకు ఈ వున్నర్నిర్మాణ కార్యక్రమంలో చేయూత నిస్తుందని హామీ ఇచ్చారు.

జాంబియాకు రావడం అంటే ప్రతి భారతీయుడికి ఇష్టమేనని జాంబియనులు శ్రీమతి సోనియాపట్ల చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ భారతీయుల శుభాకాంక్షలను జాంబియా ప్రజలకందజేశారు.

జాతి వివక్షణ విధానాన్ని, వలసరాజ్య వ్యాపకత్వాది భారత్-జాంబియా దేశాలు విరసిస్తున్నాయని. ప్రపంచ శాంతికోసం ఉభయదేశాలు పాటు పడుతున్నాయని శ్రీ రాజీవ్ అన్నారు.

జాతివివక్షణ అసహ్యకరమైంది. పైశాచికత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది మానవ కళేబరాల వ్యాపారం - దీని వల్లనే జాతివివక్షణ విధానం జీవిస్తుంది.

స్వేచ్ఛ, సమత, న్యాయంలేకుండా జీవిస్తున్నవారి చేతులనుండి కళ్ళాలు జారిపోతున్నాయి. జాతివివక్షణ వ్యతిరేక విధానంపట్ల అలీనదేశాలకు గౌరవం పుంజుకొంటోంది. ఇదో ఉద్యమం. ఈ ఉద్యమంలో అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలి. స్వేచ్ఛకు పోరాడుతున్నవారి పట్ల ఎవ్వరు ఉపేక్షభావంతో ఉండలేదు.

ప్రధాని రాజీవ్ ఈరోజు తెల్లవారుజామున లుసాకాకు న్యూఢిల్లీనుండి బయలుదేరారు. ఆయన లుసాకా బయలుదేరేముందుకు పత్రికల వారితో మాట్లాడుతూ జాతివివక్షణను వ్యతిరేకించే దేశాలకు భారతదేశం మద్దతు ఉంటుందని అన్నారు.

ఆయన 5 రోజులపాటు జాంబియా, జింబాబ్వే, అంగోలా, టాంజానియా దేశాలలో పర్యటిస్తారు. ఆయనవెంట శ్రీమతి సోనియాగాంధీ ఉన్నారు.

పాక్ ప్రభుత్వం పతనం కాకుండా ఆర్డినెన్స్

ఇస్లామాబాద్, మే 14

పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ మహమ్మద్ ఖాన్ జూనేజోకి ఒక పెద్ద రాజకీయ గండం వెంబడుతూనే తప్పిపోయింది. జూనేజోపార్లమెంటుసభ్యత్వాన్ని, తద్వారా ఆయన ప్రధాన మంత్రిత్వాన్ని రక్షిస్తూ అధ్యక్షుడు జనరల్ జియా గతిరాత్రి ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ జారీచేశారు.

పాకిస్థాన్ ముస్లింలీగ్ పార్టీ ఎలెక్షన్ కమీషన్ వద్ద రాజకీయ పార్టీగా రిజిస్టర్ కాకముందే జూనేజో ఆ పార్టీలో చేరటమే ఆయన చేసిన పొరపాటు.

రిజిస్టర్ కాని పార్టీలో ప్రధాని జూనేజో సిందు ముఖ్యమంత్రి గౌహ్‌అలీషా చేరాడు కాబట్టి వారి వ్యవహారాన్ని పరిశీలించవలసిందని ఎన్నికల కమీషన్‌కు రెండు అభ్యర్థనలు వచ్చాయి. ఈ అభ్యర్థనలు ఇక్కడి రాజకీయ వర్గాలలో పెద్ద సంచలనాన్ని సృష్టించాయి.

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ హాజీ సైఫుల్లా పధాపతి సయ్యద్ ఖజర్ ఇమాంకు ఒక దరఖాస్తుపెడుతూ ఒక రాజకీయపార్టీ రిజిస్టర్ కాకముందే దీనిలో చేరిన ప్రధాని జూనేజో రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని ఆరోపించారు.

ఈ ఆరోపణను విచారించి తగుచర్య తీసుకోవలసిందని సభాపతి ఎన్నికల కమీషన్‌ను కోరారు.

సభాపతి పంపిన లేఖపై ఎన్నికల ప్రధాన కమీషనర్ చర్యతీసుకొనివుంటే జూనేజో ప్రభుత్వం పతనమైపోయేదే.

అయితే ఈ పరిస్థితిని తప్పించటానికి అధ్యక్షుడు జియా గత రాత్రి ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

రాజకీయపార్టీలను రిజిస్టర్‌చేసే కార్యవిధానాన్ని పూర్తి చేయటానికి అందులో సడ్డులుగా చేరినవారు, లేక వదవులు అంగీకరించినవారు రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లుకాదని ఈ ఆర్డినెన్స్ స్పష్టం చేసింది.

ఆర్డినెన్స్ జారీకావటానికి ముందు పాకిస్తానీ పత్రికలు అనేక విధాలైన ఊహాగానాలు చేశాయి. అధ్యక్షుడు జియాకు ప్రధాని జూనేజోకు మధ్య తీవ్రమైన విభేదాలు తలఎత్తటానికి సంబంధించిన వార్తలు గత రెండురోజుల్లో పలువిధ పత్రికలలో పలువలువలుగా ప్రచురితమైనాయి. ఒక సమయం ఆంగ్ల దినపత్రిక జూనేజో వారసులు కాదనినవారి పేర్ల జాబితాను ప్రకటించేవరకూ వెళ్ళింది.

పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ కాత్కాలిక చైర్మన్ బెనజీర్‌భుట్టో గతవారం పత్రికల వారితో మాట్లాడుతూ రక్షణశాఖను నిర్వహిస్తున్న ప్రధాని జూనేజో 11సంవత్సరాలుగా సైనిక సిబ్బంది ప్రధానాధికారిగా వుంటున్న జనరల్ జియాను ఆ పదవిలో పొడిగించటానికి ఇష్టపడటంలేదనిఅన్నారు.

తెలుగుగంగపై నిర్ణయం ఇక ప్రధానిదే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14

తెలుగుగంగప్రాజెక్టు విషయంలో ఇక ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ తీర్మానం చేసుకొని ఒక నిర్ణయం తీసుకోవలసి ఉన్నదని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి పేర్కొన్నారు.

తెలుగుగంగ వివాదం పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర అధికారుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేశారని ఈ సమావేశంలో మూడురాష్ట్రాల వాదనలు వివరించడం జరిగింది. గనుక ఇక ప్రధాని సంబంధిత అధికారులను పిలిచి విషయాన్ని సమీక్షించి ఒక నిర్ణయం తీసుకోవాలని శ్రీ కృష్ణమూర్తి అన్నారు.

ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకంజ వేస్తోందని వస్తున్న ఆరోపణలు వాస్తవంకాదని మంత్రి అంటూ, మూడు రాష్ట్రాలు అధికారుల సమావేశాన్ని ప్రధాన మంత్రి ఏర్పాటు చేస్తే ఈ రాష్ట్రంనుండి అధికారులను పంపామని. ఈ విషయంలో రాష్ట్రం వెనక్కుపోయే ప్రశ్న ఉత్పన్నం కావని ఆయన అన్నారు.

ఇంతవరకు ఈ ప్రాజెక్టుపై రు.118 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని, అందులో తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన రు. 47 కోట్లు చేరి ఉన్నాయన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌నాటికి తమిళనాడు రాష్ట్రం రు. 180 కోట్లు ఇవ్వాలని ఉండగా, రు. 47 కోట్లు ఇచ్చిందని, మిగతా మొత్తం నిధులను బడ్జెట్ మొత్తంలో రు 50కోట్లు ఖర్చు చేస్తామని ఆయన చెప్పారు, తెలుగుగంగకు బడ్జెట్‌లో రు. 15కోట్లు సోమశిల ప్రాజెక్టుకు రు 85కోట్లు కేటాయించడం జరిగిందని ఈ మొత్తం గాకుండా అదనంగా మరో 275కోట్లు కేటాయించాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిందని మంత్రి వివరించారు.

తెలుగుగంగప్రాజెక్టు కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చెల్లింపవలసిన బకాయిలు త్వరలో ఇచ్చేస్తామని ముఖ్యమంత్రి నెల్లూరులో వారికి హామీ ఇచ్చారని మంత్రి చెప్పారు.

1985-86వ సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం రూ 12 కోట్లు ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ రూ. 32 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేసిందని ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతోనే ఇంత మొత్తాన్ని ఖర్చు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెప్పగా తమిళనాడు నుండి వచ్చిన వారికి సంతృప్తి చెందిందని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

ఈ రెండు రాష్ట్రాల అధికారుల సమావేశం గతంలో రెండుసార్లు ఏర్పాటు చేసినప్పటికీ, అభిప్రాయంలో అభిన్నత అయ్యాయనీ, ప్రస్తుతం తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విదేశాలలో ఉన్నారనీ, ఆయన ఈ నెల 20వ తేదీకి తిరిగి వస్తారనీ, ఆయన వచ్చిన పిదప, ఈ నెలాఖరులోగా ఈ సమావేశం జరగవచ్చునని మంత్రి తెలిపారు.

1985-86వ సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం రూ. 47 కోట్లు ఇవ్వగా తెలుగుగంగప్రాజెక్టు ఈ ఏడాది ఖర్చు

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో గోదావరి ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. గోపాలకృష్ణ.

5 గురు కొత్తమంత్రుల ప్రమాణస్వీకారం

(1వ పేజీ తరువాయి)

కేటాయించారు. గృహ నిర్మాణం బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్పొరేషన్ ఇంతవరకు దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎన్. యితిరాజారావు నిర్వహించారు.

యిబాల్లోతో అన్ని జిల్లాలకు రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించినట్లయింది. హైదరాబాద్ నగరానికి ప్రాతినిధ్యం లభించలేదు కదా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించగా. "మంత్రివర్గ విస్తరణకు ఇది అంతంకాదు" అది విరంతరం సాగుతూనే వుంటుందని ఐదులు చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ 'పెద్ద సస్పెన్స్' గానిలిచింది. యీ వారం ఉదయంవరకు మంత్రి పదవులు ఎవరికి లభిస్తాయనే విషయంలో ఊహాగానాలు జరిగాయి. చాలమంది శా.శా.సభ్యులు రాజ్‌భవన్‌కు వచ్చిన తర్వాత కూడా పదవి లభిస్తుందనే ఆశలు వదలలేదు, ముక్తసరిగా అయిదుగురు సహాయ మంత్రుల పదవీ ప్రమాణం తర్వాత కొంతమందిలో దిగులు అవరించిన సూచనలు వారి రూపాల్లో ప్రస్ఫుటమయింది.

ఎవరికీ ఉద్వాసన జరగనందున, పాత మంత్రులంతా ఉత్సాహంగా కనిపించారు.

యిబాళ్ళ సహాయ మంత్రులుగా నియమింపబడినవారిలో శ్రీమతి పత్తి మణెమ్మ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కాపు (తెలగ) కులస్తురాలు. ఆ జిల్లాలో అత్యంత విద్యావంతులైన మాజీ మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి, ప్రముఖ రాజకీయవేత్త, శ్రీ ఎన్.టి.ఆర్. మంత్రివర్గంలో లోగడ పనిచేసిన శ్రీ సి.హెచ్. రామజోగయ్య ఇప్పుడు మంత్రిపదవి లభించగలదని అశించారు, అయితే శ్రీమతి మణెమ్మ ఎంపిక ఆ జిల్లావారికి విస్మయం కలిగించింది.

శ్రీ హెచ్. బి. నర్సిగౌడ్ నియామకంతో అనంతపురం జిల్లాకు మంత్రి వర్గంలో ముఖ్యమంత్రితో సహా ముగ్గురు ప్రతినిధులు అయ్యారు.

లమురిక్రమల మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి కూడా అనంతపురం జిల్లాకు చెందినవారు. కాగా శ్రీ నర్సిగౌడ్ మంత్రి వర్గంలో చేరడంతో గౌడ్ కులస్తులకు మంత్రివర్గంలో మూడు స్థానాలు లభించినట్లయింది.

సహాయ మంత్రి శ్రీ ఎం. నరసింహులు నల్గొండ జిల్లా ఆలేరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన చేరికతో మంత్రివర్గంలో హరిజన ప్రతినిధుల సంఖ్య మూడుకు పెరిగింది. శ్రీ భాస్కరరావు ప్రభుత్వ బర్తరఫ్ అనంతరం శ్రీ రామారావు ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో 1984 సెప్టెంబర్‌లో శ్రీ నరసింహులు కూడా మంత్రి అయ్యారు. 1985 మార్చి కూడా మంత్రి అయ్యారు. 1985 మార్చి నెలలో శ్రీ ఎన్.టి.ఆర్. ఆ యన మంత్రి పదవి యివ్వలేదు, ఇప్పుడు తిరిగి లభించింది.

మరో సహాయమంత్రి శ్రీ ఎం. కాశిరెడ్డి, రెడ్డి కులానికి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కమ్మ కులానికి చెందినవారు. మంత్రిపదవుల పొందడానికి సిఫార్సులు ప్రదర్శనలు శ్రీ ఎన్. టి. ఆర్. పని చేయవని ఈ మంత్రివర్గ విస్తరణతో తేలిపోయింది.

ఎన్.టి.ఆర్, అల్లుడు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరావుకు తప్పక మంత్రిపదవి లభిస్తుందని పత్రికలన్నీ చెప్పినా ఆశ్చర్యం కలగలేదు. "మీ మిలియన్ డాలర్ ప్రశ్నకు సమాధానం దొరికింది కదా" అని అడిగితే "ఇప్పుడు కాదు, అప్పుడు ఈ విలేకరితో అన్నారు.

హత్యలు అతనికి సరదా!

పెషావర్, మే 14

గత అరువంసంవత్సరాల కాలంలో కనీసం 40 మందిని హత్యచేశానని మజీద్‌సలేక్‌ఖాన్ మహమ్మదీ అనే 33ఏళ్ళ వ్యక్తి అంగీకరించాడు. వంసంబడిన వారందరూ స్త్రీలు, పిల్లలే. మెడకు ఉరిబిగించి చంపటం యితడికొక హాబీ.

6సంవత్సరాలుగా తన హాబీని హాయిగా కొనసాగించుకుంటూ ఇరాన్ యావత్తునూ హడలెత్తించిన మహమ్మదీ రెండునెలల క్రితం తన ఆకునవ్వుంచగల నవర్లెట్ కారులో పెట్టుండగా పోలీసులు అనుమానంపై పట్టుకున్నారు.

అతడి కారును సోదాచేసినప్పుడు పలు హత్యలలో ఉపయోగించబడిన తెల్లని త్రాడు, ఒక యువతికి పంపబడిన రేవన్ కూపన్‌లు దొరికాయి. ఆ కూపన్‌ల స్వంతదారు అంతకు ముందే అతడి ఉరిత్రాటికి ప్రాణాలు అర్పించిందని దర్యాప్తులో తేలింది.

మహమ్మదీని ప్రశ్నించగా తాను 30 హత్యలు చేసినట్లు అంగీకరించటానికి అతడు ఎంతమాత్రం తటపటాయించలేదు. ఈ 30 హత్యల విచారణ ఈ నెలలోనే ప్రారంభించటానికి అంతా సిద్ధం చేశారు. అయితే ఇప్పుడు అతను మరో పది హత్యలుకూడ చేశానని అంటున్నాడు.

మహమ్మదీ చాల తెలివిగలవాడని దర్యాప్తు అధికారులు అంటున్నారు. అంతేకాదు, ఎప్పుడూ వరిశుభ్రంగా వుంటాడు. సిగరెట్ తాగడు, మద్యపానం చేయడు.

అడవాళ్ళలో అవినీతిపరులను అంతమొందించాలని అతడి ఆశయం. ఒక యువతిని చంపాలా అక్కరలేదా అన్న విషయాన్ని నిర్ణయించటానికి ఒకటిరెండునెలలు ఆ యువతిని అధ్యయనం చేసి అతడువారనే నిర్ణయం తీసుకునేవాడినని అతడు చెప్పాడు.

తాను యిన్ని హత్యలుచేసినా తప్పు చేశానన్న భావం తనకెన్నడూ కలుగలేదని, ఒక్క హత్య విషయంలో. అదీ ఒకపిల్లవాడి విషయంలో మాత్రం తప్పుచేశానే బాధ తనకుందనీ అతడు వెల్లడించాడు.

తాష్కెంట్ చిత్రోత్సవానికి భారత చిత్రాలు

మాస్కో, మే 14

ఈనెల 20 నుండి 30వ తేదీ వరకూ తాష్కెంట్‌లో జరిగే ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల అంతర్జాతీయ తలల చిత్రోత్సవంలో ప్రదర్శించే 30 భారతీయ చిత్రాలలో అవార్డ్‌నేస్ దర్శకత్వం వహించిన 'నరోమా', శ్యామ్‌బెనెగల్ దర్శకత్వం వహించిన 'త్రికాల్' కూడా వున్నాయి.

వర్యజత్ రే చిత్రాలు బాలగు, మృణాల్‌సేన్ 'ఖాందార్', శ్యామ్‌బెనెగల్ "కర్మాన్", అవార్డ్‌నేస్ "36 చౌరంగీ లేన్" కూడ ప్రదర్శింపబడతాయి.

భారత ప్రతినిధివర్గంలో శ్రీ సత్యజిత్ రే, శ్రీ మృణాల్‌సేన్, శ్రీ గోవింద్ నిహలాని, శ్రీ రాజ్‌కపూర్, శ్రీ అమితాబ్‌బచ్చన్, శ్రీమతి మధుబాలాజీ, శ్రీ మిథున్‌చక్రవర్తి, శ్రీ శశికపూర్ ప్రభృతులు వున్నారు. తలసరి చోర్వవాల భారతీయ మంత్రి అధ్యక్షుడు శ్రీ వీరేన్‌లూబర్ భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

నాగల పల్లి వద్ద మినార్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

హైదరాబాదు, మే 14

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాదు డివిజన్ సికింద్రాబాదు - వికారాబాద్ సెక్షన్‌లో బుధవారంనాడురైల్వే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

నాగాల పల్లి వద్ద సికింద్రాబాదువస్తున్న మినార్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి అడుగుడు ప్రయాణీకులు గాయపడ్డారు. ప్రత్యేక రైలులో ప్రయాణీకులను సికిందరాబాద్‌కు తెచ్చారు. ఈ సంఘటనలో మొత్తం కొమ్మిది బోగీలు పట్టాలు తప్పాయి.

వికలాంగుల సర్వే

విజయవాడ, మే 14

వికలాంగుల గురించి యిక్కడ సర్వే నిర్వహిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, గ్రామ పంచాయతీలు, దాతల వద్ద వికలాంగులు తమ పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుంది. వికలాంగులు తమ పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రయోజనం పొందాలని జాయింటు కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్. మూర్తి కోరారు. (వి)

నకిలీనోటు మార్చజూచిన ఒకరి అరెస్టు

విజయవాడ, మే 14

హైదరాబాదు స్టేట్‌బ్యాంకు స్థానిక బ్రాంచిలో 20 రూపాయల నకిలీనోటును మార్చే ప్రయత్నం చేసిన నరేందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నకిలీనోటు అనే విషయం వచ్చిన బ్యాంకు సిబ్బంది గమనించగా పోలీసులకు సమాచారం అందింది అతడిని అరెస్టు చేయడం జరిగింది. (వి)

ఆంధ్రప్రదేశ్‌కు తగినన్ని కరవు నిధులు

కేంద్రానికి ఇం.కాం. యం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 14:

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్షప్రాంతాల్లో సహాయకార్యక్రమాలు చేపట్టేందుకు తగిన విధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రానికిచెందిన పలువురు కాం.(ఐ) యం. పి. లు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వీరు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి మంగళవారంనాడు ఒక వినతిపత్రం సమర్పించారు. పోలంపరం ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టాలని తెలుగుగంగ, వంశధార, ఇంతంపల్లి పిటిపాడుదల ప్రాజెక్టులపై ఏకాభిప్రాయం సాధించేందుకు సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేయాలని యం.పి.లు వినతిపత్రంలో కోరారు.

మణుగూడు విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం ఏడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని, రాష్ట్రంలో ఒక అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని, విశాఖ పట్నంలో "స్వేచ్ఛా వాణిజ్య మండలం" నెలకొల్పాలని యం.పి.లు విజ్ఞప్తి చేశారు.

రాజకీయ, ఆర్థిక వ్యవహారాల కమిటీల్లో మార్పులు

న్యూఢిల్లీ, మే 14:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి మంత్రివర్గ విస్తరణ మార్పులతోపాటు మంత్రివర్గానికి అనుబంధంగావుండే రాజకీయ వ్యవహారాల కమిటి, ఆర్థిక వ్యవహారం కమిటీలనుకూడా పునర్వ్యవస్థీకరించారు.

కొత్తహోంమంత్రి శ్రీ బూటాసింగ్ కొత్తవిదేశాంగమంత్రి శ్రీ పి. శివశంకర్ కూడా రాజకీయ వ్యవహారాల కమిటీలో చేర్చారు. మానవాభ్యుదయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆర్థికమంత్రి శ్రీ వి. పి. సింగ్ కూడా ఈ కమిటీలో వున్నారు.

ఆర్థిక వ్యవహారాల కమిటీలోనూతన వ్యవసాయమంత్రి శ్రీ జి.యస్.విద్యాసాగర్‌ను చేర్చారు. శ్రీ నరసింహారావు, శ్రీ శివశంకర్, శ్రీ వి.పి. సింగ్‌ను కూడా ఇందులో సభ్యులుగా చేర్చారు. పరిశ్రమలశాఖ, రవాణా శాఖ మంత్రులు కూడా ఇందులో సభ్యులు.

రెండు కమిటీలకు ప్రధాని అధ్యక్షులు.

'గ్రామీణ క్రాంతిపథం' పనులు నత్తనడక:

కర్నూలు బోర్డు సమావేశంలో విమర్శలు

కర్నూలు, మే 14

కర్నూలు జిల్లా ప్రణాళిక బోర్డుసమావేశంలో "తెలుగు గ్రామీణ క్రాంతిపథం" క్రింద పనులు నత్తనడక నడుస్తున్నందుకు పలువురు విమర్శించారు. 'క్రాంతిపథం' క్రింద చేపట్టే పనులకు రాష్ట్ర ప్రభుత్వం సగం ఖర్చు భరిస్తుంది మిగిలిన సగం గ్రామీణులే వి రా ళ ల ద్వారానో, శ్రమదానం ద్వారానో భరించవలసి వుంటుంది.

జిల్లా ప్రణాళిక బోర్డు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు లేనందున సందిగ్ధాన్నుడు కానున సభ్యుడు సమావేశానికి అధ్యక్షత వహించాడు "క్రాంతిపథం" పనులు సాగకపోవడానికి వరద రవణలో లోపాలే కారణమని కర్నూలు, అళ్ళగడ్డకు చెందిన కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యులు శ్రీ రామ్‌భూపాల్ చౌదరి, శ్రీ ప్రతాపరెడ్డి విమర్శించారు.

రాయలసీమవంటి వెనుకబడిన దుర్భిక్ష ప్రాంతంలో ప్రజలు "క్రాంతిపథం"పనులకు సగం ఖర్చు భరించగలదని ఆశించడం పొరపాటని శ్రీ ప్రతాపరెడ్డిఅన్నారు అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే ఈ పథకం విజయవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

జిల్లాకలెక్టర్ శ్రీ సత్యనారాయణ ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. రాయలసీమ ప్రాంతంలో కూడా విరాళాలు ఇవ్వగల రైతులు తగినంతమంది వున్నారని ఆయన అన్నారు. అయితే రాయలసీమ వెనుకబడిన ప్రాంతమయినందున దుర్భిక్ష "క్రాంతిపథం" పనులకయే ఖర్చులు 75 శాతం ప్రభుత్వమే భరించే అవకాశం వుందని వదంతులు వ్యాపించిన దుర్భిక్ష ప్రదేశమనుకూడుతున్నారని కలెక్టర్ చెప్పారు.

ఇందువల్లనే ఇప్పటివరకు కేవలం రు 16.5 లక్షల విలువగల 16 పనులు మాత్రమేపూర్తయాయనిఆయనతెలిపారు. "క్రాంతిపథం" పనులు చేపట్టని గ్రామాల

విశాఖలో "చంటిబ్బాయి" చమత్కారాలు

...స్టూ ఐస్టాప్ దగ్గర నిలబ...న్న పాండు, గణపతిలనుచూసి కిక్కిరి... వచ్చింది.

హమ్మయ్య! వే వచ్చేవరకి మీద వెళ్ళిపోతారేమోనని ఎంత కంగారు పడ్డానో తెలుసా? అన్నది జ్యోతి. ఇంకా బస్ రాలేదు! అవునూ! మేము బస్టాండ్‌కు వెళ్ళకుండా ఇక్కడ బస్సెక్కుతానని ఎలా వూహించావ్?" అని అడిగాడు. పాండు.

తరువాత ఇద్దరూ ప్రక్కనవున్న టీ దుకాణం దగ్గరకు వెళ్ళారు. మీద పెడితే వారిందాకా రారని నాకు దిగులు పట్టుకొంది. రాత్రంతా కంటిమీద కునుకు లేదంటే నమ్మండి!" అంది జ్వాల. "నేను మాత్రం కిమ్మనలేదని వుండగలిగా! కాని నని తప్పదు అన్నాడు పాండు తనతో మాట్లాడడానికి జ్వాలపాండుకు ఒక పోమ నలుపడు యిస్తుంది. అదే సమయంలో జ్వాల తండ్రి కోదండం అటు వస్తారు.

పాండు, జ్వాల ఆయనకు తనపడ కుండా ప్రక్కకు తప్పుకొంటాడు. ఇంతలో బస్సువస్తుంది. గణపతి వెళ్ళి సామాన్లు బస్సులోపెట్టి జాపీగా దిగి వచ్చేస్తాడు. పాండు ఈలవేయక వచ్చేసరికి బస్సు వెళ్ళిపోతుంది. అటువేపు వస్తున్న పైలట్ ఇంజన్ డ్రయివరును మాయచేసి పాండు, గణపతి పైలట్ ఇంజన్ వెనుక ఎక్కుతారు.

మల్లాది నవల "చంటిబ్బాయి" ఆధారంగా జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న "చంటిబ్బాయి" చిత్రంలోని ఈ సన్నివేశాన్ని ప్రముఖ దర్శకుడు, రచయిత జంధ్యాల మే 8వ తేదీ గురువారం నాడు విశాఖపట్నం శివార్లలో ఇందిరా జాలాశయ ఊర్మిళ వద్ద జాతీయరహదారి (నం-5)పై చిత్రీకరించాడు. పాండుగా యువ తరపు అభిమాన హీరో అయిన చిరంజీవి, జ్వాలగా ఈ ఏటి సేటి నటి సుహాసిని ఎండమకూడా లెక్కచేయకుండా వేలాదిగా వచ్చిన అభిమానులకు విరామ సమయంలో ఆటోగ్రాఫులు యిస్తూ, అభినందనలు స్వీకరిస్తూ ఎంతో బిజీగా నటించారు. నున్నటి గుండుతో, మెలో కెమెరాతో మత్తి వేలు. అతిథినటులుగా అల్లు అరవింద్, అల్లురామలింగయ్య ఈ సన్నివేశంలో నటించారు. కెమెరా దర్శకుడు లోకసింగ్, అయిన వ్యాదం చిరంజీవి, సుహాసినుల అభిమానం తాకిడిని తట్టుకొంటూ వోడ్సుతో పేర్చుతో ఈ సన్నివేశాన్ని నెల్యాలాయిడ్ పైకి ఎక్కించారు గురువారం రాత్రి 7-30 గంటల నుంచి 11-30 గంటలవరకు రామకృష్ణాబీచ్‌లో చిరంజీవి, సుహాసినిలపై కొన్ని షాట్స్ తీశారు. కదలి తరంగాలపై కాంతి మాత్రం కిమ్మనలేదని వుండగలిగా! కాని నని తప్పదు అన్నాడు పాండు తనతో మాట్లాడడానికి జ్వాలపాండుకు ఒక పోమ నలుపడు యిస్తుంది. అదే సమయంలో జ్వాల తండ్రి కోదండం అటు వస్తారు.

పాండు, జ్వాల ఆయనకు తనపడ కుండా ప్రక్కకు తప్పుకొంటాడు. ఇంతలో బస్సువస్తుంది. గణపతి వెళ్ళి సామాన్లు బస్సులోపెట్టి జాపీగా దిగి వచ్చేస్తాడు. పాండు ఈలవేయక వచ్చేసరికి బస్సు వెళ్ళిపోతుంది. అటువేపు వస్తున్న పైలట్ ఇంజన్ డ్రయివరును మాయచేసి పాండు, గణపతి పైలట్ ఇంజన్ వెనుక ఎక్కుతారు.

మల్లాది నవల "చంటిబ్బాయి" ఆధారంగా జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న "చంటిబ్బాయి" చిత్రంలోని ఈ సన్నివేశాన్ని ప్రముఖ దర్శకుడు, రచయిత జంధ్యాల మే 8వ తేదీ గురువారం నాడు విశాఖపట్నం శివార్లలో ఇందిరా జాలాశయ ఊర్మిళ వద్ద జాతీయరహదారి (నం-5)పై చిత్రీకరించాడు. పాండుగా యువ తరపు అభిమాన హీరో అయిన చిరంజీవి, జ్వాలగా ఈ ఏటి సేటి నటి సుహాసిని ఎండమకూడా లెక్కచేయకుండా వేలాదిగా వచ్చిన అభిమానులకు విరామ సమయంలో ఆటోగ్రాఫులు యిస్తూ, అభినందనలు స్వీకరిస్తూ ఎంతో బిజీగా నటించారు. నున్నటి గుండుతో, మెలో కెమెరాతో మత్తి వేలు. అతిథినటులుగా అల్లు అరవింద్, అల్లురామలింగయ్య ఈ సన్నివేశంలో నటించారు. కెమెరా దర్శకుడు లోకసింగ్, అయిన వ్యాదం చిరంజీవి, సుహాసినుల అభిమానం తాకిడిని తట్టుకొంటూ వోడ్సుతో పేర్చుతో ఈ సన్నివేశాన్ని నెల్యాలాయిడ్ పైకి ఎక్కించారు గురువారం రాత్రి 7-30 గంటల నుంచి 11-30 గంటలవరకు రామకృష్ణాబీచ్‌లో చిరంజీవి, సుహాసినిలపై కొన్ని షాట్స్ తీశారు. కదలి తరంగాలపై కాంతి మాత్రం కిమ్మనలేదని వుండగలిగా! కాని నని తప్పదు అన్నాడు పాండు తనతో మాట్లాడడానికి జ్వాలపాండుకు ఒక పోమ నలుపడు యిస్తుంది. అదే సమయంలో జ్వాల తండ్రి కోదండం అటు వస్తారు.

పాండు, జ్వాల ఆయనకు తనపడ కుండా ప్రక్కకు తప్పుకొంటాడు. ఇంతలో బస్సువస్తుంది. గణపతి వెళ్ళి సామాన్లు బస్సులోపెట్టి జాపీగా దిగి వచ్చేస్తాడు. పాండు ఈలవేయక వచ్చేసరికి బస్సు వెళ్ళిపోతుంది. అటువేపు వస్తున్న పైలట్ ఇంజన్ డ్రయివరును మాయచేసి పాండు, గణపతి పైలట్ ఇంజన్ వెనుక ఎక్కుతారు.

రామకృష్ణా బీచ్‌లో చిరంజీవి, సుహాసిని, లోక్‌సింగ్, దర్శకుడు జంధ్యాల.

మల్లాది నవలలో కొన్ని మార్పులను అయనతోనే చేయించామని దర్శకుడు జంధ్యాల చెప్పాడు. చిరంజీవి ఇంతవరకు ఏ చిత్రంలో పూర్తి నిడివి హాస్యపాత్రను దరించలేదని, "చంటిబ్బాయి" చిత్రంలో ఆయన పోషిస్తున్న పాత్ర పూర్తిగా హాస్య ప్రధానమయిందని జంధ్యాల తెలిపాడు.

ప్రస్తుతం చిత్రం మూడవ షెడ్యూలు విశాఖలో జరుగుతోంది. జూన్ 5 నుంచి 25 వరకు దివరి షెడ్యూల్ మద్రాసులో జరుగుతుంది. ఎమోషన్ వరకూర్చడమే ఈ చిత్రం ప్రధాన లక్ష్యం అని జంధ్యాల అన్నాడు.

చిత్రంలో హైలైట్స్:

చిత్రంలో హైలైట్స్ గురించి జంధ్యాల చెప్పాడు.

చిరంజీవి హీరోగా ఒక చిత్రాన్ని డైరెక్టరు చేయడం తనకు ఇదే మొదటి సారి అని ఆయన తెలిపాడు.

"చంటిబ్బాయి" తనకు 20వ చిత్రమని బుచ్చిరెడ్డిగారి కోసం తీస్తున్న చిత్రాలలో రెండవదని ఆయన చెప్పాడు.

చిరంజీవి బాలా కష్టపడి తనపాత్రను పోషిస్తున్నారని ఆయన శ్లాఘించాడు.

నిర్మాత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జంధ్యాల చిరంజీవి కాంబినేషన్‌లో ఒక చిత్రం తీయాలనుకున్నానని. "చంటిబ్బాయి" ద్వారా అది సాధ్యపడిందని చెప్పాడు.

క్లాప్ వర్తతివల్ల చిన్న చిత్రాల నిర్మాతలు దెబ్బ తింటున్నారని పెద్ద నటీనటులతో చిత్రాలు తీసే వారికి నష్టముండడం లేదని అయన అన్నాడు.

కొనుగోలుదారులు పెద్ద తారల చిత్రాలనే కొంటున్నారని సత్యం వస్తే ఒక్క నిర్మాతే కాకుండా పదిమంది కొనుగోలుదారులు పంచుకొంటున్నారని అయన వివరించాడు.

జంధ్యాల జూన్ 26న గాని 27న గాని అమెరికా బయల్దేరి వెడుతున్నాడు. ఈ చిత్రం సత్యాగ్రహం. చంటిబ్బాయి చిత్రాలను పూర్తి చేయాలనే దీక్షతో వున్నాడు. అమెరికాలో జూలై 1 నుంచి 20 వరకు "నటరత్న" (దాలక్ష్మి హీరో కథ కథానాయిక) జూలై 25 నుంచి ఆగస్టు వెలాఖరువరకు పరమట పంద్యారాగం (విజయశాంతి కథానాయిక) తీస్తాడు. పరమటి పంద్యారాగంలో హీరోగా ఒక అమెరికన్ యువకుడిని ఎంపిక చేస్తాడు.

చంటిబ్బాయిలో చిరంజీవి, మహాసిని లతోపాటు జగ్గయ్య, వేలు, నీరజ్రదరావు చంద్రమోహన్, మధాకర్, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, ముచ్చెళ్ళ అడుణ అతిథి నటులుగా అల్లుఅరవింద్, అల్లురామలింగయ్య నటిస్తున్నారు.

సంగీతం-చక్రవర్తి, కెమెరా-లోకసింగ్: డ్యాన్స్-తార, ఫైట్స్-రాజు, ఎడిటింగ్-గౌతంరాజు, పాటలు-వేటూరి-మాటలు-జంధ్యాల.

ఇది వెరయిటీ పాత్ర

నాదిదాలా "జోవియల్ మెంటాలిటీ" దాంతో ఎమాత్రం కష్టపడకుండా బాలా హాపీగా ఈ చిత్రంలోని పాత్రను పోషిస్తున్నాను" అని హీరో చిరంజీవి రామకృష్ణా బీచ్‌లో ఈ విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు. "ఆరోగ్యానికి హాస్యం అవసరం, అలాంటి హాస్యాన్ని పుష్కలంగా అందించే పాత్రను ఈ చిత్రంలో పోషిస్తున్నాను" అని ఆయన చెప్పాడు. ఇలాంటి పాత్రను చేయడం తనకెంతో ఆనందంగా వుందన్నాడు. "నా వారసడి లోకి ఇంద్యాలగాడు రాకుండా, ఇంద్యాల గారి వారసడిలోకి నేను వెళ్ళాను. అందుచేత బచ్చిరంగా నాకు ఇది వెరయిటీ పాత్ర అవుతుంది. జంధ్యాలగారితో వున్న అవగాహన వల్ల ఈ పాత్రను బాగా చేయడానికి నాకు మంచి అవకాశం దొరికింది" అని చిరంజీవి తెలిపాడు.

జంధ్యాల దర్శకత్వంలో చిరంజీవి ఎన్నో చమత్కారాలు చేయమన్న "చంటిబ్బాయి" ఆగస్టులో ఆపకోట్ల అందుకు లను ఆనంద డోలికల్లో నిలిముంచడానికి వస్తున్నాడు.

-వెంకట్రావ్

ముగ్గురు లాయర్లతో నడచిన ధర్మయుద్ధగాథ 'ఇదేనాన్యాయం'

"దెబ్బకు దెబ్బ... రక్తానికి రక్తం" అనే వస్తువుతో ఇతివృత్తంగల సినిమాలు అసంఖ్యాకంగా వస్తున్నాయి. ఒకరకం వన్నెసేళాలు. పాత్రలు, దైలాగ్యుతో ముందుగానే కథ తెలిసిపోతున్నది. ఇక ప్రేక్షకులు కేవలం ఫైట్స్, రేఫిసీన్లు, డ్యూయెట్ల కోసమే కూర్చుంటున్నారని పిస్తుంది.

కాని రవి మక్క క్రియేషన్స్‌వారి "ఇదేనా న్యాయం" ముఖ్య యితివృత్తం దాలాంటిదే అయినా కథ నడపినతీరు లక్ష్యసాధన క్రొత్తపంథాలో వున్నాయి.

వేర్వేరు నేరస్థులను చట్టానికి పట్టించి యివ్వడంలో "ధర్మయుద్ధం" సాగిస్తాడు కథా నాయకుడు. తాను హత్యచెయ్యడు. ఇతడులతో చేయించడు. మరి?

లాయరు చక్రపాణి నివాసం అవరణలో ఒక అవుట్‌హౌస్‌లో వుంటాడు అతని సెక్రటరీ. పనిమీద ఇద్దరు బొదగూడు వెళ్ళే సమయంలో లాయరు మిత్రులు చలపతి, కోదండం అతనింటికి అకస్మాత్తుగా వస్తారు. అర్ధరాత్రి అసెంబ్లీ అందాలభార్య ఆ యిద్దరి చేతుల్లో నలిగి పోతుంది. దాదాపుగా చంపబడుతుంది. కళ్ళారా యీ ఘోరం చూసిన సెక్రటరీ పదేండ్ల కొడుకు పారిపోతాడు. అక్కడితో వృద్ధుడు, విద్యావంతుడు ఒకనాటి న్యాయవాది ఆ వసివాడి రక్షణని, కారణం విద్యా బుద్ధులు చెప్పిస్తాడు. సామ్రాట్ పేరుతో అతను కూడా న్యాయవాది అవుతాడు.

గుంటెల్లో రేగుతున్న మంటల తాకిడికి తట్టుకోలేక ఆ నేరస్థులను, వారికి తోడుగా నిలిచి తప్పుడుసేను బయాయించి తనతండ్రి హత్యానారణానికి కారకుడయిన అలాయరు చక్రపాణి, ముగ్గురిని "ధర్మయుద్ధం" పంథాలో శిక్షించి తీరాలని నిశ్చయిస్తాడు సామ్రాట్. ఈ ప్రయత్నంలో అన్ని విధాల అతనికి తోడుగా నిలుస్తుంది జడ్జి కూతురు రోజా. తన చేతులతో బాళ్ళను చంపరాదన్న తన వృత్తి ప్రకారం కోదండానికి వేరే హత్యా నేరానికి మరణశిక్ష, మరో కేసులో చలపతికి జీవితఖైదు పడేట్లు చేస్తాడు. చక్రపాణిని చివరలో తడుముతూ రాగా అతను చమురు పీపాల మీదుగా బంగాళాలో తన కాడు పోవిస్తాడు. అది ప్రేలి చక్రపాణి మరణిస్తాడు.

ధర్మయుద్ధం ముగిసింది. లక్ష్యం సాధించాడు. ప్రేమించిన పిల్లను పెండ్లాడాడు కూడా. ఇంతకూ ఆ పంథా ఏమిటో తెలుసా చూడండి. ఆసక్తి దాయకంగానే వుంటుంది.

భానుచందర్, జగ్గయ్య, చంద్రమోహన్, మాధవప్రసాద్, చలపతిరావు, మల్లికేష్, కాంతారావు గొల్లపూడి, రజని ముఖ్యపాత్రలు సమర్థవంతంగా పోషించారు. ఈ చిత్ర సంగీత 70. కోదార్కర్, 70. శేషమహల్, అమరావతి, కుమార్, కృష్ణాజీ. మేనక ధియేటర్లలో యీనెల 9 న విడుదలయినది. దర్శకుడు నంద కుమార్, నిర్మాతలు వెంకట్రెడ్డి, టి. వి. యన్, రెడ్డి, ప్రదీప్‌కుమార్ పంపిణీ శ్రీ సాయి రాం ఫిలిమ్సు.

డి. కె. ఎం.

పగ తీర్చుకొన్న "కరాటే కిడ్"

బాల్యం నుండి యవ్వనంలోకి అడుగు పెడుతున్న నవయువకుల మానసిక స్థితి ప్రత్యేక తరహాగా వుంటుంది. కళ్ళెదుట జరిగే అక్రమాలను ఎదిరించాలనే కోరిక వున్నా, అరికట్టేందుకు తగిన శారీరక బలం వుండదు. అయినా దౌర్జన్యం చేసే వారిపై ఎదురుతిరిగి తన్నులు తింటూ వుంటాడు. అలాంటివారికి కరాటే విద్య నేర్చుకోవడం ఎంతైనా ఉపయోగంగా వుంటుంది. రౌడీలను ఎదుర్కోవడానికి, పట్టుదలతో, ఎన్నో కష్టాలను సహించి కరాటే నేర్చుకొన్న ఒక విద్యార్థి కథను కొలంబియా పిక్చర్స్, అందమైన లోయల ప్రకృతి దృశ్యాల మధ్య "కరాటే కిడ్" ఇంగ్లీషు చిత్రంగా నిర్మించాడు.

ఉద్యోగరీత్యా స్వస్థలం విడిచి కలత వచ్చిన తల్లితోపాటు డేనియల్ ఒక కొత్త వూరు చేరుకొని కాలేజీలో చేరతాడు. తల్లి ప్రేమానురాగాలు, అందమైన ప్రకృతి దృశ్యాలతో కూడిన కొత్త వాతావరణం కొత్తగా ఏర్పడిన పరిచయంతో దగ్గరైన అందమయిన ప్రియురాలు, అమెతో విహార యాత్రలతో అతని జీవితం ఆనందమయంగానే వుంటుంది.

కాని అతని ప్రశాంత జీవితానికి అయిదుగురు కరాటే నేర్చుకొన్న దుష్ట విద్యార్థుల గుంపు అడుగడుగునా అడ్డు తగులుతుంటారు. వారి దౌర్జన్యాలను ఎదుర్కోవాలని ప్రయత్నించే డేనియల్, శారీరక బలంలో వారితో సరితూగలేక తన్నులు తింటూ వుంటాడు. పరిస్థితులను గమనించిన చైనా కాండీకుడు మియాగి, డేనియల్‌ను స్వంత కుమారుడిగా అభిమానించి, అతనికి కరాటే విద్యను నేర్పి, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రత్యర్థులందరిని వోడించి డేనియల్ బహుమతిని గెలుపొందేలా చేస్తాడు.

చక్కని ప్రకృతి దృశ్యాలతో, ఆకర్షణీయమైన కథా కథనంతో నిండిన యీ చిత్రం హైదరాబాదు రామకృష్ణ 70ఎం.ఎం.లో విడుదలయింది.

"కరాటే కిడ్"లో ఒక దృశ్యం.

భయంకర జంతువులు "గ్రెమ్లిన్స్" సృష్టించిన గందరగోళం

జాన్. స్టార్‌వార్స్, రైడర్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్ వంటి గొప్ప చిత్రాలను నిర్మించిన స్టీవెన్ స్పిల్‌బర్గ్ మరో అద్భుత సృష్టి "గ్రెమ్లిన్స్".

కింగ్‌స్టన్ పట్టణంలో వింత వస్తువులను తయారుచేసే రాండ్, తన చైనా యాత్ర నుండి తిరిగివస్తూ, ఒక వింత జంతువును తీసుకొనివస్తాడు, దానిని బాంకులో పని చేసే కొడుకు బిల్లీకి కానుకగా ఇస్తాడు. పిల్లి ఆకారంలో ముద్దు పలుకులు పలికే ఆ వింత జంతువుకు నీరు తగలకూడదు, వెలుతురు చూపకూడదు, ఎట్టి పరిస్థితులలోను అర్ధరాత్రి దాటిన తరువాత ఎటువంటి పదార్థాలు తినిపించకూడదు, ఈ నియమాలను జాగ్రత్తగా పాటిస్తూ ఉండాలని బిల్లీని తండ్రి హెచ్చరిస్తాడు. కాని ఒకనాడు పొరపాటున నీరు పడి, ఆ జంతువునుండి మరో 5 జంతువులు పుట్టుకొస్తాయి.

పొరపాటున ఒకరోజు బిల్లీ ఈ 5 జంతువులకు అర్ధరాత్రి దాటిన తరువాత ఆహారం పెడతాడు. కానితో అవి భయంకరమైన వింత మృగాలు గ్రెమ్లిన్స్‌గా మారిపోతాయి. దుష్ట చేష్టలతో యిల్లంతా అల్లకల్లోలం చేస్తాయి. బిల్లీ అతని బిల్లీ తలిసి నాలుగు గ్రెమ్లిన్స్‌ను తంపగా, ఒకటి తప్పించుకొని పారిపోతుంది. మిగిలిన ఆ ఒక్కటీ, యీత కొలనులో పడి, నీరు తగలగానే, వందల సంఖ్యలో గ్రెమ్లిన్స్ పుట్టుకువచ్చి, ఊరంతా అల్లకల్లోలంచేసి, కొందరి మరణానికి కూడా కారణమవుతాయి. బిల్లీ తన స్నేహితురాలొకటితోకలిసి, యీ జంతువులన్నింటినీ తంపడంతో కథ ముగుస్తుంది.

పిల్లలకు ఆకర్షణీయంగా వుండే వింత జంతువుల చిలిపి చేష్టలను, చాలా అద్భుతంగా చిత్రించిన సన్నివేశాలు. సాంకేతిక పరంగా చాలా ఉన్నతస్థాయిలో వున్నాయి. "గ్రెమ్లిన్స్" అటంకాలు ఏర్పరచగా, ట్రూపిక్‌లో ఏర్పడిన గందరగోళం, చివరలో సినిమా చూస్తున్న 'గ్రెమ్లిన్స్' బృందాన్ని బిల్లీ బాంబులతో పేల్చివేయడంవంటి దృశ్యాలు చక్కగా చిత్రీకరించారు.

నటీనటులు జాచ్‌గల్లిగానే, పోబ్‌కాట్స్, హాయెట్ ఆక్సటన్, పోలీ హారిడే, ఫ్రాన్సెస్ లీ మెక్కైన్, జడ్జిరెయిన్ హార్న్ దర్శకుడు - జోడాంటే.

వార్నర్ కంపెనీ సమర్పించిన యీ హిట్ చిత్రం హైదరాబాద్ స్కైలైన్ థియేటర్‌లో విడుదలయింది.

(ఎన్.బి.ఆర్.)

"గ్రెమ్లిన్స్"లో ఒక దృశ్యం.

యువకుల బాధ్యత తెలిపే "తన్-బదన్"

వ్యసనాలకు లోనయిన యువకులయిల్లు గుల్లచేస్తాయి. అది గమనించిన పెద్దలు తగుజాగ్రత్తలు తీసుకుంటారు. వాటి ఫలితం మంచిదేనని చాలా సినిమా కథలు చెపుతున్నాయి.

దివాన్ దేవేంద్రప్రతాప్ కోటీశ్వరుడు. అతని ఏకైక పుత్రుడు రవిదాసు, త్రాగుడు, స్త్రీ లోలత్వం, జూదం అతని అలవాట్లు. ఇది గమనించిన దేవేంద్ర వీలునామా తట్టుదిట్టంగా వ్రాయిస్తాడు. తన మిత్రుని కుమార్తె గౌరిని రవి పెండ్లి చేసుకుని పిల్లలతండ్రి అయ్యాకే అతనికి తన ఆస్తిపాస్తులు చెందాలని వ్రాస్తాడు. చెంగావి పిలన్ కామెడి అనే పేర్లతో కలసి తుత్రపన్ని రవిని లొంగదీసుకోజూస్తాడు. దేవేంద్రను ఆ ఇంటివిమనిషి ధియేటర్లలో ప్రదర్శింపబడుతున్నది. దర్శకుడు, నిర్మాత ఆనంద్. సమర్పణ కిశోర్ ఆర్.షా, ఎంటి గిరిరాజ్ ఫిలిమ్స్.

కూడా చంపేస్తాడు అయినా ఈ నాటకం బయట పడుతుంది. రవి కళ్ళు తెరుస్తాడు. భర్త తనను బాధిలేనే గర్వపతిని ప్రవర్తనంతో ప్రాణం పోగొట్టుకుంటానన్న పొరపాటు భావంతోవున్న గౌరికి జీవిత సత్యం అనుభవం మీద తెలుస్తుంది. గోవిందా, ఇప్పైకోర్ కృష్ణా, జ్యోతి పటేల్, శరత్ కాశ్మీరా లీలామిశ్రా తదితరులు నటించిన ఫిలిం గ్రూప్‌వారి "తన్-బదన్" హిందీ చిత్రం మే 10 న విడుదలయింది. కనుల కింపయిన నృత్యాలు మధురమయిన పాటలు, మనోహరమయిన ప్రకృతి ఈ చిత్రంలో ఆకర్షణలు.

జంటనగరాలలో యీ చిత్రం మహేశ్వరి, ఆషా, తిరుమల, మంజు, షాం, థియేటర్ల లో ప్రదర్శింపబడుతున్నది. దర్శకుడు, నిర్మాత ఆనంద్. సమర్పణ కిశోర్ ఆర్.షా, ఎంటి గిరిరాజ్ ఫిలిమ్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1894 భూసేకరణ చట్టం సెక్షన్ 4 [1] క్రింద ముసాయిదా ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో మూసివున్న భూమి ప్రజోపయోగంనిమిత్తం అనగా ఆర్.ఎన్.టి.పి.సి, ఎన్.టి.పి.సి, రామగుండం వద్ద ఎంజిఆర్ ప్రాజెక్టు నిర్మాణంనకుగాను అవసరమైవున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది. ఈ విషయమై ఇందుకు సంబంధించిన వారందరికీ 1923 భూసేకరణ సవరణ చట్టము XXXVIII చే సవరింపబడిన 1894 భూసేకరణ చట్టం-1 లోని సెక్షన్ 4 (1) నిబంధన ప్రకారం ఇందుమూలకంగా నోటీసు నివ్వబడుతున్నది. మరియు అదే చట్టంలోని సెక్షన్ 4 (2) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుగాడు భూసేకరణ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఎల్.ఎ. యూనిట్, పెద్దపల్లి వారిని, వారి సిబ్బంది, నలిపారలకు ఇందుమూలంగ నియమిస్తున్నారు.

ఈ శేము యొక్క అవశ్యకతను దృష్టిలో వుంచుకొని చట్టంలోని సెక్షన్ 5-A యొక్క నిబంధనలు ఈ శేమకు వర్తించుకోరాదని చట్టంలోని సెక్షన్ 17 కాలూకు సబ్-సెక్షన్ (4)క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుగాడు మాదిస్తున్నారు.

భూమి వివరణ	పట్టాదారుని పేరు	విస్తీర్ణము	చట్టరీత్యా	తుతవెల్లు
మెట్టభేదా మాగాణి వర్గీ నెం				తల్లి తండ్రి గీయలిని గీయలిని
12 మెట్ట	పట్టాదారు	0-23	పెద్దరి మధ్య	దిక్కుల
	ఎం. అగయ్య, డి. జగదేశ్వర్		796	673
	ఎం. అంజయ్య, ఎం. రాజేశ్వరి		605	
	ఇ. వెంకటయ్య, టి. రామచంద్ర			
	రావు, కొవాటి అంజయ్య.			
	టి. వేణు గోపాలరావు			
	టి. సత్యనారాయణ రావు.			
	అనుభవదారు			
	బి. మాధవ రెడ్డి, కె. వెంకటరెడ్డి			
	కె. లక్ష్మయ్య ఎం. అగయ్య.			
	డి. జగదీశ్వర్. ఎస్. ఎన్.			
	రాజగోపాల్. ఎం. రాజేశ్వరి.			
	ఇ. వెంకటయ్య టి. రామచంద్ర			
	రావు, కె. అంజయ్య. టి. వేణు			
	గోపాలరావు. టి. సత్యనారాయణరావు.			

రెవెన్యూ డివిజనల్ అఫీసర్ పెద్దపల్లి — జాయింట్ కలెక్టర్ కరీంనగర్ — సెక్రటరీ టు గవర్నమెంట్ ఏ.పి. హైదరాబాదు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టేషనరీ ఆఫీసు

3, చర్చిలేన్, కలకత్తా-700001

1986-87 సంలో మొత్తంపై కుదుపడు 1.14 కోట్ల విలువగల్గి వున్న ఈ దిగువ తెల్పిన తరగతుల స్టేషనరీ స్టోర్స్‌ను రేటు కాంట్రాక్టు నిబంధనలపై వస్తువు చేయబడునుగాను కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్టేషనరీ ఆఫీసు, 3 చర్చిలేన్, కలకత్తా-1 వారిచే పిలువబడిన కొండట్ల వరుస నెం. 1 నుండి 4 వరకు గల బిడ్డింగులకు ది 2-6-86 వరకును, మరియు వరుస నెం. 5 నుండి 8 వరకు గల బిడ్డింగులకు 3-6-1986 వరకు కొత్త బిడ్డింగులు, వరుస కొండట్ల ఆ మరుసటి పనిరోజున కొండబడును. కొండట్ల పాత్రములు ఈ దిగువ తెల్పిన విధంగా స్టేషనరీ వస్తువుల అలూకు విడివిడి గ్రూపులకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్టేషనరీ ఆఫీసు, కలకత్తా వారి వరుస నెం. 1 నుండి 4 వరకు గల వాటి విషయంలో ది 12-5-86 నుండి మరియు వరుస నెం. 5 నుండి 8 వరకుగల వాటి విషయంలో ది 13-5-86 నుండి అమ్మకమునకు లభిస్తాయి.

1. మోనోటైపు మెషిన్‌పై వాడుటకు పేపరు స్పూల్స్ (Gr No. S.O. Rc G) అంచనా విలువ రు 7.50 000

2 హెలియోటైపు అమోనియా డైఫ్రిస్టోసెన్ పెన్సిలైజుడు పేపరు (Gr. No. S O. Rc A-1) అంచనా విలువ రు 80 00 000.

3. దాతో పేపరు లేదా అటువంటిది (Gr. No. S.O. Rc A-2) అంచనా విలువ రు. 10 00.000

4. పేపరు ఫెర్రోప్రుసియేట్ (Gr. No. S.O. Rc A-4) ఈ బిడ్డింగులకు ఎస్.ఎస్.ఐ. యూనిట్లు మాత్రమే కోట్ చేయాలి, అంచనా విలువ రు 5 00.000

5. జి.ఐ ఎస్.ఓ. పేపర్ మరియు స్టేషనరీ స్టోర్స్‌వకు ట్రాన్స్‌పోర్టు, క్లియరింగ్ మరియు హ్యాండ్లింగ్ కాంట్రాక్టు (Gr. No, SORcl) స్థానిక సంస్థలు మాత్రమే అంచనా విలువ రు 3 50 000

6. రబ్బరు స్టాంపు (Gr.-No. SORCE). అంచనా విలువ రు 1,50.000

7. గమ్ అరబిక్‌వకు ప్రత్యామ్నాయంగా వాడుటకు గమ్ పౌడరు (లేదా అటువంటిది) (Gr. No. SOE- 9/Rc) అంచనావిలువ రు. 6.50.000

8. బుక్ బైండింగ్ కొరకు గ్లూ (glue) (మంచి నాణ్యమైనది.) 2.300 కేజీలు (Gr. No. S.O G-2) అంచనా విలువ రు. 50.000

ప్రతి గ్రూపునకు కొండట పారం ఒక్కొక్కటి రు. 25లకు లభించును. దీని డూప్లికేటు కాపీ ప్రతి సెట్టుకు రు 20లకు లభించును. కొండట వాడుట కొండర్లను ఒరిజినల్ కాపీలో మాత్రమే దాఖలు పర్చాలి దాని ఏ భాగమునైన విడదీయకూడదు. ఎట్టి పరిస్థితులలోను డూప్లికేటు కాపీలు కొండట్లుగా అంగీకరింపబడవు. ఈవిషయం కొండటదారులు ప్రత్యేకంగా గమనించాలి. బయట ప్రాంతాలలో గల సంస్థలు తమకుకావలసిన కొండటపారములను వాట్ తరీదును మందుగా మనియార్డరు ద్వారా పంపుకోవచ్చును. రిజిస్టర్ లేదా టెలిగ్రామద్వారా గలవారు వస్తు కొండట తెరువబడు తేదీ నుండి ఒక వారంలోగా కొండట పారం ద్వారా దాఖలు పర్చవచ్చు.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ యూనిట్లు నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా సంబంధించినచో కొండట పారములు ఉచితంగా ఇవ్వబడుతాయి. సంస్థలు కొండట పారములకై దరఖాస్తు చేయునపుడు వరుస నెంబరు, మరియు గ్రూపు నెంబరు స్టోర్సుయొక్క సంక్షిప్త వివరములతో (పైన తెల్పిన విధంగా) తప్పనిసరిగా కోట్ చేయాలి.

స్టోర్సు యొక్క శ్రేష్ఠమైనతను బి.ఎస్.ఐ. స్పెసిఫికేషన్‌తో ధృవపర్చవలసిన అవసరం ఏర్పడితే అటువంటి బిడ్డం యొక్క సంబంధిత బి.ఎస్.ఐ. స్పెసిఫికేషన్ నెంబరు కొండట పారంతో జతపరచబడు వివరమైన స్పెసిఫికేషన్ నందు ప్రకటించబడును.

కొండట నోటీసు యొక్క 4వ బిడ్డంలోగల ఫెర్రోప్రుసియేట్ పెన్సిలైజుడు పేపరు వివరంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ యూనిట్లు మాత్రమే కోట్ చేయుటకు అర్హత గల్గివున్నాయి. ప్రతి కొండటతోపాటు బిడ్డింగ పారంలో ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు జతపరచాలి, లేనిపక్షం కొండట దాదునికి ఎట్టి సమాదారం ఇవ్వబడకనే అట్టి కొండట తిరస్కరింపబడును.

పొస్టుద్వారా పంపబడు కొండట పారములు చేరుటలో ఆలస్యము జరిగినచో అందుకు ప్రభుత్వము ఎట్టి బాధ్యత వహించదు. గడువు తేదీ ఏదైన కలిగిన కొండటలన్నీ తిరస్కరింపబడును. ఏ కారణములు తెలుపకుండగనే ఏవంక్కైన కొండట పారములు విక్రయించకుండా వుండుటకు ప్రభుత్వానికి అధికారం గలదు.

కొండట్లు. కొండట దాఖలు పరచడానికి నిర్దేశించిన అఖరు రోజున మ 3 గంటల వరకు అందుకోబడి, ఆ మరుసటి రోజున ఉ 11 గంటకు తెరువబడును. ఇతర వివరాలు గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్టేషనరీ ఆఫీసు, 3 చర్చిలేన్, కలకత్తా-1 నుండి పొందవచ్చును.

మాంపు రోజున కొండట పారం విక్రయించబ

రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

గమనిక: ప్రభాత్ 35 ఎంఎం నందు ప్రత్యేకమముగా తెలుగుచిత్రం ప్రదర్శన ప్రభాత్ నందు రేపు ఉదయం 8.30 గం.కు ప్రత్యేక ఆటకలదు. రేపటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

ప్రభాత్ 35 ఎంఎం — ఎ/సి-హైదరాబాద్ — 8.30 11.15 2.15 6.00 9.00
మనోహర్ — ఎ/సి-సికింద్రాబాద్ — 11.45 3.00 6.45 9.45
సురేష్ 70 ఎంఎం — ఎ/సి-సీతాఫల్‌మండి — 12.00 3.00 6.45 9.45
మీరా డీలక్స్ — ఎ/సి-సైదాబాద్ — 11.15 2.15 6.00 9.00
రామ్‌థియేటర్ ఎ/సి-లాలాపేట — 11.00 2.15
మేనక ఎ/సి-లాల్‌దర్వాజ — 6.00 9.00
కోణార్క్ 70 ఎంఎం — ఎ/సి-సుఖ్‌నగర్ — 12.00 3.00
శీష్‌మహల్ — అమీర్‌పేట — 6.45 9.45
శోభన థియేటర్ — ఎ/సి-దిలాసానగర్ — 11.00 2.00 6.00 9.00
గీత — ఎ/సి-రామచంద్రాపురం — 12.15 3.15 7.15 10.15
కుమార్ 70ఎంఎం ఎ/సి-కాచిగూడ — రోజూ 2 ఆటలు — ఉ 10.30 & మ. 1.30 గం.
సంగం — ఎసి-హైదరాబాద్ — ఉదయం 10.45 గం.కు
కాకతీయ 70ఎంఎం ఎ/సి-వరంగల్లు — అశోక్ హన్మకొండ
సుందర్ ఖమ్మం
వెంకటాద్రి ఎ/సి-వరంగల్లు — శకుంతల మిర్యాలగూడ
రాజరాజేంద్ర ఎ/సి-నిజామాబాద్
రామాటాకీస్ మిర్యాలగూడ

అడ్వాన్స్ బుకింగు: అన్ని థియేటర్లలోను ఉదయం 11.00 నుండి 1.00 వరకు సాయంత్రం 4.00 నుండి 5.00 గం. వరకు జవ్వబడుచున్నది.
—సీలిమ పబ్లిసిటీ

ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు శిక్షణ, జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 14

పాన్‌షాపు యజమాని నుంచి లంచం తీసికున్నట్లు రుజువుకావటం వల్ల ఒక సివిలియన్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఏడాదిపాటు కఠిన కారాగారశిక్ష రెండువేల రూపాయల జరిమానాను విధిస్తూ శ్రీకాకుళం మూడవ అదనపు మేజస్ట్రేట్ తీర్పునిచ్చారు.

జామి కృష్ణమూర్తి అనే ఈ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పెళ్ళిలోని ఒక పాన్ షాప్ యజమానిని బెదిరించి మూడు వందల రూపాయలు లంచంగా తీసికున్నాడనీ, కత్తి చేపిన బాస్కెట్లు అమ్ముతున్నందువల్ల శేకు నమోదు చేస్తానని ఆ యజమానిని కృష్ణమూర్తి బెదిరించి డబ్బులు వసూలు చేశాడని అవినీతి నిరోధక శాఖ కోర్టువారికి నివేదిక చేసింది.

ఇదిఇలా వుండగా సచివాలయంలోని విద్యాశాఖలో పనిచేసే జె. వి. సోమయాజులపై అవినీతి నిరోధక శాఖ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.

7వ తరగతి సర్టిఫికెట్‌ను మంజూరు చేయటానికి ఒక విద్యార్థి సోదరుడి నుంచి సోమయాజులు 2 వందల రూపాయలు లంచంగా పుచ్చుకున్నాడని ఎ.సి.బి. ఆరోపణ.

కొత్త కార్యవర్గాలు

రాష్ట్ర ప్రభుత్వ వాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లాశాఖ కార్యవర్గం అధ్యక్షుడు షేక్‌హుస్సేన్ సాహెబ్ ఉపాధ్యక్షులు ఎన్.నూరుద్దీన్ పి.రంగన్న కార్యదర్శి కె.కాటమయ్య సంయుక్త కార్యదర్శులు జి.ప్రభాకర్ ఎన్. రాజా కార్యనిర్వాహక కార్యదర్శి యు. నారాయణ కోశాధికారి కె.నాగన్న.

ఉరవకొండ పట్టణాధ్యాంతు కార్యవర్గం అధ్యక్షుడు పెద్దకోట్ల ఎర్రస్వామి ఉపాధ్యక్షుడు కంబ్రాళ్ళ మహమ్మద్ సాహెబ్ కోశాధికారి మక్కిం చెన్నబసయ్య డైరెక్టర్లు కల్లా కృష్ణమూర్తి తుంపా వెంకటస్వామి పుల్లా పక్కిరప్ప మిట్టాకరిబసన్న వేలుపల సూర్యనారాయణ జి.మహమ్మద్ బాషా.

టి.టి.కి. ఏడాది కఠిన శిక్ష

పాట్నా, మే 14

రైళ్లలో ప్రయాణం చేస్తున్న ఒక వ్యక్తి దగ్గర లంచం పుచ్చుకొన్నారనే ఆరోపణ రుజువయినందుకు ఇక్కడి స్పెషల్జడ్జి తూర్పు రైల్వే ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్‌కు ఒక ఏడాది కఠిన శిక్షతోపాటు రూ 500 జుల్మానా కూడా విధించారు. జుల్మానా కట్టలేని పక్షంలో మూడు నెలలు కఠిన శిక్ష అనుభవించవలసి ఉంటుంది. ఈ కేసు సి. బి. ఐ. దర్యాప్తు చేసింది.

టాగూర్ జయంతి సందర్భంలో శ్రీ పోతుకూచి సాంబశివరావుకు భారతీయ లేఖక్ నికాంజాహి అవార్డు ఇచ్చిన సందర్భంలో సన్మానిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎన్. శ్రీరాములు, భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు చిత్రంలో వున్నారు.

5 లక్షల మంది అధ్యాపకుల నిమిత్తం 10 వేల పునశ్చరణ శిబిరాలు

న్యూఢిల్లీ, మే 14

కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ అధ్యక్షత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతాలలో 5 లక్షల అధ్యాపకులు 10 వేల పునశ్చరణ శిబిరాలలో పాల్గొంటారు.

కొత్త విద్యావిధానంపై ఈ అధ్యాపకులకు తరగతులు నడుపుతారు. దాని అమలుకు కావలసిన కొత్త పద్ధతులను వీరు తెలుసుకోవలసి ఉంటుంది. అన్ని విధాలయిన విద్యాప్రచార సాధనాల ద్వారా ఈ శిబిరాలలో తరగతులు నడుస్తాయి. టి.వి. సెట్లు ఈ శిబిరాలలో నెలకొల్పుతారు.

ఈ నెల 15 నుండి వచ్చేనిరోజుల పొనవున్నంగా మానవ వనరుల అభివృద్ధి పథకాలలో శిక్షణ పొందిన వారివిశ్లేషణ ఉంటుంది.

టి.వి.లో కొత్త విద్యా విధానం, వరిసరాల ద్వారా విజ్ఞానం, జనాభా విద్య, జంతు జాలం, పర్యావరణం, నేలరకాలు, సైన్సు, వైజ్ఞానిక దృష్టి మొదలయిన వాటిపై కార్యక్రమాలు చూపుతుతాయి.

జాతీయ పాఠ్యాంశ పరిధిలో 25 మోడ్యూల్స్ తయారుచేసి శిబిరాలకు పంపారు. చదువులోనే విద్య, జాతీయ సమైక్యత, చదువు బాగారావడానికితక్కువ ఖర్చులో దొరికే విద్యాపోధక సాధనాలు, సాంఘికంగా ఉపయోగించే పని పాటలు, పాఠశాలల పరిపాలన మొదలయిన వాటిపై ఈ మోడ్యూల్స్ తయారు చేసినపుంపారు.

కార్యక్రమాలు 22 రాష్ట్రాలలోనూ, కేంద్రపాలిత ప్రాంతాలలోనూ జరుగుతాయి. అందువల్లహిందీ, ఇంగ్లీష్, పంజాబీ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, తెలుగు, మలయాళం, తమిళం, కన్నడం, ఒరియా, ఉర్దూ, అస్సామీ భాషలను వాడుతారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్.సి.ఇ.ఆర్.టి) ఈకార్యక్రమాలు రూపొందించడంలో చాలా సహాయం చేసింది.

బ్రిటిష్ హెలికాప్టర్ పతనం: ముగ్గురు సైనికుల మృతి

పోర్ట్‌స్టాన్లీ, ఫాక్‌లాండ్ దీవులు, మే 14

ఫాక్‌లాండ్ దీవులలో బ్రిటిష్ సైనిక హెలికాప్టర్ కూలిపోయి అందులో వున్న 16 మంది సైనికులలో ముగ్గురు మరణించారు. 13 మంది గాయపడ్డారు. అందులో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

గతంలో ఈ దీవులలో కేవలం వంద మంది సైనికులను మాత్రం వుంచే బ్రిటన్, 1982 లో అర్జెంటీనా దాడి అనంతరం తన సైనిక బలాల సంఖ్యను 3 వేలకు పెంచింది.

రైలు పట్టాలుతప్పి 7గురికి గాయాలు

న్యూఢిల్లీ, మే 14

ఉత్తరప్రదేశ్‌లోని హార్దాయి — తర్న్ సేవస్లమధ్య జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పటంవలన 7గురు స్వల్పంగా గాయపడ్డారు.

ఈ రైలు హౌరా వెడుతుండగా 14 కోచ్‌లు పట్టాలు తప్పాయి. ప్రమాదకారణం తెలియరాలేదు.

అణుదూళి మాయ

బ్రెజిలియా, మే 14

రష్యన్ అణువిద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించటంతో అణుధార్మికశక్తి అంటే బరోసా అంతా హుదివెత్తిపోతున్నది.

ఊరియాన్ని సొమ్ముచేసుకోవటానికి బయలుదేరిన యిద్దరు యువతులకు ఒక వృద్ధ వికంతువు తేరగా దొరికింది.

ఆ వికంతువుకు అణుధార్మికశక్తి అంటే అమితభయం. అది తనపెట్టిన అమ్మాయిలజంట తాము ఆరోగ్యశాఖ అధికారులమని చెప్పాడు. అణుధార్మికశక్తి నుండి ప్రాణాలనే కాక ఆస్తి పాస్తులను రక్షించటానికే తాము బయలుదేరాం అన్నారు.

అర్థం అణురజోధూళిని విశేషంగా ఆకర్షిస్తుందనీ ఆ తర్వాత ఆ డబ్బును తాకితే అది తాకిన వారి ప్రాణాలను క్రమంగా హరిస్తుందనీ వాడు అమెకు నమ్మబలికాడు.

అర్థంచే ఆకర్షితమైన అణురజోధూళిని శక్తిరహితం చేయటమే తమ ఉద్యోగమనీ, అందువల్ల ఆమెవద్ద వున్న డబ్బు అంతటినీ తెచ్చి తువ్వపోస్తే తాముతమనని నిర్వర్తించివెళ్ళిపోతామనీ ఆయువతులు చెప్పారు.

కీకీలోలనుకున్న ఆ వికంతువు తన వద్ద గల 15లక్షల లయర్లను (దాదాపు రూ. 12,300) తెచ్చి తువ్వపోసింది. ఆరోగ్యశాఖ అధికారిణులు ఆతువ్వపై ఒకగుడ్డకప్పి దాన్ని రంగు నీళ్ళుపోశారు. మరు

ఒక గంటతరువాత ఆ శక్తి రహితమవుతుందని, ఆ తరువాత గుడ్డ తొలగించి డబ్బుతీసుకోమని చెప్పి ఆ అమ్మాయిలు వెళ్ళిపోయారు.

గంటసేపు ఉండ బట్టలేని ఆ ముసలమ్మ ఆ తరువాత గుడ్డ ఎత్తి చూచింది. అణురజాల బంగారు రంగు వంతుడెడుగు అర్థం మాత్రం అదృశ్యమైంది.

కొల్హాపూర్ జిల్లాలో నిషేధాజ్ఞలు

కొల్హాపూర్, మే 14

పొడగు రాష్ట్రమైన కర్నాటకలోని సంకేశ్వర గ్రామంలో, తత్రవతి శివాజీ విగ్రహానికి చెప్పుల దండ వేశారనే వుదంతంతో కొల్హాపూర్ జిల్లా అంతటా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పదిరోజులపాటు జిల్లా అంతటా సమావేశాలను, మరణాయుధ ధారణను నిషేధిస్తూ, అదనపు జిల్లా మేజస్ట్రేటు శ్రీ మాధవ వంగ్లే ఆజ్ఞలు జారీ చేశారు.

నగరంలోని అన్ని షాపులు మూసివేశారు. ఆటోరిక్షాలు రోడ్లపై కనబడడం లేదు. ముందు జాగ్రత్త తర్యగా పోలీసులు నగరంలోని అన్ని ప్రాంతాలు గస్తీతిరుగుతున్నారు.

అత్యంత వినోదాత్మక చిత్రం

రేపే బ్రహ్మాండమైన విడుదల!

విజయవంతమయ్యే చిత్రాల విస్మార అందిస్తున్న కుటుంబమంతా చూడతగ్గ మరో వినోద చిత్రం

"అందేరీ రాత్‌మే దియా తేరే హాత్‌మే"

కాకా దాదా కొండ్కె, పుష్పా తవన్ అంజాద్‌ఖాన్, మహమూద్, దీనాపాఠక్, రేపటి నుండి ఆదివారం రోజు 4 ఆటలు

దిల్షాద్ (ఏ/సి) ఆనంద్ (ఎసి)
మిలన్ 70mm సూరజ్
గోకుల్ 70mm
12.00 3.00 6.00 & 9.00

షామ్ ఎ/సి 12.00 3.00 6.00 & 9.00

అడ్వాన్సు బుకింగ్‌కై రద్దీ ఎక్కువగా వుంది. ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 6 గం. వరకు మీ సీట్లు బుక్ చేసుకోండి.

—విజయ్ పిక్చర్స్ రిలీజ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

మారుతున్న సామాజిక అవసరాలకు తగినట్టుగా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దడానికి

"ఆంధ్రప్రదేశ్ పోలీస్ పరిషత్తు" ఏర్పాటు!

విధి నిర్వహణలో సామర్థ్యం, సామాజిక సమస్యల పరిజ్ఞానం, రాజకీయ ఆర్థిక సాంఘిక శక్తులు సమాజంపై చూపే ప్రభావాన్ని గూర్చిన అవగాహన రాజ్యాంగ పరమైన సామాజిక న్యాయ విధానానికి అనుగుణమయిన ధోరణిని పోలీసు వ్యవస్థలో పెంపొందించడానికి–

ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని పోలీసు శాఖకు సమకూర్చి ఆ శాఖను పటిష్టం చేయడానికి –

సమ సమాజ ఆవిర్భావానికి, జాతీయ సమైక్యతకు కృషి చేయగల పోలీసు యంత్రాంగాన్ని రూపొందించడానికి–

విభిన్న వర్గాల, తరహాల, అభిరుచుల ప్రజలతో నేర్పుగా వ్యవహరించ గల పోలీసులను ఆదర్శ ప్రజా సేవకు సన్నద్ధం చేయడానికి –

పోలీసు వారి శిక్షణకై ఏర్పరచబడ్డ వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ పోలీస్ పరిషత్తు

అవతరణ!

పరిషత్తు ప్రాంగణానికి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నందమూరి తారకరామారావు గారిచే
1986 మే 15 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు
హైదరాబాదు – వికారాబాదు రహదారిలో
హిమాయత్ సాగర్ వద్ద
శంకుస్థాపన!

అందరూ ఆహ్వానితులే

C.P.R. No. 1480/9, Addl. C4/86